తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
Estd : 2002
# జనంసాక్షి
www.janamsakshi.org
మంగళవారం 24.12.2024 | సంపుటి : 11 సంచిక : 161 | పేజీలు : 12 వెల: రూ. 4/-
RNI NO.TELTEL / 2013 /50370
తెలంగాణ | Simultaneously Published from Hyderabad & Karimnagar | ఎడిటర్ : ఎం.ఎం. రహమాన్

ప్రకటనల కోసం సంప్రదించండి 98483 28698

సామాన్యుని స్వరం
JANAMSAKSHI TV

# విస్తృత ఎజెండా

## 30న తెలంగాణ మంత్రివర్గ సమావేశం

- సంక్షేమ పథకాల అమలు, విధివిధానాలపై చర్చకు ఛాన్స్
- రైతు భరోసా కోసం రాష్ట్రవ్యాప్తంగా ఎదురుచూపులు
- కొత్త రేషన్ కార్డుల జారీపై కీలక నిర్ణయం
- సీఎం అధ్యక్షతన మీటింగ్.. సీఎస్ ఉత్తర్వులు జారీ



**హైదరాబాద్, డిసెంబర్ 23 (జనంసాక్షి)** ఇటీవలే అసెంబ్లీ ఎన్నికలు వాడీవేడిగా ముగియడం, శాసనసభలో అనేక అంశాలపై ఉద్రిక్త వాతావరణం తలపించిన నేపథ్యంలో రాష్ట్ర రాజకీయాలు ఒక్కసారిగా వేడెక్కిన విషయం విదితమే. సీఎం రేవంత్ రెడ్డి వ్యూహాత్మక నిర్ణయాలూ, ప్రతిపక్షాలకు గట్టి సమాధానాలతో అసెంబ్లీ సమావేశాలు హాట్‌హాట్‌గా మారాయి. ఇదే తరుణంలో డిసెంబర్ 30న తెలంగాణ మంత్రివర్గ సమావేశం నిర్వహించనున్నట్టు సీఎస్ శాంతికుమారి సోమవారం ఉత్తర్వులు జారీచేయడం సర్వత్రా ఆసక్తి రేపుతోంది. ఈ సమావేశంలో కీలక అంశాలు ఎజెండాగా చర్చకు రానున్నట్టు తెలుస్తోంది. సంక్షేమ పథకాల అమలు, వాటి విధివిధానాలపై సమగ్ర చర్చలు జరగనున్నట్టు సమాచారం. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన రాష్ట్ర సచివాలంలో తెలంగాణ మంత్రివర్గ సమావేశం జరగనుంది. రైతుభరోసా, కొత్త రేషన్ కార్డులు, భూమిలేని నిరుపేదలకు నగదు బదిలీ, యాదగిరి గుట్ట బోర్డు ఏర్పాటుపై సమాలోచనలు జరగనున్నాయి. సంక్రాంతి నుంచి అమలు చేస్తామన్న రైతు భరోసా పథకం విషయంలో వాటి విధివిధానాలు, సాధ్యాసాధ్యలు చర్చకు రానున్నాయి. మొన్న జరిగిన అసెంబ్లీ సమావేశాల్లో సీఎం రేవంత్ ప్రకటించగా.. ఎన్ని ఎకరాల వరకు రైతు భరోసా ఇస్తారనే అంశం త్వరలోనే తేలిపోనుంది. అదేవిధంగా రాష్ట్రంలో కొత్త రేషన్ కార్డులు జారీ చేయాలని సర్కారు ఇటీవలే నిర్ణయించింది. అందుకు సంబంధించి రేషన్ కార్డు అర్హతలు, విధివిధానాలు, వార్షిక ఆదాయ పరిమితిపై మంత్రివర్గ ఉపసంఘం సమాలోచనలు మంత్రివర్గ మీటింగులో చర్చకు రానున్నాయి. రేషన్ కార్డు ప్రాతిపదికనే ప్రభుత్వ పథకాలు అమలు చేయాల్సిన దరిమిలా మిగతా 2లో..

### పివికి సిఎం రేవంత్ నివాళి



**హైదరాబాద్(జనంసాక్షి):**భారత మాజీ ప్రధాని పీవీ నరసింహారావు 20వ వర్ధంతి సందర్భంగా ఆయనకు పలువురు నేతలు ఘనంగా నివాళి అర్పించారు. సిఎం రేవంత్ తన నివాసంలో పివి మిగతా 2లో..



## మాకు ముసుగు సంస్థల అవసరమేలేదు

**మేము తలుచుకొంటే ఓంటరిగానే పోరాటం చేయగలం**
**:ఇరాన్ సుప్రీం లీడర్ ఖమేనీ**

**టెహ్రాన్(జనంసాక్షి):**హమాస్, హెజ్‌బొల్లా, ఇస్లామిక్ జిహాద్‌లు తమ ముసుగు సంస్థలు కావని.. అవి స్వచ్ఛందంగా పోరాటాలు చేస్తున్నాయని ఇరాన్ సుప్రీం లీడర్ అయాతొల్లా అలీ ఖమేనీ పేర్కొన్నారు. నిన్న కొందరు ఇరాన్ సందర్శకులతో మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. తాము నేరుగా మిగతా 2లో..

## షేక్ హసీనాను అప్పగించండి

**భారత్‌కు బంగ్లా లేఖ**

**ఢాకా(జనంసాక్షి):** మాజీ ప్రధాని షేక్ హసీనాను అప్పగించాలని బంగ్లాదేశ్ కోరింది. ఇందుకోసం భారత్‌ను దౌత్యమార్గంలో సంప్రదించినట్లు తాత్కాలిక ప్రభుత్వం వెల్లడించింది. న్యాయ ప్రక్రియలో భాగంగా విచారించేందుకు ఆమెను తిరిగి తీసుకురావాలని బంగ్లాదేశ్





## మేడిగడ్డ అవినీతి కేసును కొట్టేయండి

**హైకోర్టులో క్వాష్‌పిటీషన్ దాఖలు చేసిన కేసీఆర్,హరీశ్‌లు**



**హైదరాబాద్(జనంసాక్షి):** మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, మాజీ మంత్రి హరీశ్‌రావు హైకోర్టులో క్వాష్ పిటిషన్లు దాఖలు చేశారు. మేడిగడ్డ నిర్మాణంలో అవినీతి జరిగిందన్న అంశంపై భూపాలపల్లి కోర్టు ఇచ్చిన నోటీసులను కొట్టివేయాలని కోరారు. మేడిగడ్డ నిర్మాణంలో అవినీతి జరిగిందంటూ గతంలో భూపాలపల్లి కోర్టులో ప్రైవేట్ పిటిషన్ దాఖలైంది. దీనిపై విచారణ చేపట్టిన న్యాయ స్థానం గత జులై 10న కేసీఆర్, హరీశ్‌రావుకు నోటీసు లు ఇచ్చింది. ఈ నేపథ్యంలో కోర్టు ఇచ్చిన నోటీసులను కొట్టివేయాలని కోరుతూ తాజాగా క్వాష్ పిటిషన్లు దాఖలు చేశారు.


## ఎన్‌హెచ్‌ఆర్‌సీ చైర్మన్‌గా జస్టిస్ వి. రామసుబ్రమణియన్



**న్యూఢిల్లీ(జనంసాక్షి):** జాతీయ మానవహక్కుల కమిషన్ (ఎన్‌హెచ్‌ఆర్‌సీ) నూతన చైర్మన్‌గా సుప్రీం కోర్టు విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ వి. రామసుబ్రమణియన్ నియమితులయ్యారు. సోమవారం ఆయన ఈ బాధ్యతలు చేపట్టారు. ఈ ఏడాది జూన్ 1న ఆయన పదవీ విరమణ పొందారు. దీంతో ఎన్‌హెచ్‌ఆర్‌సీ సభ్యురాలు విజయ భారతీ తాత్కాలికంగా ఆ స్థానంలో కొనసాగారు. తాజాగా చైర్మన్‌గా జస్టిస్ వి. రామసుబ్రమణియన్ బాధ్యతలు స్వీకరించారు. కాగా.. మానవ హక్కుల పరిరక్షణ కోసం ఏర్పాటైన ఈ కమిషన్‌కు చైర్మన్‌గా సుప్రీం కోర్టు విశ్రాంత ప్రధాన న్యాయమూర్తులు లేదా ఇతర రిటైర్ జడ్జీలను నియమిస్తారు.

## నేడు విచారణకు హాజరుకండి

**అల్లు అర్జున్‌కు చిక్కడపల్లి పోలీసుల నోటీసులు**



**హైదరాబాద్(జనంసాక్షి):** సినీనటుడు అల్లు అర్జున్‌కు చిక్కడపల్లి పోలీసులు నోటీసులు జారీ చేశారు. మంగళవారం ఉదయం 11 గంటలకు విచారణకు రావాలని నోటీసులో పేర్కొన్నారు. డిసెంబరు 4న సంధ్య థియేటర్‌లో జరిగిన తొక్కిసలాట ఘటనపై ప్రశ్నించనున్నారు. 'పుష్ప 2' ప్రీమియర్ షో సందర్భంగా సంధ్య థియేటర్ వద్ద విషాదం చోటుచేసుకున్న సంగతి తెలిసిందే. తొక్కిసలాట ఘటనలో రేవతి అనే మహిళ మృతి చెందగా.. ఆమె కుమారుడు శ్రీతేజ్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. దీనికి సంబంధించి 18 మందిపై పోలీసులు కేసు నమోదు చేశారు. ఇందులో అల్లు అర్జున్ 11వ మిగతా 2లో..

## బీఆర్‌ఎస్ పాలనలో అన్ని మతాలకు ప్రాధాన్యం

**హరీశ్‌రావు**



**మెదక్(జనంసాక్షి):**క్రిస్మస్‌ను అధికారికంగా నిర్వహించిన ఒకే ఒక్క ముఖ్యమంత్రి కేసీఆర్ అని బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు. ప్రతి క్రిస్మస్‌కు పేద క్రిస్టియన్లకు గిఫ్ట్ ఇచ్చారని చెప్పారు. గత తొమ్మిదన్నరేండ్ల బీఆర్‌ఎస్ పాలనలో క్రిస్టియన్ సోదరులు, సోదరీమణులకు కేసీఆర్ ఏం చేశారు? ఎంత బాగా చూసుకున్నారో అందరికీ తెలుసన్నారు. మెదక్ చర్చి వందేండ్ల వేడుకల్లో హరీశ్ రావు పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం మాట్లాడుతూ.. మెదక్ చర్చి వందేండ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా నిర్వహిస్తున్న ఇంత గొప్ప కార్యక్రమంలో పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు. ప్రతీ ఒక్కరికి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. వందేండ్లుగా ఆసియాలోనే రెండో అతిపెద్ద క్రైస్తవ పుణ్యక్షేత్రంగా మెదక్ చర్చి వర్ధిల్లుతున్నదని చెప్పారు. కల్లోల జగతికి శాంతి సందేశం అందించిన కరుణామయుడి మిగతా 2లో..

## నటుడు మోహన్‌బాబుకు చుక్కెదురు

**ముందస్తు బెయిల్ నిరాకరించిన హైకోర్టు**

**హైదరాబాద్(జనంసాక్షి):**తెలంగాణ హైకోర్టులో ప్రముఖ సినీ నటుడు మోహన్ బాబుకు చుక్కెదురైంది. ముందస్తు బెయిల్ ఇవ్వాలంటూ ఆయన దాఖలు చేసిన పిటిషన్‌ను హైకోర్టు కొట్టివేసింది. విలేకరులపై దాడి కేసులో మోహన్‌బాబుపై కేసు నమోదైన విషయం తెలిసిందే. ఈ కేసులో అరెస్టు చేయకుండా కోర్టులో ముందస్తు బెయిల్ కోరుతూ హైకోర్టును ఆశ్రయించారు. ఆరోగ్య సంబంధిత కారణాలతో



## రెచ్చగొట్టే ప్రశ్నలతో సహనాన్ని కోల్పోయా..

**జాతీయ మీడియాకు సిపి సివి ఆనంద్ క్షమాపణలు**

**హైదరాబాద్(జనంసాక్షి):** హైదరాబాద్ సీపీ సీవీ ఆనంద్ క్షమాపణలు చెప్పారు. జాతీయ ÷ఖడియాను ఉద్దేశించి తాను చేసిన వ్యాఖ్యలను వెనక్కి తీసుకుంటున్నట్లు పోస్ట్ పెట్టారు. సంధ్య థియేటర్ ఘటనపై జాతీయ మీడియా ప్రశ్నలు అడిగినప్పుడు తాను సహనాన్ని కోల్పోయినట్లు తెలిపారు. సంధ్య థియేటర్ వద్ద అసలేం జరిగిందో తెలుపుతూ నగర పోలీసు కమిషనర్ సీవీ మిగతా 2లో..

## సినీ పరిశ్రమపై కాంగ్రెస్‌కు వ్యతిరేకత ఉండదు

**అందరూ బాగుండాలన్నదే మా విధానం • థియేటర్ ఘటనలో వివరాలు వెల్లడించిన సిఎం • ఎవరో రాసిన స్క్రిప్టు చదివిన అల్లు అర్జున్ ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి • సినీ తారలు నిజజీవితంలోనూ నటిస్తున్నారు • ప్రజల కష్టాల్లో ఎవ్వరూ భాగస్వామ్యం కారు రామ్ చరణ్, అల్లు అర్జున్ కంటే సోనూసూద్ నయం • కాంగ్రెస్ ఎమ్మెల్యే యెన్నెం సంచలన వ్యాఖ్యలు**



**హైదరాబాద్,డిసెంబర్23(జనంసాక్షి):** సినీ పరిశ్రమ అభివృద్ధి కాంగ్రెస్ హయాంలోనే జరిగిందని ఆ పార్టీ ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి తెలిపారు. అందరూ బాగుండాలనే కాంగ్రెస్ కోరుకుంటుందన్నారు. సంధ్య థియేటర్ వద్ద జరిగిన ఘటనపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వాస్తవాలను ప్రజలకు వివరించే ప్రయత్నం చేశారని చెప్పారు. ఈ మేరకు గాంధీ భవన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో కిరణ్‌కుమార్‌రెడ్డి మాట్లాడారు. 'సినీ పరిశ్రమపై అవగాహన లేని వ్యక్తికి ఛైర్మన్ పదవి ఇస్తే సమస్యలు పరిష్కారం కావేమోనని ఆలోచించి.. పరిశ్రమకు చెందిన ఒక కీలకమైన వ్యక్తికి ఇచ్చాం. దిల్ రాజు అనే వ్యక్తి ఇవాళ ఒక బ్రాండ్ మార్క్ లాంటివారు. ఇండస్ట్రీలో పనిచేసే కార్మికులు ఎంతో మంది ఉన్నారు. అంజయ్య ప్రభుత్వ హయాంలో సినీ ఇండస్ట్రీని హైదరాబాద్ తీసుకొచ్చే క్రమంలో ఫిల్మ్ నగర్‌లో స్థలాన్ని ప్రభుత్వం కేటాయించింది. పద్మాలయ, రామానాయుడు స్టూడియోస్‌కు కూడా ప్రభుత్వం తరఫున స్థలాన్ని కేటాయించాం. ప్రొడ్యూసర్ నుంచి మిగతా 2లో..

### సీఎం రేవంత్‌తో భేటీ కానున్న సినీ ప్రముఖులు

**తాజా పరిణామాల నేపథ్యంలో పలు అంశాలపై చర్చ**
**దిల్ రాజు అమెరికా నుంచి వచ్చాక భేటీ ఖరారు**
వార్త 2లో

### స్మగ్లింగ్ చేసే హీరోకు జాతీయ అవార్డులా?

**పుష్ప సినిమాపై మంత్రి సీతక్క తీవ్ర ఆగ్రహం**
**జై భీమ్ లాంటి సినిమాకు అవార్డులు రాలేదని ఆవేదన..**
**పుష్ప సినిమా చూసి రెండు మర్డర్లు చేసిన నేరస్థులు దొరికారన్న మంత్రి**

**హైదరాబాద్(జనంసాక్షి):**పుష్ప సినిమాకు గాను అల్లు అర్జున్ కు జాతీయ అవార్డు రావడంపై తెలంగాణ మంత్రి సీతక్క తీవ్ర విమర్శలు చేశారు. ఎర్ర చందనం దొంగలకు జాతీయ అవార్డులా? అంటూ మండిపడ్డారు. ఈరోజు ఓ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి మాట్లాడుతూ... జై భీమ్ లాంటి సందేశాత్మక సినిమాలకు అవార్డులు రాలేదన్నారు. కానీ పోలీసుల బట్టలు విప్పి మిగతా 2లో..



## పట్నం నరేందర్ రెడ్డికి ఊరట

**బొంరాస్ పేట కేసులో షరతులతో కూడిన ముందస్తు బెయిల్**

**హైదరాబాద్(జనంసాక్షి):** వికారాబాద్ జిల్లా కొడంగల్ మాజీ ఎమ్మెల్యే, బీఆర్‌ఎస్ నేత పట్నం నరేందర్ రెడ్డికి హైకోర్టులో ఊరట లభించింది. బోంరాస్‌పేట పోలీస్ స్టేషన్‌లో నమోదైన ఓ కేసులో ఆయనకు హైకోర్టు ముందస్తు బెయిల్ మంజూరు చేసింది. షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేస్తూ ఉత్తర్వులు ఇచ్చింది. సోమవారం విచారణ చేపట్టిన ధర్మాసనం ముందస్తు బెయిల్ మంజూరు చేసింది. విచారణకు సహకరించాలని, రూ.25 వేల మిగతా 2లో..

## ఇది ఉద్యోగాల భారత్

- ఏడాదిన్నరలో పదిలక్షల కొలువులు
- దేశాభివృద్ధిలో యువతదే కీలక పాత్ర
- దేశ చరిత్రలో ఇదో అతిపెద్ద రికార్డు
- వీడియో కాన్ఫరెన్స్ ద్వారా నియామకపత్రాలు అందించిన ప్రధాని మోడీ
- పారదర్శకంగా ఉద్యోగనియామకాలు
- కేంద్రమంత్రి కిషన్ రెడ్డి వెల్లడి



**న్యూఢిల్లీ,హైదరాబాద్(జనంసాక్షి):**తమ పాలనలో యువతకు పెద్ద మొత్తంలో ప్రభుత్వ ఉద్యోగాలు ఇచ్చామని ప్రధాని నరేంద్ర మోదీ పేర్కొన్నారు. గత ఒకటిన్నర ఏళ్లలో 10 లక్షల మందికి ఉద్యోగాలు ఇచ్చామన్నారు. దేశ చరిత్రలో ఇది పెద్ద రికార్డ్ అని పేర్కొన్నారు. ఉద్యోగాల భర్తీ పక్రియలో నిజాయతీ, పారదర్శకతకు పెద్దపీట వేస్తున్నామని తెలిపారు. నేడు జరుగుతున్న రోజ్‌గార్ మేళాలోనూ 71,000 మందికి పైగా యువతకు అపాయింట్‌మెంట్ లెటర్లు ఇచ్చామని తెలిపారు. ప్రధాని నరేంద్ర మోదీ సోమవారం వీడియో కాన్ఫరెన్సింగ్ ద్వారా కొత్తగా నియామకమైన 71,000 మందికి పైగా యువతకు అపాయింట్‌మెంట్ లెటర్‌లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ ప్రసంగిస్తూ కొత్తగా నియమితులైన వారిని అభినందించారు. భారతదేశ యువతతో మాట్లాండేందుకు తాను కువైట్ నుంచి రాత్రి భారత్ వచ్చానని పేర్కొన్నారు. ఇక్కడికి వచ్చిన తర్వాత దేశంలోని యువతతో తన మొదటి కార్యక్రమం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ఉద్యోగాలు పొందిన వారి కుటుంబాలకు హృదయపూర్వకంగా అభినందనలు తెలియజేస్తున్నట్లు తెలిపారు. భారతదేశ యువత సామర్థ్యాన్ని, ప్రతిభను పూర్తిగా వినియోగించుకోవడమే ప్రభుత్వ ప్రధాన కర్తవ్యమని ప్రధాని ఉద్ఘాటించారు. దేశాభివృద్ధిలో యువత కీలకపాత్ర పోషిస్తారని.. వారిలోని సామర్థ్యాలను వినియోగించుకోవడం ద్వారా ప్రభుత్వం మరింత ముందుకువెళ్తుందని అన్నారు. ఇలా ఉద్యోగాలు పొందినవారంతా భక్తితో, నిజాయతీతో దేశం కోసం పని చేస్తున్నారని.. ఇలాగే ముందుకుసాగితే 2047 కల్లా వికసిత భారత్ లక్ష్యాన్ని చేరుకోగలమని ప్రధాని వ్యాఖ్యానించారు. దేశ అభివృద్ధి యువత పైనే ఆధారపడి ఉంటుందని.. అయితే గత ప్రభుత్వాలు వారికి సరైన ఉపాధి కల్పించకపోవడం వల్ల దేశం వెనకబడిపోయిందన్నారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక యువతకు అధిక ప్రాధాన్యం ఇస్తోందని.. అందుకనుగుణంగా మేక్‌ఇన్ ఇండియా, ఆత్మనిర్భర్ భారత్, మిగతా 2లో..



## నిద్రిస్తున్న చిన్నారులపై కూలిన ఇటుక బట్టీ గోడ

**నలుగురు పిల్లలు మృతి**
**హర్యానాలో చోటుచేసుకున్న దర్ఘటన**

**చండీగఢ్(జనంసాక్షి):**నిద్రిస్తున్న పిల్లలపై ఇటుక బట్టీ గోడ కూలింది. ఈ సంఘటనలో నలుగురు చిన్నారులు మరణించారు. మరో బాలిక తీవ్రంగా గాయపడింది. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఆమె పరిస్థితి సీరియస్‌గా ఉందని పోలీసులు తెలిపారు. హర్యానాలోని హిసార్ జిల్లాలో ఈ సంఘటన జరిగింది. బుడానా గ్రామంలోని ఇటుక బట్టీలో ఉత్తరప్రదేశ్‌కు చెందిన కార్మికులు పని చేస్తున్నారు. ఆదివారం రాత్రి తమ పిల్లలతో కలిసి అక్కడ నిద్రించారు. అయితే ఇటుక బట్టీ గోడ కూలి వారిపై పడింది. ఈ సంఘటనలో నలుగురు పిల్లలు మరణించారు. కాగా, ఈ విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకున్నారు. మృతులను మూడు నెలల చిన్నారి నిషా, ఐదేళ్ల నందిని, తొమ్మిదేళ్ల మిగతా 2లో..

## నో డిటెన్షన్ విధానం ఎత్తివేత

**పాఠశాల విద్యకు సంబంధించి కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం**



**న్యూఢిల్లీ(జనంసాక్షి):**నో డిటెన్షన్ విధాన్నాన్ని ఎత్తివేస్తూ..పాఠశాల విద్యకు సంబంధించి కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. నో డిటెన్షన్ విధానాన్ని రద్దు చేసింది. దీంతో ఇకపై వార్షిక పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించని 5, 8 తరగతుల విద్యార్థులు మళ్లీ అదే తరగతిలో చదవాల్సిఉంటుంది. విద్యాహక్కు చట్టం-2019కు చేసిన సవరణ ప్రకారం దేశ వ్యాప్తంగా 16 రాష్ట్రాలు అందులో తెలుగు రాష్ట్రాలు మినహా, రెండు కేంద్రపాలిత ప్రాంతాలు ఇప్పటికే ఈ రెండు తరగతులకు నో డిటెన్షన్ విధానాన్ని తొలగించాయని కేంద్రం పేర్కొంది. గెజిట్ నోటిఫికేషన్ ప్రకారం.. పరీక్షల్లో విద్యార్థి పైతరగతులకు ప్రమోట్ కావడంలో విఫలమైతే.. మళ్లీ పరీక్ష రాసేందుకు కొంత సమయం ఇస్తారు. ఫలితాల ప్రకటన తేదీకి రెండు నెలల్లోపే మళ్లీ పరీక్ష నిర్వహిస్తారు. ఒకవేళ రీ-ఎగ్జామ్‌లోనూ ఫెయిల్ అయితే.. సదరు విద్యార్థులు మళ్లీ ఆయా తరగతుల్లోనే చదవాల్సి ఉంటుంది. ప్రాథమికోన్నత మిగతా 2లో..

## త్వరలో 'వందేభారత్'లో స్లీపర్ కోచ్‌లు



**న్యూఢిల్లీ(జనంసాక్షి):**భారతీయ రైల్వే ప్రయాణికులకు గుడ్‌న్యూస్ చెప్పింది. లోడెడ్ సిమ్యులేషన్ ట్రయల్స్ కోసం కోచ్‌లను ఐసీఎఫ్ చెన్నైకి పంపినట్లు రైల్వేశాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ తెలిపారు. ట్రయల్ తర్వాత రైళ్లు వివిధ నగరాల మధ్య రాకపోకలు సాగిస్తాయన్నారు. భారతదేశపు తొలి స్లీపర్ వందే భారత్ రైలు త్వరలో ట్రయల్ రన్ మొదలవనున్నది. అయితే, ట్రయల్ రన్ పూర్తయ్యేందుకు దాదాపు రెండునెలల సమయం పట్టే అవకాశం ఉంది. ప్రస్తుతం తొలి రైలు ఏ మార్గంలో నడుస్తుందనే చర్చ సాగుతున్నది. దేశంలోని వివిధ మిగతా 2లో..

జనంసాక్షి
www.janamsakshi.org
మంగళవారం
24.12.2024



## ఆర్య వైశ్యుల కు అన్ని విధాలా తోడ్పాటును అందిస్తా: ఉప్పల

**హైదరాబాద్(జనంసాక్షి):**ఆర్య వైశ్యులకు అండగా ఉంటూ వారికి అన్నీ విధాలా సహాయ సహకారాలు అందిస్తామని టీపీసీసీ ప్రచార కమిటీ రాష్ట్ర కో కన్వీనర్ అంతర్జాతీయ ఆర్య వైశ్య ఫెడరేషన్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస్ గుప్త అన్నారు.సోమవారం ముషీరాబాద్ లోని వాసవీ ఆర్య వైశ్య ఫంక్షన్ హాల్ లో జరిగిన అంతర్ రాష్ట్రీయ వైశ్య మహా సమ్మేళనం తెలంగాణ రాష్ట్ర కార్యవర్గ సమావేశం, 2025 నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం లో ఆయన పాల్గొని ప్రసంగించారు.ఈ సందర్భంగా ఉప్పల శ్రీనివాస్ గుప్త మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా ఉన్న ఆర్య వైశ్యులను ఏకం చేయడమే ఐవీఎఫ్ లక్ష్యం అని ఆర్య వైశ్యులు అన్ని రంగాల్లో రాణించాలని ఆయన అన్నారు.ఎన్నో యేండ్ల కల ఆర్య వైశ్య కార్పొరేషన్‌నీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేసింది అని ఆయన అన్నారు.రాజకీయంగా ఆర్థికంగా అభివృద్ధి చెందాలి అని నేను కూడా మీకు అండగా వుంటాను అని ఎవా సాధించిన వారికి లక్ష రూపాయలు నాన్ రిఫరెబుల్ ఫండ్ అందజేస్తాను అని ఆయన అన్నారు. పేద ప్రజలందరికీ సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.అందుకు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అన్ని విధాలా సహాయ సహకారాలు అందిస్తుంది అని ఆయన అన్నారు.గంజి రాజమౌళి గుప్త మాట్లాడుతూ తన దృష్టికి వచ్చిన సమస్యల పరిష్కారానికి తప్పకుండా కృషి చేస్తానని ఆర్య వైశ్యులకు అన్ని విధాలా సహాయ సహకారాలు అందిస్తామని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో ఐవీఎఫ్ అడ్వైజరీ కమిటీ చైర్మన్ గంజి రాజమౌళిగుప్త , ప్రధాన కార్యదర్శి పబ్బ చంద్రశేఖర్ గుప్తా నివేదికను చదివారు. క్యాలెండర్ కమిటీ చైర్మన్ ఏం సత్తయ్య క్యాలెండర్ గురించి ప్రసంగించారు. క్యాలెండర్ కమిటీ సభ్యులు కాశం కృష్ణమూర్తి ప్రసాద్ ,చింతల రజినీకాంత్ సభ్యులుగా వ్యవహరించారు. నూతనంగా మలక్ పేట డివిజన్ ప్రెసిండెంట్ సౌమ్య, జూబ్లీ హిల్స్ ప్రెసిడెంట్ సిద్ధి స్వాతి కి నియామక పత్రాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఐవీఎఫ్ స్టేట్ ట్రెజరర్ నారాయణ, అడిషన్ సెక్రెటరీ కాటం శ్రీనివాస్, శ్రీధర్, మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు పాండు గుప్త ,రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు చింతల రజినీకాంత్ గుప్త ,ముషీరాబాద్ జిల్లా వీరేందర్ కార్యవర్గ సభ్యులు , వివిధ జిల్లాల ప్రతినిధులు ,మహిళా కమిటీ చైర్ పర్సన్ ఉప్పల స్వప్న గారు, మహిళా కమిటీ అధ్యక్షురాలు చందా భాగ్యలక్ష్మి ప్రధాన కార్యదర్శి మంజుల తదితరులు పాల్గొన్నారు.

## నిద్రిస్తున్న చిన్నారులపై కూలిన ఇటుక బట్టీ గోడ

వయస్సున్న సూరజ్, వివేక్‌గా గుర్తించారు. తీవ్రంగా గాయపడిన గౌరి అనే ఐదేళ్ల బాలిక పరిస్థితి విషమంగా ఉందని తెలిపారు. హిసార్ ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స అందిస్తున్నట్లు చెప్పారు. ఈ ఐదుగురు చిన్నారులు ఉత్తరప్రదేశ్‌లోని అంబేద్కర్ నగర్ జిల్లా బాదవ్ గ్రామానికి చెందినవారని పోలీస్ అధికారి వెల్లడించారు.

## పివికి సిఎం రేవంత్ రెడ్డి నివాళి

చిత్రపటం వద్ద ఘనంగా నివాళి అర్పించారు. దార్శనిక నేత పివి అని కొని యాడారు. తెలుగు ముద్దుబిడ్డ దేశానికి దిశా నిర్దేశం చేశాడని కీర్తించారు.

# సినీ పరిశ్రమపై కాంగ్రెస్‌కు వ్యతిరేకత ఉండదు

మొదలు పెడితే కింది స్థాయి కార్మికుడి వరకు బాగుండాలని కోరుకునే పార్టీ కాంగ్రెస్ అని అన్నారు. నటుడు అల్లు అర్జున్‌పై కేసు ఎందుకు పెట్టాల్సి వచ్చిందనే విషయాన్ని పోలీసులు స్పష్టంగా చెప్పారు. ఇది కేవలం బాధ్యత లేకుండా వ్యవహరించడం వల్లే జరిగిందని క్లారిటీగా విజువల్స్‌తో పోలీసులు వివరించారు. జైలు నుంచి బయటికొచ్చాక అల్లు అర్జున్ చట్టానికి కట్టుబడి ఉంటానని బాధ్యతాయుతమైన పౌరుడిగా మాట్లాడారు. ఈ ఘటనలో ఎవరినీ బాధ్యులను చేయడం లేదని చెప్పారు. సీఎం రేవంత్ రెడ్డి అసెంబ్లీలో మాట్లాడుతూ.. ఎంఐఎం పార్టీ సభ్యులు అడిగిన ప్రశ్నలకు వివరణ ఇచ్చారు. వాస్తవాలను ప్రజలకు చెప్పే ప్రయత్నం చేశారు. థియేటర్ యాజమాన్యం అనుమతి కోసం దరఖాస్తు చేయడం వాస్తవం.. కానీ అనుమతి ఇచ్చారని చెప్పడం అవాస్తవం అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి అసెంబ్లీలో మాట్లాడిన రోజే.. అల్లు అర్జున్ మీడియాతో మాట్లాడారు. ఒక కుటుంబంలో మహిళ చనిపోయింది.. మరో బాలుడు చికిత్స తీసుకుంటున్నాడు. ఇలాంటి ఘటనలు జరిగితే భవిష్యత్తులో బెనిఫిట్ షోలు ఇతరత్రా రాయితీలకు సంబంధించిన అనుమతులు ఇవ్వబోమని సీఎం తేల్చి చెప్పారు. సామాన్యులకు ఇబ్బంది కలిగే పరిస్థితి వచ్చినప్పుడు ఇలాంటి కఠిన నిర్ణయాలు తీసుకోవాల్సి ఉంటుందని సీఎం చెప్పారని ఎంపి అన్నారు. అల్లు అర్జున్ కూడా మీడియాతో మాట్లాడుతూ.. సీఎం రేవంత్ రెడ్డి సినీపరిశ్రమను ఉద్దేశించి మాట్లాడిన విషయాలపై వివరణ ఇస్తూ సినీ పరిశ్రమకు వివరణ ఇవ్వాల్సింది. అలా కాకుండా.. తొక్కిసలాటలో ఒక మహిళ చనిపోయింది.. బాలుడు చికిత్స తీసుకుంటున్నాడు.. అనే విషయాలు మరుసటి రోజు వరకు తెలియదని మీడియా ముందు చెప్పారు. తనపై ఆరోపణలు చేస్తున్నారు అని అన్నారు. ఏమాత్రం అవగాహన లేకుండా ఎవరో స్క్రిప్ట్ ఇస్తే చదివారని మండిపడ్డారు. అయితే, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు జరగకుండా చూసుకుంటామని అల్లు అర్జున్ చెప్పి ఉంటే రీల్ స్టార్ నుంచి రియల్ స్టార్ అయ్యే వారని చామల కిరణ్‌కుమార్‌రెడ్డి అన్నారు. హీరో అల్లు అర్జున్‌తోపాటు టాలీవుడ్‌పై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కోపం లేదన్నారు. అయినా అల్లు అర్జున్, సినిమా ఇండస్ట్రీతో తమకు వైరం ఏముంటుందని ఆయన ప్రశ్నించారు. బాధ్యత లేకుండా వ్యవహరించడం వల్లే ఇలా జరిగిందని ఆయన అభిప్రాయపడ్డారు. సినిమా హాల్‌కు హీరో, హీరోయిన్ రావడానికి పోలీసులు పర్మిషన్ ఇవ్వలేదన్నారు. సామాన్యులకు ఇబ్బంది ఎదురవుతోందనే స్పెషల్ షోలు ఇవ్వకూడదని ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని ఆయన తెలిపారు. హ్యామిలేట్ చేస్తున్నారంటూ అల్లు అర్జున్ చెప్పడం తప్పు అని పేర్కొన్నారు. అల్లు అర్జున్ నివాసంపై ఎవరో దాడి చేశారని.. కానీ ఆ పని కాంగ్రెస్ పార్టీ నేతలు చేశారనే ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. దాడి చేసిన వ్యక్తులు బీఆర్ఎస్ కండువాతో కేటీఆర్ తో ఫోటోలు దిగారని ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి తెలిపారు. ప్రధానమంత్రి రిలీఫ్ ఫండ్ నుంచి ఒక్క రూపాయి అయినా చనిపోయిన కుటుంబానికి ఇప్పించారా? అంటూ తెలుగు రాష్ట్రాలకు చెందిన బీజేపీ ఎంపీలు బండి సంజయ్, పురందేశ్వరిలను ఈ సందర్భంగా ఆయన సూటిగా ప్రశ్నించారు. తొక్కిసలాట ఘటనలో మహిళా చనిపోతే నాయకురాలైన పురంధేశ్వరి కనీసం బాధితురాలి కోసం స్పందించ లేదన్నారు. తాము ఎవరిపై కక్ష సాధింపు చర్యలకు దిగమని ఎంపీ స్పష్టం చేశారు. అయితే ఇమేజ్ పెంచుకోవడానికే కొందరు అల్లు అర్జున్ అంశంపై మాట్లాడుతున్నారంటూ ఆయన కుండబద్దలు కొట్టారు. బీజేపీ హాయాంలో అనేక చోట్ల తొక్కిసలాటలు జరిగాయని ఈ సందర్భంగా ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి గుర్తు చేశారు.

సినీ తారలు నిజజీవితంలోనూ నటిస్తున్నారు:కాంగ్రెస్ ఎమ్మెల్యే యెన్నం

సినీ తారలు సినిమాల్లోనే కాదు నిజ జీవితంలో కూడా నటిస్తున్నారని ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి గాటుగా అన్నారు. ప్రజలకు కష్టాలు వస్తే రామ్ చరణ్, అల్లు అర్జున్ వస్తారని నమ్మకం లేదని.. ఈ నటుల కంటే సోనూ సూద్ నయమన్నారు. ఈ నటుల కంటే సమంత, మంచు లక్ష్మి ఎంతో ఆదర్శంగా ఉంటారని తెలిపారు. వందల కోట్ల పారితోషికం తీసుకుంటూ కృత్రిమ సమాజంలో బతుకుతున్నారన్నారు. పిల్లలకు పుస్తకాలు ఇద్దామని అంటే తనకేం వస్తుందని ఒక నటుడు అన్నారన్నారు. సినీతారలు రాతి హృదయంతో ఉంటారంటూ వ్యాఖ్యలు చేశారు. తెలంగాణ రాజకీయాలు అల్లు అర్జున్ వివాదం చుట్టూనే తిరుగుతున్నాయి. అల్లు అర్జున్‌పై తెలంగాణ కాంగ్రెస్ నేతలు తీవ్ర స్థాయిలో విరుచుకుపడుతున్నారు. తాజాగా ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి స్పందించారు. గొప్ప వాళ్ళం అని విర్రవీగే సినీ నటులకు ఎమ్మెల్యే యెన్నం సూటి ప్రశ్న వేశారు. సినీ నటులు ఎవరైనా స్కూళ్లను, హాస్పిటల్స్‌ను దత్తత తీసుకున్నారా అని నిలదీశారు. సామాజిక అంశాలపై స్పందించడానికి కూడా సినీ నటులు డబ్బులు వసూలు చేసిన సందర్భాలు ఉన్నాయన్నారు. ముప్పై వేల జీతం వచ్చినా మూడు వేల రూపాయలతో టికెట్ కొని సినీతారల స్టార్ డం కాపాడుతున్నారని అన్నారు. అర్థరాత్రి పబ్బుల్లో, గోవాలో పార్టీల్లో నటులు ఉంటారన్నారు. ప్రజలకు ఇబ్బందులు వస్తే కనీసం ఒక్కరూ కూడా స్పందించరని మండిపడ్డారు. పాపులారిటీలో సినీ నటుల కంటే రాజకీయ నాయకులు తక్కువగా కనిపిస్తారు కానీ ప్రజా సంబంధాల విషయంలో తామే చాలా బెటర్ అని అన్నారు. ప్రజలను మనుషులుగా చూడాలని ఎమ్మెల్యే హితవుపలికారు. తమిళ నటులకు ఉన్న సామాజిక స్పృహ తెలుగు నటులకు ఎందుకు లేదని ప్రశ్నించారు. ఇండియాలో రికార్డు హిట్స్ ఇచ్చాం కదా అని అన్నారు. వైద్యానికి, చదువుకి దాచుకున్న డబ్బులతో వాళ్ళ సినిమాలకి వెళ్తే అభిమానుల గుండెల్లో గుణపాలు దించుతున్నారంటూ విరుచుకుపడ్డారు. తెలంగాణ నటులను, టెక్నిషియన్లను రెండు మూడు కుటుంబాలు తొక్కేస్తున్నాయంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. తెలంగాణ వాళ్ళకి ఎన్ని అవకాశాలు ఇచ్చారో లెక్క తీద్దామా అని అన్నారు. 'సినీ ఇండస్ట్రీ నుంచి ఎవరైనా చర్చకు వస్తే నేను తెలంగాణకు జరిగిన అన్యాయంపై లెక్కలు బయట పెట్టడానికి రెడీ' అంటూ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి సవాల్ విసిరారు.

## స్మగ్లింగ్ చేసే హీరోకు జాతీయ అవార్డులా?

నిలబెట్టే సినిమాలకు అవార్డులు ఇస్తున్నారని పుష్ప సినిమాను ఉద్దేశించి ఆక్షేపించారు. కేంద్ర ప్రభుత్వం ఎలాంటి సినిమాలను ప్రోత్సహిస్తుందో ఆలోచించాలన్నారు. మానవ హక్కులను కాపాడే లాయర్ జీరో అయినప్పుడు... స్మగ్లింగ్ చేసే నటుడు హీరో ఎలా అవుతాడని ప్రశ్నించారు. సినిమాలో స్మగ్లర్ హీరో అని, కానీ స్మగ్లింగ్‌ను కట్టడి చేసే పోలీస్ విలన్ ఎలా అవుతాడని ప్రశ్నించారు. ఇలాంటి సినిమాలు నేర ప్రవృత్తిని పెంచేలా ఉన్నాయన్నారు. రెండు మర్డర్లు చేసిన వ్యక్తిని పుష్ప-2 థియేటర్లో పట్టుకున్నారని వెల్లడించారు. సందేశాత్మక చిత్రాలు తీస్తేనే ప్రజలు ఆదరించాలని సూచించారు. మానవతా దృక్పథం ఉన్న సినిమాలు రావాల్సి ఉందన్నారు. సినిమాలను మేం గౌరవిస్తామని, సినిమాలు ఓ ఎంటర్‌టైన్‌మెంట్ మాత్రమే అన్నారు. కానీ ప్రజలకు ఎలాంటి సందేశం ఇస్తున్నారనేది ముఖ్యమన్నారు. సినిమా నటులు లేదా నిర్మాతలు లేదా దర్శకులు ఈ సమాజాన్ని ఉన్నతస్థితికి తీసుకెళ్లే ఆలోచనలతో సినిమాలు తీయాలన్నారు.

## విస్తృత ఎజెండా..

దీనిపై సమగ్రంగా సూచనలు అందనున్నాయి. ఇప్పటికే లక్షలాది మంది రాష్ట్రవ్యాప్తంగా కొత్త రేషన్ కార్డుల కోసం ఎదురుచూస్తున్నారు. ఏండ్ల తరబడి వారి దరఖాస్తులు పెండింగ్‌లోనే ఉన్నాయి. ఈ అంశంపై ప్రధానంగా విధివిధానాలు వెల్లడించనున్నది సర్కారు..! పూర్వపరాలను పరిశీలించి రేషన్ కార్డుల జారీలో పకడ్బందీగా వ్యవహరించాలని ప్రభుత్వం నిర్ణయించినట్టు తెలిసింది.

## నేడు విచారణకు హాజరుకండి

నిందితుడిగా ఉన్నారు. డిసెంబరు 13న ఆయన్ను అరెస్టు చేసిన పోలీసులు కోర్టులో ప్రవేశపెట్టగా.. న్యాయస్థానం రిమాండ్ విధించింది. అనంతరం రూ.50 వేల వ్యక్తిగత పూచీకత్తుతో నాలుగు వారాల మధ్యంతర బెయిల్ మంజూరు చేసింది. ఈ క్రమంలో అల్లు అర్జున్‌కు మరోసారి నోటీసులు జారీ చేసిన పోలీసులు.. తొక్కిసలాట ఘటనపై మరింత లోతుగా విచారించే అవకాశముంది.

## రెచ్చగొట్టే ప్రశ్నలతో సహనాన్ని కోల్పోయా..

ఆనంద్ తాజాగా మీడియా సమావేశం నిర్వహించిన సంగతి తెలిసిందే. థియేటర్‌లో ఆరోజు ఏం జరిగిందో తెలుపుతూ కొన్ని వీడియోలను విడుదల చేశారు. ఈక్రమంలో మీడియా ఆయన్ను కొన్ని విషయాలపై ప్రశ్నించగా.. నేషనల్ మీడియా ఈ ఘటనకు మద్దతు ఇస్తుందంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. దీంతో అక్కడ ఉన్న కొందరు జర్నలిస్టులు ఈ ఆరోపణలను తప్పుపట్టారు. తాజాగా తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకుంటున్నట్లు సీవీ ఆనంద్ ఎక్స్‌లో పోస్ట్ పెట్టారు. 'ఈ ఘటనపై విచారణ జరుగుతోంది. ప్రెస్‌మీట్‌లో రెచ్చగొట్టే ప్రశ్నలు వేయడంతో నేను కాస్త సహనాన్ని కోల్పోయాను. పరిస్థితులు ఎలా ఉన్నా సంయమనం పాటించాల్సి ఉంటుంది. నేను చేసింది పొరబాటుగా భావిస్తున్నాను. నేషనల్ మీడియాపై చేసిన వ్యాఖ్యలను వెనక్కి తీసుకుంటున్నా. క్షమాపణలు కోరుతున్నా' అని తెలిపారు. మరోవైపు సంధ్య థియేటర్ ఘటనపై దర్యాప్తు కొనసాగుతోందని, న్యాయపరమైన సలహాలు తీసుకుని ముందుకెళ్తామని హైదరాబాద్ సీపీ సీవీ ఆనంద్ తెలిపారు. డిసెంబరు 4న సంధ్య థియేటర్ వద్ద జరిగిన ఘటనపై మీడియా అడిగిన ప్రశ్నలకు సీపీ సమాధానమిచ్చారు. ఘటనకు సంబంధించిన సీసీ ఫుటేజ్‌ను ఆయన విడుదల చేశారు. ఇక ఈ ఘటనపై తాజాగా సినీ నటి, కాంగ్రెస్ నాయకురాలు మాజీ ఎంపీ విజయశాంతి స్పందించారు. ఇలాంటి ఘటన జరగడం దురదృష్టకరమన్నారు. దీనిపై తెలంగాణ సీఎం రేవంత్‌పై కేంద్రమంత్రులు ఆరోపణలు చేయడం గర్హనీయమన్నారు. ఈ ఘటనను తమకు అనుకూలంగా మార్చుకునేందుకు భాజపా నేతలు యత్నిస్తున్నారన్నారు. సినీ పరిశ్రమకు అన్ని ప్రాంతాల ప్రజల ఆదరణ కావాలని.. ఇలాంటి ఘటనలు జరగకుండా సమస్యను పరిష్కరించుకునేందుకు ప్రయత్నం చేయాలని సూచించారు.

## త్వరలో వందే భారత్‌లో స్లీపర్ కోచ్‌లు

రైల్వే జోన్ల నుంచి రైల్వే బోర్డుకు భారీగానే ప్రతిపాదనలు వచ్చినట్లు రైల్వేవర్గాలు పేర్కొన్నాయి. ప్రధానంగా బెంగళూరు, ఢిల్లీ, ముంబయి నుంచి ప్రారంభిం చేందుకు ఎక్కువగా అవకాశాలున్నట్లు తెలు స్తున్నది. ఈ విషయంలో త్వరలోనే నిర్ణయం తీసుకునే అవకాశం ఉన్నట్లు సమాచారం. ఈ రైలు చార్జీలు రాజధాని ఎక్స్‌ప్రెస్‌తో సమానంగా ఉంటాయని రైల్వేశాఖ మంత్రి ఇప్పటికే స్పష్టం చేశారు.

తెలంగాణ ప్రభుత్వము
రెవిన్యూ (భూసేకరణ) శాఖ
కలెక్టర్, జనగాం గారి ప్రాథమిక ప్రకటన
ఫారం -VI
(చట్టం-30/2013లోని సెక్షన్ 11(1)లోని సబ్ రూల్-1 రూల్ 19 ప్రకారం)

జిల్లా కలెక్టర్, జనగాం గెజిట్ నెం.ఎల్ఎ/జిఎస్/21/2024 — తేది:13.12.2024
జిల్లా కలెక్టర్, జనగాం ఫైల్ నెం.జి1/416/2024 — తేది:26.11.2024
స్పెషల్ డిప్యూటీ కలెక్టర్, జనగాం ఫైల్ నెం.బి/335/2024 — తేది:07.11.2024

ఈ దిగువ అనుబంధంలో నిర్దిష్ట పరచిన జనగాం జిల్లాలోని, రఘునాథపల్లి మండలములోని, అశ్వరావ్‌పల్లి గ్రామములో ఉన్న ప్రతిపాదిత మొత్తం విస్తీర్ణం **ఎ.1-08 గుంటలు** గల భూమి జె.చొక్కరావ్ దేవాదుల లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్ క్రింద గండిరామరము ట్యాంక్ యొక్క హై లెవెల్ కుడి ప్రధాన కాలువకు డిస్ట్రిబ్యూటరి 6ఎల్ కాలువ కి.మీ. 0.000 నుండి 0.540 టి.ఇ. వరకు నిర్మాణం నిమిత్తం ఈ దిగువ అనుబంధంలో చూపిన భూమి అవసరమై ఉన్నదని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము / జిల్లా కలెక్టర్, జనగాం గారు భావించినారు.

భూసేకరణలో సముచిత పరిహారము మరియు పారదర్శకత, పునరావాస, పునరాశ్రయ హక్కు చట్టం (నెం.30/2013)లోని సెక్షన్ 6(2) మరియు 10(4) ననుసరించి మినహాయించదగిన పరిధిలో ఉన్నందున ఛాప్టర్ 2 లోని సామాజిక ప్రభావము అధ్యయన నివేదిక మరియు ఛాప్టర్ 3 లోని ఆహార భద్రత పరిరక్షణ వంటి అంశములు వర్తించవు.

నిర్వాసిత కుటుంబాల పునరావాస, పునరుపాధి అంశములకు అదనపు కలెక్టర్ మరియు అదనపు జిల్లా మేజిస్ట్రేట్ జనగాం గారిని ప్రాజెక్ట్ అడ్మినిస్ట్రేటర్ అధికారిగా నియమించబడినారు.

కావున, జనగాం జిల్లాలోని రఘునాథపల్లి మండలములోని, అశ్వరావ్‌పల్లి గ్రామములో ఉన్న ప్రతిపాదిత భూమి మొత్తం విస్తీర్ణం **ఎ.1-08 గుంటలు** ఈ క్రింద అనుబంధంలో చూపిన విధముగా భూసేకరణ నిమిత్తం ప్రాథమిక ప్రకటన జారీ చేయనైనది.

అనుబంధం

కెనాల్ పేరు:D-6L/HRMC | కి.మీ.0.000 నుంచి 0.5400 వరకు

| క్రమ సంఖ్య | సర్వే నెంబర్ | టైటిల్ రకం | భూమి రకం తరి/మెట్ట | భూసేకరణ చేయు విస్తీర్ణం ఎ.గుం. | పట్టాదారు/అనుభవదారు | [illegible] |
|---|---|---|---|---|---|---|
| అశ్వరావ్‌పల్లి గ్రామము రఘునాథపల్లి మండలము కి.మీ. 0.000 నుంచి 0.5400 వరకు | | | | | | |
| 1 | 232 | పట్టా | మెట్ట | 1-08 | పిల్లి సాయిలు తండ్రి వీరయ్య, పిల్లి రమేశ్ తండ్రి వీరయ్య, పిల్లి లింగం తండ్రి వీరయ్య (0.34) | |
| | | బాట | మెట్ట | | బాట (0-01) | |
| | | పట్టా | మెట్ట | | పొట్లపల్లి అవినాష్‌రావు తండ్రి అమరేందర్‌రావు, పొట్లపల్లి మహేందర్‌రావు తండ్రి జగన్నాథరావు (0-13) | |
| | | పూర్తి మొత్తం | | 1-08 | | |

ఇట్టి ప్రాథమిక నోటిఫికేషన్ భూసేకరణ భూ నిర్వాసితుల పునరావాసం మరియు పునరుద్ధరణ చట్టం, 2013 (నెం.30/2013)లోని నియమములోని సెక్షన్ 11(1) ప్రకారం సంబంధిత భూ యజమానులకు సరియైన భూ నష్టపరిహారం చెల్లించుటకుగాను నోటిఫికేషన్ జారీచేయనైనది.

భూమి యొక్క ప్లాన్ మరియు వివరములు జిల్లా కలెక్టర్, జనగాం మరియు భూసేకరణ అధికారి మరియు ప్రత్యేక ఉప కలెక్టర్, యల్.ఎ. ఆర్ & ఆర్ యూనిట్-1, ఇరిగేషన్ ప్రాజెక్ట్, జనగాం గారి కార్యాలయములో ఉంచనైనది. సంబంధిత వ్యక్తులు ఏదైనా పని దినములలో కార్యాలయ వేళలలో తనిఖీ చేసుకోవచ్చును. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం / జిల్లా కలెక్టర్, జనగాం గారు, ప్రత్యేక ఉప కలెక్టర్, యల్.ఎ. ఆర్ & ఆర్ యూనిట్-1, ఇరిగేషన్ ప్రాజెక్ట్, జనగాం గారిని మరియు వారి సిబ్బందిని ఇట్టి భూసేకరణకు సంబంధించి సెక్షన్ 12 ప్రకారం పైన తెలిపిన భూములలోని ఏదైనా ప్రదేశములో ప్రవేశించి సర్వే భూమి కొలతలు తీసుకొనుటకు మరియు ఇత్యాది పనులు చేపట్టడానికి అనుమతించనైనది.

సెక్షన్ 11(4) ప్రకారం భూసేకరణకు ప్రతిపాదించబడిన భూమి విషయములో జిల్లా కలెక్టర్, జనగాం గారి అనుమతి లేకుండా ప్రాథమిక ప్రకటన జారీచేసిన తేదీ నుండి ఆ ప్రకటనలో ఉదహరించబడిన భూములకు సంబంధించి ఎటువంటి కొనుగోలు, అమ్మకం, తనఖా మొదలగు చర్యలు చేపట్టరాదు. భూసేకరణ విషయములో సంబంధింత భూ యజమానులు ఏదైన అభ్యంతరములున్న యెడల చట్టంలోని సెక్షన్ 15 విభాగం ప్రకారం జిల్లా కలెక్టర్ / భూసేకరణ అధికారి యల్.ఎ. ఆర్ & ఆర్ యూనిట్-1, ఇరిగేషన్ ప్రాజెక్ట్, జనగాం గార్లకు ఇట్టి ప్రకటన జారీ చేసిన (60) దినముల లోపల వారి అభ్యంతరములు లిఖితపూర్వకంగా తెలియజేయవలసి ఉన్నది.

సం/- ప్రత్యేక ఉప కలెక్టర్, భూసేకరణ, యల్.ఎ., ఆర్&ఆర్ యూనిట్-1, ఇరిగేషన్ ప్రాజెక్టులు, జనగాం
సం/- అదనపు కలెక్టర్ జనగాం
సం/- జిల్లా కలెక్టర్ జనగాం

DIPR Ro.No.500/LA/PP/Advt/Pub/2024-25

## పట్నం నరేందర్ రెడ్డికి ఊరట

సొంత పూచికత్తు సమర్పించాలని ఆదేశాలు జారీ చేసింది. ప్రతి సోమవారం పోలీస్ స్టేషన్‌లో హాజరుకావాలని మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డిని హైకోర్టు ఆదేశించింది. లగచర్ల దాడి ఘటనలో అరెస్టయిన నరేందర్ రెడ్డి ఇప్పటికే బెయిల్‌పై బయటికి వచ్చారు. లగచర్ల దాడి ఘటన కంటే ముందే ఆయనపై బోంరాస్ పేట పోలీసులు మరో కేసు నమోదు చేశారు. కాగా, ఈ కేసులో తనకు ముందస్తు బెయిల్ ఇవ్వాలంటూ నరేందర్ రెడ్డి మరోసారి హైకోర్టును ఆశ్రయించారు. కాగా, నవంబర్ 11న కొడంగల్ నియోజకవర్గం లగచర్లలో అల్లర్లు జరిగిన సంగతి తెలిసిందే. ఫార్మా కంపెనీ ఏర్పాటు కోసం భూములు సేకరించేందుకు వెళ్లిన కలెక్టర్ ప్రతీక్ జైన్, అధికారులపై దాడి చేశారంటూ 24 మంది రైతులను పోలీసులు అరెస్టు చేశారు. అల్లర్లకు కుట్ర చేశారంటూ బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్, సురేశ్ అనే మరో వ్యక్తిని సైతం అరెస్టు చేశారు. రైతులు, ఎమ్మెల్యేను చర్లపల్లి, సంగారెడ్డి జైళ్లకు తరలించారు. దీనిపై తెలంగాణ హైకోర్టును మాజీ ఎమ్మెల్యే ఆశ్రయించారు. విచారణ జరిపిన న్యాయస్థానం 24 మంది రైతులతోపాటు పట్నం నరేందర్ రెడ్డికి బెయిల్ మంజూరు చేసింది.

## నటుడు మోహన్‌బాబుకు చుక్కెదురు

ఆయన మందస్తు బెయిల్‌ను కోరారు. మోహన్‌బాబుకు గుండె, నరాల సమస్యలు ఉన్నాయని ఆయన తరఫు న్యాయవాది కోర్టుకు తెలిపారు. ప్రస్తుతం ఆయన దేశంలో ఉన్నారని కోర్టుకు తెలిపారు. మోహన్‌బాబు ఎక్కడకి వెళ్లలేదని.. మనుమరాలు పుట్టిన రోజు వేడుకల కోసం దుబాయి వెళ్లి వచ్చారని పేర్కొన్నారు. ఇప్పుడు తిరుపతిలో ఉంటున్నట్లుగా న్యాయవాది కోర్టుకు చెప్పారు. అయితే, మోహన్‌బాబుకు బెయిల్ ఇవ్వొద్దని ఏపీపీ కోరారు. ఇరువర్గాల వాదనలు విన్న కోర్టు మోహన్‌బాబు దాఖలు చేసిన బెయిల్ పిటిషన్‌ను కొట్టివేసింది. దిగువ కోర్టును ఆశ్రయించాలని మోహన్‌బాబుకు కోర్టు సూచించింది. ఇటీవల జల్‌పల్లిలోని మోహన్‌బాబు నివాసం వద్ద ఆయనకు, పెద్ద కొడుకు విష్ణు, మనోజ్ గొడవలు జరిగిన విషయం తెలిసిందే. అక్కడికి న్యూస్ కవరేజ్ కోసం వెళ్లిన మీడియా ప్రతినిధులపై మోహన్‌బాబు దాడి చేశారు. దాంతో ఆయనపై పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ క్రమంలో అరెస్టు చేయకుండా ఆయన కోర్టును ఆశ్రయించగా.. నిరాశే ఎదురైంది.

## సీఎం రేవంత్‌తో భేటీ కానున్న సినీ ప్రముఖులు

**హైదరాబాద్(జనంసాక్షి):**సంధ్య థియేటర్ ఘటన నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని కలిసే ఆలోచనలో తెలుగు సినీ ప్రముఖులు ఉన్నట్లు నిర్మాత నాగవంశీ తెలిపారు. రామ్‌చరణ్ 'గేమ్ ఛేంజర్' మూవీ ప్రచారంలో భాగంగా అమెరికాలో ఉన్న నిర్మాత, ఎఫ్‌డీసీ ఛైర్మన్ దిల్ రాజు హైదరాబాద్‌కు తిరిగి వచ్చాక సీఎంను కలుస్తామని చెప్పారు. టికెట్ ధరల పెంపు, ప్రీమియర్ షోలపై చర్చిస్తామని నాగవంశీ తెలిపారు. బాలకృష్ణ కథానాయకుడిగా బాబీ దర్శకత్వంలో రూపొందుతున్న యాక్షన్ ఎంటర్‌టైనర్ 'డాకు మహారాజ్' సితార ఎంటర్‌టైన్‌మెంట్ పతాకంపై నాగవంశీ ఈ మూవీని నిర్మిస్తున్నారు. సంక్రాంతి కానుకగా ప్రేక్షకుల ముందుకు తీసుకురావడానికి సన్నాహాలు చేస్తున్నారు. ఈక్రమంలో సోమవారం చిత్ర దర్శకుడు బాబీ, నిర్మాత నాగవంశీ విలేకరుల సమావేశం నిర్వహించారు. ప్రస్తుతం తెలుగు చిత్ర పరిశ్రమలో నెలకొన్న పరిస్థితుల నేపథ్యంలో సీఎంను కలిసే యోచనలో ఉన్నట్లు తెలిపారు. సంధ్య థియేటర్ ఘటన తర్వాత ఈ మూవీ విషయంలో ఏమైనా జాగ్రత్తలు తీసుకుంటున్నారా? అని అడగ్గా.. 'ఆ నిమిషంలో జరిగే దాన్ని ఎవరూ ఆపలేరు. ఈసారి నుంచి ఇంకాస్త జాగ్రత్తలు తీసుకుంటాం. ఒక సినిమా ఎన్నో థియేటర్‌లలో రిలీజ్ అవుతుంది.

# నో డిటెన్షన్ విధానం ఎత్తివేత

విద్య పూర్తయినంత వరకు ఏ విద్యార్థినీ బహిష్కరిం చరాదని కేంద్రం స్పష్టం చేసింది. ఈ నోటిఫికేషన్ కేంద్ర ప్రభుత్వ పరిధిలోని దాదాపు 3వేల కేంద్రీయ విద్యాలయాలు, నవోదయ, సైనిక్ పాఠశాలలకు వర్తిస్తుందని కేంద్ర విద్యాశాఖ ఉన్నతాధికారి ఒకరు తెలిపారు. పాఠశాల విద్య రాష్ట్ర జాబితాలోని అంశం గనక ఈ విషయంలో ఆయా రాష్ట్రాలు నిర్ణయం తీసుకోవచ్చు. ఇప్పటికే 16 రాష్ట్రాలు ఢిల్లీ సహా రెండు కేంద్రపాలిత ప్రాంతాలు ఈ రెండు తరగతుల విద్యార్థులకు నో డిటెన్షన్ పాలసీని రద్దు చేశాయని సదరు అధికారి పేర్కొన్నారు. హరియాణా, పుదుచ్చేరి ఇంకా ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని.. మిగతా రాష్ట్రాలు మాత్రం ఈ విధానాన్నే కొనసాగించాలని నిర్ణయించుకున్నట్లు అధికారి తెలిపారు. నూతన విద్యా విధానంలో భాగంగా కేంద్రం డిటెన్షన్ విధానం పై గతంలో రాష్ట్రాల నుంచి అభిప్రాయాలను కోరింది. ఇక మన తెలుగు రాష్ట్రాల విషయానికొస్తే.. ఇక్కడ 'నో డిటెన్షన్ విధానం' కొనసాగుతున్న విషయం తెలిసిందే.

# ఇది ఉద్యోగాల భారత్

డిజిటల్ ఇండియా వంటి కార్యక్రమాలను నిర్వహిస్తు న్నామని తెలిపారు. ప్రస్తుతం భారత్ అన్నిరంగాల్లో ముందుకువెళ్తుందని.. అంతరిక్షం, రక్షణ, మొబైల్ తయారీ, పునరుత్పాదక ఇంధనం, పర్యటక రంగాల్లో భారత్ ప్రపంచంలోనే అగ్రగామిగా ఎదుగుతోందని పేర్కొన్నారు. రోజ్‌గార్ మేళాలో అందించిన నియామక పత్రాల్లో అధిక సంఖ్యలో యువతులు ఉన్నారని మోదీ పేర్కొన్నారు. మహిళలు అన్నిరంగాల్లో స్వయంప్రతిపత్తిని సాధించాలనే లక్ష్యంతో తమ ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. అన్ని ప్రాంతాల యువతకు అనుకూలంగా ఉండేందుకు 13 భారతీయ భాషల్లో రిక్రూట్‌మెంట్ పరీక్షలు నిర్వహించాలని కేంద్ర ప్రభుత్వం యోచిస్తున్నట్లు వెల్లడించారు. రోజ్‌గార్ మేళా ద్వారా ఈ దిశగా నిరంతరం కృషి చేస్తున్నామని ప్రధాని మోదీ ప్రస్తావించారు. గత 10 సంవత్సరాలుగా వివిధ ప్రభుత్వ మంత్రిత్వ శాఖలు, సంస్థల్లో ప్రభుత్వ ఉద్యోగాలు కల్పించాలనే ప్రచారం జరుగుతోందన్నారు. నేటికీ 71,000 మందికి పైగా యువతకు అపాయింట్‌మెంట్లు ఇచ్చారు. గత ఏడాదిన్నర కాలంలో మా ప్రభుత్వం దాదాపు 10 లక్షల మంది యువతకు ప్రభుత్వ ఉద్యోగాలను శాశ్వతంగా కల్పించిందని మోదీ పేర్కొన్నారు. ఇది స్వతహాగా భారీ రికార్డు అని ప్రధాని అన్నారు. ఈ విధానంలో యువతకు శాశ్వత ప్రభుత్వ ఉద్యోగాలు కల్పించేందుకు గత ప్రభుత్వాల హయాంలో ఇలాంటి చొరవ జరగలేదని, నేడు దేశంలో లక్షలాది మంది యువత ఉద్యోగాలు పొందారని పేర్కొన్నారు. ఏ దేశమైనా అభివృద్ధి చెందాలంటే యువత బలం, నాయకత్వం నుంచే పుడుతుందని ప్రధాని అభిప్రాయం వ్యక్తం చేశారు. పారదర్శకమైన సంప్రదాయం నుంచి వస్తున్న యువత పూర్తి భక్తి, నిజాయితీలతో దేశ సేవలో నిమగ్నమై ఉన్నందుకు సంతోషిస్తున్నట్లు ప్రధాని అన్నారు. 2047 నాటికి దేశాన్ని అభివృద్ధి చెందిన భారతదేశంగా తీర్చిదిద్దాలన్నది మా సంకల్పమన్నారు. ఈ లక్ష్యాన్ని సాధించడంలో పూర్తి విశ్వాసం ఉందన్నారు. గత దశాబ్ద కాలంలో ప్రభుత్వం అనేక విధానాలను తీసుకొచ్చిందని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. మేక్ ఇన్ ఇండియా, స్వావలంబన భారత్ ప్రచారం, స్టార్టప్ ఇండియా, స్టాండ్ అప్ ఇండియా, డిజిటల్ ఇండియా ఇలా ప్రతి స్కీమ్ యువతను కేంద్రంగా చేసుకుని రూపొందించినట్లు వెల్లడించారు. అంతరిక్ష రంగంలో భారత్ తన విధానాలను మార్చుకుంది. భారతదేశం తన రక్షణ రంగంలో తయారీని ప్రోత్సహించింది. దీనిలో యువత ఎక్కువగా లాభపడింది. నేడు భారతదేశ యువత కొత్త విశ్వాసంతో నిండి ఉంది. ప్రతి రంగంలోనూ యువత విజయపతాకం రెపరెపలాడుతోంది. ప్రపంచంలో ఐదో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా మనం అవతరించామని ప్రధాని గుర్తు చేశారు. భారతదేశం ప్రపంచంలో మూడవ అతిపెద్ద స్టార్టప్ పర్యావరణ వ్యవస్థగా ఉంది. ఈ క్రమంలో ఒక యువకుడు తన సొంత స్టార్టప్‌ను ప్రారంభించాలని నిర్ణయించుకున్నప్పుడు, వారు పూర్తి పర్యావరణ వ్యవస్థను పొందుతారని పేర్కొన్నారు. ఈ క్రమంలో నేడు దేశంలోని వేలాది మంది యువత జీవితాలు కొత్త పుంతలు తొక్కుతున్నాయని పేర్కొన్నారు.

## మాకు ముసుగు సంస్థల అవసరమేలేదు

రంగంలోకి దిగితే అసలు అలాంటి సంస్థల అవసరమే లేదని.. ఒంటరిగానే పోరాడగలమని పేర్కొన్నారు. "ఇస్లామిక్ రిపబ్లిక్‌కు (ఇరాన్)కు ఎలాంటి ముసుగు సంస్థల అవసరం లేదు. హెజ్‌బొల్లాను విశ్వాసం, శక్తే ఇందులోకి తీసుకొచ్చింది. ఇక హమాస్, ఇస్లామిక్ జిహాద్ సంస్థలు వాటి బలమైన నమ్మకంతోనే పోరాడుతున్నాయి. అవి మా ముసుగు సంస్థలు వలే పనిచేయడం లేదు.చాలామంది ఈ ప్రాంతంలో మేము మా పరోక్ష పోరాట సంస్థలను కోల్పోయినట్లు చెబుతున్నారు. అది తప్పు. ఒకరోజు మేము చర్యలు తీసుకోవడం మొదలుపెడితే మాకు పరోక్ష సంస్థల అవసరం లేదు" అని ఖమేనీ వెల్లడించారు. ఈనెల మొద ట్లో సిరియాలోని రెబల్స్ మెరుపుదాడులు చేసి ఇరాన్‌కు సన్నిహితుడైన అధ్యక్షుడు బషర్‌అల్ అసద్ ప్రభుత్వాన్ని కూల్చేశారు. వీరు డమాస్కస్‌ను స్వాధీనం చేసుకొన్నారు. వీరితో నేరుగా అమెరికా చర్చలు జరుపుతోంది. హయాత్ తహరీర్ అల్-షామ్ (హెచ్‌టీఎస్) సహా ఇతర గ్రూపులతో తమ ప్రతినిధులు చర్చలు జరుపుతున్నట్లు ఇప్పటికే వాషింగ్టన్ ప్రకటించింది.

## బీఆర్ఎస్ పాలనలో అన్ని మతాలకు ప్రాధాన్యం

గొప్ప ప్రార్థనా మందిరంగా ప్రఖ్యాతి గాంచిందన్నారు. చర్చి నిర్మాణాన్ని ఇంగ్లాండ్‌కు చెందిన రెవరెండ్ చార్లెస్ వాకర్ ఫాస్నెట్ 1914లో ప్రారంభించారని, 1924 డిసెంబర్ 25న పూర్తయిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వారి మనువడు పాల్గొనడం ఆనందంగా ఉందన్నారు. 1914లో మెదక్ ప్రాంతంలో తీవ్ర కరువు ఉండేది. ప్రజలు ఆకలితో అలమటించేవారు. చార్లెస్ వాకర్ ఫాస్నెట్ కరువుతో అల్లాడుతన్న ప్రజలను చూసి చలించారు. ఉచితంగా కాకుండా ప్రజలకు పని చూపి, వారి ఆకలి తీర్చాలని సంకల్పించారు. అలా వారిచేత ఏసుక్రీస్తు మందిరం నిర్మిస్తూ, వారి ఆకలిని తీర్చారు. చారిత్రాకమైన ఈ చర్చి మెదక్ జిల్లాలో ఉండటం మనకే కాదు, యావత్ తెలంగాణ రాష్ట్రానికి ఎంతో గర్వకారణం. కేసీఆర్ ప్రభుత్వం పోయి, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి ఏడాది పూర్తయింది. క్రిస్టియన్ సోదరులు, సోదరీమణులకు కేసీఆర్ గారు ఏం చేశారు? ఎంత బాగా చూసుకున్నారో అందరికీ తెలుసు. క్రిస్మస్ పండుగను రాష్ట్ర పండుగగా అధికారికంగా ప్రకటించి, ఘనంగా నిర్వహించారు.

## షేక్ హసీనాను అప్పగించండి..

కోరుకుంటుందని, ఇదే విషయంపై భారత ప్రభుత్వానికి అధికారికంగా లేఖ రాశామని విదేశీ వ్యవహారాల సలహాదారుడు తౌహిద్ హుస్సేన్ పేర్కొన్నారు. మరోవైపు బంగ్లా హోంశాఖ కూడా హసీనాను రప్పించేందుకు చర్యలు చేపట్టింది. ఇందుకోసం అవసరమైన చర్యలు చేపట్టాలని విదేశాంగ శాఖకు లేఖ రాశామని, ఆ ప్రక్రియ కొనసాగుతోందని హోంశాఖ సలహాదారు జహంగీర్ ఆలమ్ వెల్లడించారు. వ్యక్తుల అప్పగింతకు సంబంధించి భారత్-బంగ్లాదేశ్ మధ్య ఒప్పందం ఉందని, దీని ప్రకారం హసీనాను స్వదేశానికి తిరిగి తీసుకురావచ్చని చెప్పారు. బంగ్లాదేశ్‌లో చోటుచేసుకున్న ఆందోళనకర పరిస్థితుల నేపథ్యంలో ఆగస్టు 5న దేశం వీడిన షేక్ హసీనా.. భారత్‌కు వచ్చి ఆశ్రయం పొందుతున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలో హసీనాతోపాటు ఆమె మంత్రివర్గంలో ఉన్న నేతలు, సలహాదారులు, సైనికాధికారులపై నేరారోపణలు నమోదయ్యాయి. ఈ క్రమంలో ఢాకా కేంద్రంగా ఉన్న ఇంటర్నేషనల్ క్రైమ్స్ ట్రిబ్యునల్ ఇప్పటికే అరెస్టు వారెంట్ జారీ చేసింది.

# సంధ్యా థియేటర్ ఘటన పోలీసుల వైఫల్యం

- అల్లు అర్జున్‌పై ప్రభుత్వం కక్షసాధింపు
- మీడియాతో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి



**హైదరాబాద్, డిసెంబర్23 (జనంసాక్షి) :** అల్లు అర్జున్ ఎపిసోడ్‌పై కేంద్రమంత్రి, బీజేపీ తెలంగాణ అధ్యక్షుడు కిషన్‌రెడ్డి మరోసారి స్పందించారు. బీజేపీ కేంద్ర కార్యాలయంలో సోమవారం కిషన్‌రెడ్డి మాట్లాడారు. ఈ ఘటనలో పోలీసుల వైఫల్యమే ఉందని అన్నారు. ప్రభుత్వం ఈ ఘటనను అనుకూలంగా మలుచుకొనే ప్రయత్నం చేస్తుందని ఆరోపించారు. ఈ సంఘటన జరగకుండా చూసుకోవడంలో పోలీసులు పకడ్బందీగా ఎందుకు వ్యవహరించలేదని కిషన్‌రెడ్డి ప్రశ్నించారు. రాజకీయాలకు సినిమాలకు ఏం సంబంధమని నిలదీశారు. ఇది రేవంత్ ప్రభుత్వ కక్ష సాధింపు చర్యగానే చూడాలని అన్నారు. సంధ్యా థియేటర్ వద్ద జరిగిన తొక్కిసలాటలో రేవతి అనే మహిళ మృతిచెందిన విషయం తెలిసిందే. అయితే ఈ ఘటనలో ఐకాన్ స్టార్ అల్లు అర్జున్‌ను చిక్కడపల్లి పోలీసులు అరెస్ట్ చేశారు. తెలంగాణ హైకోర్టు మధ్యంతర బెయిల్ ఇవ్వడంతో చర్లపల్లి సెంట్రల్ జైలు నుంచి బన్నిని విడుదల చేశారు. ఆ తర్వాత తెలంగాణ అసెంబ్లీలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఈ విషయంపై మాట్లాడారు. పదేళ్ల బీఆర్‌ఎస్, కాంగ్రెస్ ఏడాది పాలనలో తెలంగాణ రాష్ట్రం అభివృద్ధిలో సాధించింది ఏం లేదని అన్నారు. రెండు పార్టీలు ప్రజలను నమ్మించి మోసం చేశాయని విమర్శలు చేశారు. ఈ ఏడాదిలో బీజేపీ చాలా సవాళ్లను ఎదుర్కొందని అన్నారు. వచ్చే ఏడాదిలో ప్రజల మనోభిష్టం మేరకు పనిచేస్తామని తెలిపారు. తమ ముందు ఇంకా అనేక సవాళ్లు ఉన్నాయన్నారు. బీజేపీ , కాంగ్రెస్ పార్టీలు ఒక్కటే అని ఎవరు అనరని.. బీజేపీ సిద్ధాంతమే కాంగ్రెస్ పార్టీను ఓడించడమని తెలిపారు. కాంగ్రెస్‌కు తాము ఎప్పుడు వ్యతిరేకమేనని చెప్పారు. ప్రాంతీయ పార్టీలు లేకుండా చేస్తున్నామంటూ బీజేపీపై ఎవరు మాట్లాడిన తెలివి తక్కువ తనమే అవుతుందని కిషన్‌రెడ్డి విమర్శించారు.

## పీవీ నరసింహారావు తెలంగాణలో పుట్టడం మనకు గర్వకారణం : కేటీఆర్

**హైదరాబాద్, డిసెంబర్ 22 (జనంసాక్షి) :** ఆర్థికవేత్త, రాజనీతిజ్ఞుడు, బహుభాషా కోవిదుడు భారతరత్న, మాజీ ప్రధాని పీవీ నరసింహారావు వర్ధంతి సందర్భంగా బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఘనంగా నివాళులర్పించారు. ఆర్థిక సంస్కరణలతో భారతదేశ ముఖచిత్రాన్ని మార్చిన మాజీ ప్రధాని పీవీ నరసింహా రావు తెలంగాణలో పుట్టడం మనందరికి గర్వకారణమని చెప్పారు. గడ్డు కాలంలో దేశానికి ప్రధానిగా సేవలందించిన పీవీ.. ఆర్థిక సంక్షోభం నుంచి దేశాన్ని కాపాడారని, తన పాలనతో ఆధునిక భారతానికి బాటలు వేశారని తెలిపారు. రాష్ట్ర ఏర్పాటు తర్వాత.. తెలంగాణ ముద్దుబిడ్డ పీవీ నరసింహా రావు గారిని బీఆర్‌ఎస్ ప్రభుత్వం సముచితంగా గౌరవించిందని వెల్లడించారు. పీవీ నరసింహా రావు శత జయంతి ఉత్సవాలను కేసీఆర్ ప్రభుత్వం ఘనంగా నిర్వహించిందని గుర్తుచేశారు. నెక్లెస్ రోడ్‌కి పీవీ మార్గ్ అని పేరు పెట్టిందని, ఆయన విగ్రహాన్ని ఏర్పాటు చేసిందన్నారు. వెటర్నరీ యూనివర్సిటీకి పీవీ పేరు పెట్టిందని చెప్పారు. అంతే కాదు.. పీవీ నరసింహా రావుకి భారతరత్న ఇవ్వాలని తెలంగాణ ప్రభుత్వం తరఫున కేంద్ర ప్రభుత్వానికి తీర్మానం పంపించిందని తెలిపారు. వారి కూతురిని ఎమ్మెల్సీగా గౌరవించిందన్నారు. భారతరత్న పీవీ.. తెలంగాణ ఠీవి అని ఎక్స్ వేదిగా ట్వీట్ చేశారు.

# నాగరికతను భవితరాలకు అందించేవి పుస్తకాలు

- విద్యార్థులతో సాగిన బుక్‌ఫెయిర్ పుస్తక నడక
- పాల్గొని ప్రసంగించిన ప్రముఖులు, వక్తలు







**హైదరాబాద్, డిసెంబర్ 23 (జనంసాక్షి) :** హైదరాబాద్ బుక్‌ఫెయిర్ పుస్తక నడక స్కూల్ సాయంత్రం పిల్లలతో సాగింది. లోయర్ ట్యాంక్ బండ్ నుంచి బుక్ ఫెయిర్ ప్రాంగణం దాకా కొనసాగింది. సీనియర్ ఎడిటర్ శ్రీనివాస్ జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం బుక్ ఫెయిర్‌లో సభ నిర్వహించారు. ఈ సభలో సీనియర్ ఎడిటర్ అల్లం నారాయణ, వీక్షణం సంపాదకులు ఎన్ వేణుగోపాల్, అల్లం ఎమెస్కో విజయ కుమార్, ఐజీ రమేష్, కే శ్రీనివాస్ మాట్లాడారు. పుస్తకాలను చదవండి అని ప్రత్యేకంగా ఎందుకు నినాదం ఇస్తున్నామంటే.. మనందరం చదివే అలవాటు తగ్గిపోతుందని, పుస్తకాలకు చదివే వారు ఉండటం లేదని మనం ఆందోళన చెందుతున్నాం కాబట్టి. కానీ హైదరాబాద్ బుక్‌ఫెయిర్ వంటి కార్యక్రమాలతో ఆ ఆందోళన తగ్గుతుంది. ఈనాటి కాలంలో యువకులు కూడా సాధారణంగా సభలకు సమావేశాలకు, పుస్తకాలతో సంబంధం ఉన్న కార్యక్రమాలకు పెద్దలతో కలిసి వస్తున్నారు. పుస్తకాలు రాస్తున్నారు. మన జీవితంలో మొబైల్ ఫోన్ లాంటివి ఎక్కువ సమయం తీసుకుంటున్నాయి. ఈ మొబైల్ ఫోన్ల వల్ల మనం చదివే అలవాటును కోల్పోతున్నారు. కాబట్టి దాన్ని బ్యాలెన్స్ ఎట్లా చేసుకోవడం అవసరం. ఎలక్ట్రానిక్స్ వాడటాన్ని జ్ఞానం కోసం సీరియస్ గా ఉపయోగించడం బాలన్స్ అవుతుంది. అల్లం నారాయణ గారు మాట్లాడారు. అనేక రకాల ఆలోచనల , ఉద్వేగపరిచే కవిత్వాలను , రకరకాల దృక్పతాలను ఒకదగ్గర చేర్చే ఏకైక కూడలి పుస్తకం పుస్తకం. పుస్తకం మీకు ఒక ప్రపంచాన్ని చూయిస్తుంది. ప్రపంచాన్ని పరిచయం చేస్తుంది. మనం ఇప్పుడున్న సోషల్ మీడియా యుగంలో ఫోన్లు జీవితాలు ఆక్రమించిన యుగంలో కొంచెం కష్టంగా ఉండవచ్చు గాని అప్పటికి ఇప్పటికీ ఎప్పటికీ పుస్తకం మాత్రమే పుస్తకమే జ్ఞానాన్ని అందిస్తుందని అన్నారు.. ఐజి రమేష్ మాట్లాడుతూ.. నేను ఫోన్లు వాడటం తగ్గించి, పుస్తకాలు చదవడం ప్రారంభించాను. ఇటీవలే పనికి రాని వాట్సాప్ గ్రూపుల్లో నుంచి లెఫ్ట్ అయి, ఆ రోజూ మూడు పుస్తకాలు కొన్నాను. మొదటి రోజే పుస్తకం పూర్తి చేశాను. దాదాపు 23 ఏండ్ల తర్వాత ఇలా చదవడం ఎంతో అనుభూతిని ఇచ్చిందన్నారు. అనంతరం గ్రంథాలయ చైర్మన్ రియాజ్ మాట్లాడారు. లైబ్రరీల్లో పుస్తకాలు చదివే వారి సంఖ్య పెరుగుతోందన్నారు.. ఫిక్షన్, నాన్ ఫిక్షన్ చదివే వాళ్లు తగ్గుతుండొచ్చు కానీ, పోటీ పరీక్షల కోసంచదివే వారు ఎక్కువ ఉన్నారు. తెలంగాణలో లైబ్రరీలకు ఎంతో ప్రాధన్యం ఇస్తున్నాం. ప్రపంచంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణలో 24 గంటలు సుమారు డజన్?కు పైగా లైబ్రరీలను తెలిరిచి ఉంచుతున్నాం. పుస్తకాలు అంటే నాగరికతను భవిష్యత్తుకు అందించేది. అనంతరం ఎమెస్కో విజయ్ కుమార్ మాట్లాడారు. పుస్తకాలు చదవే అలవాటును పెంచేందుకు ప్రపంచ వ్యాప్తంగా పుస్తక మహోత్సవాలు ఎంతో ఉపయోగపడుతున్నాయన్నారు. పుస్తక పఠనంలో హైదరాబాద్ బుక్ ఫెయిర్ ప్రాధాన్యం గొప్పదని, 37 ఏండ్లుగా ఈ పుస్తక ప్రదర్శన ఎంతో ప్రతిష్టాత్మకతను సాధించుకుందని తెలిపారు. అనంతరం ఆనందాచారి మాట్లాడారు. అనంతరం అతిథులను బుక్ ఫెయిర్ సభ్యులు సత్కరించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు, యాకూబ్, సెక్రటరీ వాసు, వైస్ ప్రెసిడెంట్ బాల్‌రెడ్డి, శోభన్ బాబు, ట్రెజరరీ నారాయణ రెడ్డి, కృష్ణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పురంశెట్టి లావణ్యకు డాక్టరేట్




**మంచిర్యాల ప్రతినిధి, డిసెంబరు 23 (జనంసాక్షి) :** మంచిర్యాల జిల్లా చెన్నూర్ నియోజకవర్గంలోని గంగారం గ్రామానికి చెందిన పురంశెట్టి లావణ్య డాక్టరేట్ పొందారు. మూడున్నర సంవత్సరాలుగా సైంటిస్ట్ కావాలని ప్రయత్నం చేసినప్పటికీ మొదటి ప్రయత్నంలో స్వల్ప తేడాతో డాక్టరేట్ చేజారింది. రెండోసారి అగ్రికల్చర్ సైంటిస్ట్ బోర్డ్ ఎగ్జామినేషన్ ఢిల్లీ నుండి డాక్టరేట్ పట్టా పుచ్చుకుంది. ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయంలో బీటెక్ పూర్తి చేసి,ఆచార్య ఎన్.జి.రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం(బాపట్ల) లో ఎం టెక్ పూర్తి చేశారు. సెంట్రల్ ఇన్స్టిట్యూట్ అఫ్ అగ్రికల్చర్ ఇంజనీరింగ్ భోపాల్‌లో రీసెర్చ్ ముగించి ఇండియన్ ఇన్స్టిట్యూట్ అఫ్ అగ్రికల్చర్ రీసెర్చ్ ఇన్స్టిట్యూట్ లో మూడువ ర్యాంకు సాధించి సైంటిస్టుగా డాక్టరేట్ పట్టా పొందారు. విజయం పట్ల తల్లిదండ్రులు శంకరయ్య, విజయలక్ష్మి, అత్త మామలు కంకరయ్య,లక్ష్మి , భర్త వెంకటేష్ సంతోషం వ్యక్తం చేసారు.

## ప్రేమజంటను రప్పించి పెళ్లి చేస్తామని ఫోన్

- అర్ధరాత్రి వేళ యువకుడి దారుణ హత్య

**హైదరాబాద్, డిసెంబర్ 23 (జనంసాక్షి) :** పారిపోయిన ప్రేమజంటను ఇంటికి రప్పించి అనంతరం యువకుడిని గుర్తు తెలియని యువకులు కత్తులతో పొడిచ చంపారు. ఈ సంఘటన హైదరాబాద్‌లోని బోయిన్ పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఓల్డ్ బోయిన్‌పల్లి లోపి ఆలీ కాంప్లెక్స్‌లో మహమ్మద్ సమీర్(25) వెల్డింగ్ పనులు జీవనం సాగిస్తున్నారు. గత సంవత్సరం నాచారంలోని ఓ భవనానికి వెల్లింద్ పనుగులు చేయడానికి వెళ్లాడు. భవనం యజమాని కూతురుతో సమీర్ ప్రేమలో పడ్డాడు. గతంలో ఇద్దరు కలిసి అస్సాంకు పారిపోయి ప్రేమ వివాహం చేసుకున్నారు. ఇద్దరికి ప్రేమ పెళ్లి చేస్తామని యువతి కుటుంబ సభ్యులు చెప్పడంతో హైదరాబాద్‌కు వచ్చారు. అమ్మాయిని తీసుకెళ్లి మరో వ్యక్తితో నిశ్చితార్థం చేయడంతో సమీర్ అడ్డుపడినట్లు సమాచారం. డిసెంబర్ 21న అర్ధరాత్రి సమీర్ ఇంటి బయట కూర్చున్నాడు. కొందరు దుండగులు బైక్‌లపై వచ్చి కత్తులతో సమీర్‌పై దాడి చేయడంతో తీవ్రంగా గాయపడ్డాడు. స్థానికులు అడ్డుకోవడానికి ప్రయత్నించిడంతో వారిపై కూడా దాడి చేశారు. స్థానికుల సమాచారం మేరకు పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. యువతి కుటుంబ సభ్యులు పరారీలో ఉండడంతో వారిపై పోలీసులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకొని పోలీసులు ప్రశ్నిస్తున్నారు.

## నరేందర్ రెడ్డికి హైకోర్టులో ఊరట



**హైదరాబాద్, డిసెంబర్ 22 (జనంసాక్షి) :** బీఆర్‌ఎస్ నేత, కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డికి హైకోర్టులో ఊరట లభించింది. బోంరాస్‌పేట పోలీస్ స్టేషన్‌లో నమోదైన ఓ కేసులో రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం ఆయనకు ముందస్తు బెయిల్ మంజూరు చేసింది. లగచర్ల దాడి ఘటనలో అరెస్టయిన నరేందర్ రెడ్డి ఇప్పటికే బెయిల్‌పై బయటికి వచ్చారు. అయితే లగచర్ల దాడి ఘటన కంటే ముందే ఆయనపై బోంరాస్ పేట పోలీసులు మరో కేసు నమోదు చేశారు. ఈ కేసులో తనకు ముందస్తు బెయిల్ ఇవ్వాలంటూ నరేందర్ రెడ్డి హైకోర్టును ఆశ్రయించారు. సోమవారం ఉదయం విచారణ చేపట్టిన ధర్మాసనం ఆయనకు ముందస్తు బెయిల్ మంజూరు చేసింది. విచారణకు సహకరించాలని, రూ.25 వేల సొంత పూచికత్తు సమర్పించాలని ఆదేశాలు జారీ చేసింది. ప్రతి సోమవారం పోలీస్ స్టేషన్‌లో హాజరుకావాలని ఆదేశించింది.

# జీతభత్యాలు రాక ఆర్థికంగా నలిగిపోతున్న 1962 సిబ్బంది!

- రోజురోజుకు కుటుంబ పోషణ భారం
- అరకొర జీతమే సమయానికి రావు అంటున్న సిబ్బంది
- మూగజీవాల సేవల్లో ప్రథమం జీతాల్లో అధమం




**మానవపాడు,డిసెంబర్ 23 (జనంసాక్షి) :** జోగులాంబ గద్వాల జిల్లా, అలంపూర్ నియోజకవర్గ పరిధిలోని జీతభత్యాలు రాక ఆర్థికంగా నలిగిపోతున్నామని 1962 సిబ్బంది, తమ సమస్యలను విన్నవించుకున్నారు. 1962 సంచార పశువైద్య శాఖ వారు మూగజీవాల బాధను అర్థం చేసుకొని చికిత్స చేసే సేవకులు, మూగజీవాలకు ఏ చిన్న ఆపద వచ్చిన ఒక్క ఫోన్ కాల్ తో క్షేత్రస్థాయికి వచ్చి చికిత్స అందించే నిపుణులు అలాంటి సిబ్బందికి సమయానికి జీతాలు రాక ఆర్థిక భారంతో కొట్టుమిట్టాడుతున్నారు. 2017 వ సంవత్సరం నుండి తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మంగా ప్రవేశపెట్టిన 1962 పశు సంచార వాహన సేవలను రాష్ట్రంలోని ప్రతి నియోజక వర్గంలో ఏర్పాటు చేసిన100 వాహనాలు క్షేత్రస్థాయిలో మూగజీవాలకు సేవలు అందిస్తూ పాడి రైతు ప్రజల నుండి ప్రశంసలు అందుకున్నారు. ఈ ప్రశంసలు సేవల వరకే పరిమితమయ్యాయే తప్పా వారి కష్టాలను తీర్చలేకపోయాయి వారు అంటున్నారు. వివరాల్లోకి వెళితే తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ పథకం ద్వారా 100 వాహనాల్లో పనిచేస్తున్న పశు వైద్యాధికారి, పారావెట్ పైలెట్, హెల్పర్ లకు ఈఎంఆర్ అనే సంస్థ నడిపిస్తున్నా సకాలంలో ప్రభుత్వం నుండి నిధులు మంజూరు అయితే తప్ప సిబ్బందికి జీతాలు ఇవ్వలేని పరిస్థితి నెలకొంది అని తెలుస్తోంది. గత కొన్ని నెలలుగా ప్రభుత్వం నిధులు మంజూరు చేయకపోవడంతో ఉద్యోగుల కుటుంబ పోషణ భారమైందని ఉద్యోగులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈఎమ్ఐర్ అనే సంస్థ సిబ్బందికి నిధులు సర్దుబాటు చేసినా ప్రభుత్వం నుండి నిధులు విడుదల కాకపోవడంతో బకాయి పడ్డ జీతాలు ఇవ్వలేని పరిస్థితి నెలకొంది. 1962 వాహనాల్లో మందులు కూడా నిండుకోవడంతో క్షేత్రస్థాయిలో మూగజీవాలకు వైద్యం అందించలేని అభివా పరిస్థితి వచ్చిందని సిబ్బంది వాపోతున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి క్షేత్రస్థాయిలో పనిచేసే 1962 సిబ్బందికి వేతనాలకు నిధులు విడుదల చేయాలని, పథకం ప్రవేశపెట్టిన నాటి నుండి ఉద్యోగుల జీతాల పెరుగుదల లేదని జీతాలను పెంచి ఉద్యోగులను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. 1962 ఉద్యోగి గత కొన్ని నెలలుగా ప్రభుత్వం నుండి నిధులు విడుదల చేయకపోవడంతో వేతనాలు రావడం లేదని దీనితో పనిచేస్తూ ఆర్థికంగా ఉద్యోగులు చితికిపోతున్నామని అన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా ఉద్యోగుల వేతనాలను పెంచి సకాలంలో నిధులు విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నామని వారు సోమవారం తెలిపారు.

### అమెరికాలో అనుమానాస్పదస్థితిలో

# విద్యార్థి మృతి



**హైదరాబాద్, డిసెంబర్ 22 (జనంసాక్షి) :** అమెరికాలో ఉన్నత చదువులు, ఉద్యోగావకాశాల కోసం యూఎస్ వెళ్లిన పలువురు విద్యార్థులు అక్కడ జరిగిన ప్రమాదాల్లో మరణిస్తున్నారు. తాజాగా తెలంగాణ రాష్ట్రానికి చెందిన ఓ విద్యార్థి అనుమానాస్పద స్థితిలో మృతి చెందాడు. హన్మకొండ జిల్లా కమలాపూర్ మండలం మాదన్నపేటకు చెందిన బండి వంశీ (25) గతేడాది జులైలో ఉన్నత చదువుల కోసం అమెరికా వెళ్లాడు. అక్కడ మిన్నెసోటాలో పార్ట్‌టైం జాబ్ చేస్తూ.. ఎంఎస్ చదువుతున్నాడు. అతడు ఆదివారం తాను ఉంటున్న అపార్ట్‌మెంట్‌లోని గ్రౌండ్ ఫ్లోర్‌లో ఉన్న కారులో శవమై కనిపించాడు. అదే అపార్ట్‌మెంట్‌లో ఉంటున్న హన్మకొండ జిల్లాకు చెందిన యువకులు ఆదివారం ఉదయం వంశీ మృతదేహాన్ని గుర్తించి కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. వంశీ మృతితో మాదన్నపేట గ్రామంలో విషాద ఛాయలు అలముకున్నాయి. కుమారుడి మృతితో తల్లిదండ్రులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు.

## ఏసుక్రీస్తు బోధనలు సర్వమానవాళికి మార్గదర్శకం

- రాష్ట్ర అటవీ పర్యావరణ దేవదాయ శాఖ మంత్రి కొండా సురేఖ



**వరంగల్, డిసెంబర్ 23 (జనంసాక్షి) :** ఏసుక్రీస్తు బోధనలు సర్వమానవాళికి మార్గదర్శకమని రాష్ట్ర అటవీ పర్యావరణ దేవదాయ శాఖ మాత్యులు కొండా సురేఖ అన్నారు. సోమవారం జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో వరంగల్ ఓ సీటీలోని మంత్రి క్యాంప్ కార్యాలయం ఆవరణలో నిర్వహించిన క్రిస్మస్ వేడుకలకు మంత్రి ముఖ్య అతిథిగా హాజరై నగర మేయర్ గుండు సుధారాణి, వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా, పాస్టర్లలతో కలిసి క్రిస్మస్ వేడుకల కేక్ కట్ చేసి, నియోజకవర్గంలోని వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని పాస్టర్ లందరికీ మంత్రి తన సొంత ఖర్చుతో దుస్తులను పంపిణీ చేసి అనంతరం ఏర్పాటు చేసిన ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు.

## న్యూ ఇయర్ వేడుకలు ప్రశాంతంగా జరపాలి

- హద్దు మీరితే కఠిన చర్యలు తప్పవు
- రాచకొండ పోలీస్ కమిషనర్ సుధీర్ బాబు

**హైదరాబాద్, డిసెంబర్23 (జనంసాక్షి) :** న్యూ ఇయర్ వేడుకలను ప్రశాంతంగా జరుపుకోవాలని రాచకొండ పోలీస్ కమిషనర్ సుధీర్ బాబు కీలక సూచనలు చేశారు. సోమవారం మీడియాతో మాట్లాడిన ఆయన, న్యూ ఇయర్ వేడుకలను సంతోషంగా, ప్రశాంతంగా జరుపుకోవాలని ప్రజలకు సూచించారు. నిబంధనలు కచ్చితంగా పాటిస్తూ వేడుకలు నిర్వహించాలని, ఉల్లంఘనలకు దిగితే కఠిన చర్యలు తీసుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ ఏడాది రాచకొండ పోలీస్ శాఖ 253 డ్రగ్స్ కేసులు నమోదు చేసిందని, 521 నిందితులను అరెస్ట్ చేయడం ద్వారా రూ. 88 కోట్ల విలువైన మాదక ద్రవ్యాలను సీజ్ చేసినట్లు సుధీర్ బాబు వెల్లడించారు. ఇంకా, 30 మందికి జీవిత ఖైదు విధించడం ద్వారా మాదక ద్రవ్యాల అక్రమ చలామణి నిరోధానికి కట్టుదిట్టమైన చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. ఇంకా, లోక్ అదాలత్ ద్వారా 11 వేలకుపైగా కేసులను పరిష్కరించినట్లు పేర్కొంటూ, ప్రజల భద్రత కోసం పోలీసులు కృషి చేస్తుండటాన్ని ఆయన వివరించారు. అంతేకాకుండా.. మోహన్ బాబు ఘటనపై స్పందిస్తూ.. మోహన్ బాబు కేసులో దర్యాప్తు పారదర్శకంగా జరుగుతుం దన్నారు. ఎవరికీ ఎలాంటి అనుమానాలు అవసరం లేదని, మోహన్ బాబు వాళ్ళు టైం అడిగారు ఆ టైం తరువాత అవసరమైన చర్యలు చేపడతామన్నారు సీపీ సుధీర్ బాబు. అవసరమైతే మోహన్ బాబుకు మరోసారి నోటీసులు జారీ చేస్తామని, బౌన్సర్లు ఇష్టానుసారంగా వ్యవహరిస్తే ఊరుకునేది లేదన్నారు. బౌన్సర్లకు ప్రత్యేక గైడైన్సును రూపొంది స్తామని, బౌన్సర్లు తోపులాటలు చేసి భయంకరమైన వాతావరణం క్రియేట్ చేస్తే ఊరుకోమని హెచ్చరించారు. విజిబుల్ పోలీసింగ్, క్విక్ రెస్పాన్స్, టెక్నాలజీని ఉపయోగించి క్రైమ్ రేటు తగ్గించామని రాచకొండ సీపీ సుధీర్‌బాబు తెలిపారు. 2024లో మొత్తం 33,084 కేసులు నమోదయ్యాయని చెప్పారు. కమిషనరేట్ పరిధి నేర వార్షిక నివేదికను ఆయన విడుదల చేశారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడారు. 'ఈ ఏడాది నమోదైన 33,084 కేసుల్లో 25,143 కేసులు పరిష్కరించాం. 3 షిఫ్టుల్లో పెట్రోలింగ్ ఏర్పాటు చేశాం. సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థంగా వినియోగించాం. ఈ ఏడాది రాష్ట్రంలో అత్యధిక కేసులను పరిష్కరించిన కమిష నరేట్‌గా రాచకొండ నిలిచింది. మా పరిధిలో నమోదైన కేసుల్లో 30 మందికి జీవిత ఖైదు శిక్ష పడింది. అందులోనూ అగ్రస్థానంలో నిలిచాం. సంచలనం సృష్టించిన మోటకొండూరు పీఎస్ పరిధిలో 14 మంది నిందితులకు జీవిత ఖైదు పడింది.

# అల్లుఅర్జున్ ఇంటి దాడిలో కేసులో నిందితులకు బెయిల్ మంజూరు

**హైదరాబాద్, డిసెంబర్ 22 (జనంసాక్షి) :** స్టార్ హీరో అల్లు అర్జున్ ఇంటిపై దాడి కేసులో నిందితులకు కోర్టు బెయిల్ విధించింది. శాసనసభలో సీఎం రేవంత్‌రెడ్డి అల్లు అర్జున్‌పై విమర్శలు చేయడం, తన వ్యక్తిత్వంపై దుష్ప్రచారం జరుగుతున్నదని అల్లు అర్జున్ ఆవేదన వ్యక్తం చేసిన నేపథ్యంలో ఆదివారం మరోసారి ఉద్రిక్తత పరిస్థితి తలెత్తిన విషయం తెలిసిందే. జూబ్లీహిల్స్‌లోని అల్లు అర్జున్ ఇంటిపై 10 మంది యువకులు దాడి చేశారు. గేట్లను తోసుకుంటూ ఇంట్లోకి వెళ్లేందుకు యత్నించారు. అడ్డుకున్న సిబ్బందిని చితకబాదారు. ఆవరణలోని పూలకుండీలను ధ్వంసం చేశారు. అల్లు అర్జున్ ఖబర్దార్ అంటూ నినాదాలు చేశారు. అల్లు అర్జున్ సిబ్బంది ఇచ్చిన సమాచారంతో పోలీసులు అక్కడికి వచ్చి యువకులను అరెస్ట్ చేశారు. అల్లు అరవింద్ మేనేజర్ కాంతారావు ఫిర్యాదు మేరకు కేసు బీఎన్ఎస్ 331(5), 190, 191(2), 324(2), 292, 126(2), 131 సెక్షన్ల కింద కేసులు నమోదు చేసి అరెస్టు చేశారు. ఓయూ జేఏసీ నేతలుగా చెప్పుకున్న వారిని చౌటుప్పల్‌కు చెందిన నాగరాజ్, యాదాద్రి భువనగిరి జిల్లాకు చెందిన నగేశ్, కొడంగల్ నియోజకవర్గానికి చెందిన రెడ్డి శ్రీనివాస్, మోహన్, చర్లపల్లికి చెందిన ప్రేమ్‌కుమార్, షాద్‌నగర్‌కు చెందిన ప్రకాశ్‌గా గుర్తించారు. కాగా, సోమవారం ఉదయం జూబ్లీహిల్స్ పోలీసులు నిందులను వనస్థలిపురంలోని జడ్జి నివాసంలో హాజరుపరిచారు. దీంతో వారికి షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేశారు. రూ.10 వేల చొప్పున ఒక్కొక్కరు రెండు పూచీకత్తులు సమర్పించాలని ఆదేశించారు.

**ఓయూ జేఏసీ నేతలు కాదు..**

దాడికి పాల్పడిన వారు ఓయూ జేఏసీ పేరుతో ప్లకార్డులు ప్రదర్శించారు. కానీ వాళ్లు ఓయూ జేఏసీ నేతలు కాదని పోలీసులు స్పష్టంచేశారు. దాడిలో కీలకపాత్ర పోషించిన రెడ్డి శ్రీనివాస్ కొడంగల్ నియోజకవర్గానికి చెందిన యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా గుర్తించారు. 2019లో కాంగ్రెస్ నుంచి జడ్పీటీసీగా కూడా పోటీ చేశాడని, అతడు సీఎం రేవంత్‌రెడ్డి సోదరుడు తిరుపతిరెడ్డికి అత్యంత సన్నిహితంగా వ్యవహరిస్తుంటాడని తెలుస్తున్నది. మిగిలిన యువకులు కూడా కాంగ్రెస్‌లో క్రియాశీలకంగా పని చేస్తున్నారని సమాచారం. మరోవైపు దాడిలో పాల్గొన్న రెడ్డి శ్రీనివాస్ వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నది. మళ్లీ 1500మందితో వచ్చి దాడి చేస్తామని ఆ వీడియోలో హెచ్చరించాడు.

జనంసాక్షి www.janamsakshi.org
మంగళవారం
24 డిసెంబర్ 2024

# మతం పేరిట బాలుడి మీద విద్వేషం

**దేశంలో, మరీ ముఖ్యంగా బీజేపీ పాలిత రాష్ట్రాల్లో విద్వేషం విషం నింపేస్తున్నది. చిన్న చిన్న ముక్కు పచ్చలారని, కనీసం కులం, మతం అంటే ఏమిటో కూడ తెలియని పిల్లల పాలిట శాపం గా పరిస్థితులు మారి పోయాయి.మతం పేరుతో ఏడేళ్ల బాలుడిపై విద్వేష వ్యాఖ్యలు చేసిన విధానం ఒకటి ఉత్తర్ ప్రదేశ్ లో వెలుగు చూసింది.ఆ చిన్నారి ఏం పాపం చేసినాడు అని ఇంత జులుం! ఎందుకోసం ఇదంతా? అసలు జరిగింది ఏమంటే!- ఒక చిన్నారి బాలుడు తన టిఫిన్ బాక్సులో ఆహారం ఫ్రెండ్స్‌కి పెడితే మతం మార్పిడి చేస్తున్నాడంటూ దండించిన సంఘటన ఇది.**

**ఇదేమి పద్దతి అంటే.. :** ఇదేమి పద్దతి అని బాలుడి తల్లి ప్రశ్నిస్తే.. 'ఇలాంటి వారే రేపు గుళ్లపై రాళ్లు విసురు తారు. వాడితో పాటు మిగతా మీ ఇద్దరి బిడ్డలని కూడా ఇక్కడి నుండి తీసుకుపోండి. స్కూలు రికార్డుల నుండి వాళ్ల పేర్లు తొలగించేశాం' అని స్కూలు వాళ్ళు అంటారు. ఉత్తం ప్రదేశ్‌లోనిది ఈ సంఘటన!. బిడ్డలపై ఇంతటి అమానుషం చేస్తుంటే ఆ తల్లి ఊరుకోలేదు. కోర్టుకెళ్లింది. నాలుగు నెలలు పోరాటం చేసింది. ఎన్నో అవమానాలు, బెదిరింపులు వచ్చాయి. అయినా వెనుదిరగలేదు. 'న్యాయం కావాల్సిందే' అని గట్టిగా నినదించింది,పోరాడింది. ఇటీవల డిసెంబరు 17న అలహాబాద్ హైకోర్టు ఆ పిల్లలకు అనుకూలంగా, ఆ తల్లికి అనుకూలంగా తీర్పు చెప్పింది. మతం ముసుగులో విద్వేషమూకల దాష్టీకాలకి అమాయకులు, మహిళలు బలౌతున్నా రని ఇప్పటివరకు అనుకున్నాం. ఇప్పుడు పిల్లలు కూడా ఆ జాబితాలో చేరిపోయారు.

**అసలు ఏం జరిగింది అంటే.. :** ఇరవై నాలుగేళ్ల సబ్రా, ఉత్తరప్రదేశ్ అమ్రోహా నివాసి. ముగ్గురు పిల్లలు. ఏడేళ్ల రిహాన్ చిన్నవాడు. అమ్రోహాలోని హిల్టన్ కాన్వెంట్ సూల్లో పిల్లలు చదువుతున్నారు. ఆ రోజు ఏం జరిగింది, ఆ తరువాత ఏయే పరిణామాలు జరిగాయో ఆమె మాటల్లోనే తెలుసుకుందాం. ఇదే ఏడాది సెప్టెంబరు 2న స్కూలు నుండి తల్లికి ఫోను వచ్చింది. 'మీరు వెంటనే వచ్చి మీ రిహాన్ ఖాన్‌ని తీసుకెళ్లండి' అని చెప్పారు.అమ్మ మాటల్లో.. నాకు చాలా కంగారు వేసింది. గాబరాగా స్కూలుకి వెళ్లాను. అప్పుడు నా రిహాన్ బిక్కుబిక్కు మంటూ స్కూలు కంప్యూటర్ రూమ్‌లో ఉన్నాడు. 'ఉదయం నుండి క్లాసులకు వెళ్లలేదని, ఇక్కడే ఉన్నాన'ని చెప్పాడు. అంటే ఐదు గంటలు వాడు అలా ఉండిపోయాడు. ఇంకా క్లాసు టీచర్ వాడ్ని కొట్టారని కూడా ఏడుస్తూ చెప్పాడు. ప్రిన్సిపాల్ తో మాట్లాడమని టీచర్లు చెప్పారు. ఆ సమయంలో అతను లేకపోవడంతో మరుసటి రోజు నేను స్కూలుకి వెళ్లాను' అని సబ్రా ఆరోజు సంఘటన గురించి చెప్పారు.



**నాన్‌వెజ్‌కు మతం లింకు :** సెప్టెంబరు 3న రిహాన్ తల్లి సబ్రా ప్రిన్సిపాల్ అవినీష్ కుమార్ శర్మని కలిసింది. అతడు చెప్పిన కారణం విని ఆమె గుండెలు పగిలాయి. విస్తుపోయింది 'నీ కొడుకు స్కూలుకి నాన్ వెజ్ టిఫిన్ తీసుకొచ్చాడు. అందుకే స్కూలు నుండి పంపేశాం. వాడే కాదు.. వాడి అన్నలు కూడా ఈ స్కూల్లో చదవడానికి వీల్లేదు. వీడు ఇక్కడే ఉంటే మిగతా పిల్లలని ఇస్లాంలోకి రమ్మని చెబుతాడు. రేపు ఇలాంటి వాళ్లే గుళ్లపై రాళ్లు విసురుతారు' అని గట్టిగా అరుస్తూ చెప్పాడు. ఈ మొత్తం విషయాన్ని సబ్రా వీడియో రూపంలో రికార్డు చేసింది. ఆ సమయంలో చిన్నారి రిహాన్ అక్కడే బిక్కుబిక్కు మంటూ నిలబడి ఉన్నాడు. ప్రిన్సిపాల్, తల్లి వాదోప వాదాలను వింటున్నవాడు అదేపనిగా ఏడుస్తున్నాడు. సెప్టెంబరు 4న సబ్రా పోలీసుస్టేషనులో ఫిర్యాదు చేసింది. 'వాళ్లసలు అమె ఫిర్యాదు తీసుకోలేదు. ఎఫ్ఐఆర్ నమోదు చేయలేదు. ఆ తరువాత సెప్టెంబరు 6న జిల్లా విద్యాశాఖకి లేఖ రాశాను అంది సబ్రా అక్కడా నాకు న్యాయం జరగలేదు అని చెప్పింది.సెప్టెంబరు 10 రాత్రి 7:30కి సబ్రా ను పోలీస్ స్టేషనుకి పిలిపించారు. 10 గంటల వరకు అక్కడే ఉంచారు. ఆ సమయంలో ఎస్పి తనతో చాలా అనుచితంగా ప్రవర్తించాడని పేర్కొన్నది.ప్రిన్సిపాల్ విషయంలో రాజీ పడక పోతే మా ఇంటిని బుల్డోజరుతో కూల్చేస్తామని బెదిరించారని తెలిపింది.నాకేమీ అర్థం కాలేదు. నేను, నా పిల్లలు బాధితులం. కానీ మమ్మల్ని దోషులని చేసి మాట్లాడు తున్నారు. అందుకే ఈసారి నా బిడ్డల కోసం కోర్టు మెట్లు ఎక్కాను. సెప్టెంబరు 26న పిటిషన్ వేశాను' అని సబ్రా తనకు జరిగిన అవమానాలు, తదనంతర పరిణామాల గురించి చెప్పింది. అయితే ఈమధ్యలో సబ్రా తీసుకున్న వీడియో సోషల్‌మీడియాలో వైరల్ అయ్యి, అధికారులు రంగంలోకి దిగారు.

ప్రిన్సిపాల్ రూంలో జరిగిన ఉదంతం జిల్లా మెజిస్ట్రేట్ దృష్టికి వచ్చింది. విచారణ చేయమని కమిటీని నియమించారు. ముగ్గురు అధికారులు గల ఈ కమిటీ ద్వారా సబ్రాకి న్యాయం జరగలేదు. సెప్టెంబరు 9న వాళ్లు సమర్పించిన నివేదికలో ప్రిన్సిపాల్‌కి క్లీన్‌చిట్ ఇచ్చారు. మీడియా రిపోర్ట్‌ని బట్టి ఆ వీడియో ఉద్దేశపూర్వకంగా ప్రిన్సిపాల్‌ని ఇరికించాలని చేసిందని చెప్పారు. సబ్రా ముగ్గురు పిల్లలు ఏప్రిల్ నుండి ఫీజులు చెల్లించలేదని, ఫీజులు ఎగ్గొట్టాలని సబ్రా ఇదంతా చేసిందని ఆరోపించారు. అయితే ప్రిన్సిపాల్ అభ్యంతరకర వ్యాఖ్యలు చేశారని చెబుతూ కంటితుడుపు చర్యలుగా అతనికి నోటీసులు జారీచేశారు. ఈ నివేదికను సబ్రా తీవ్రంగా వ్యతిరేకించింది. 'ఇదంతా అబద్ధం. ఫీజులు కట్టలేదనడానికి నా దగ్గర స్కూలు వాళ్లు పంపించిన ఒక్క నోటీసు కూడా లేదు. ఇన్ని రోజులు కట్టకుండా ఉంటే అదెలా సాధ్యం?' అని ప్రశ్నిస్తోంది.

'ఫీజులు చెల్లించనందుకు, పిల్లలను స్కూలు నుండి పంపించకుండా ఉండేందుకు, పాఠశాలపై ఒత్తిడి తెచ్చేందుకు సబ్రా ఆ వీడియో తీసింద'ని అధికారులు నిర్ధారించినట్లు పేరు చెప్పడానికి ఇష్టపడని ఓ అధికారి ఆ తరువాత చెప్పారు. ఇలాంటి పరిస్థితుల్లో పిల్లలను స్కూలుకి పంపిస్తారా అని సబ్రాని అడిగితే, 'ఆ రోజు ప్రిన్సి పాల్ అన్న మాటలు నాకు ఇప్పటికీ గుర్తే. అతను నా పిల్లలపై చాలా ద్వేషం పెంచుకున్నారు. అలాంటి చోటుకి నా పిల్లలను ఎలా పంపుతాను. ముగ్గురు పిల్లలూ స్కూలుకి వెళ్లడానికి చాలా భయపడు తున్నారు. రిహాన్ అయితే స్కూలంటే చాలు ఏడుస్తున్నాడు. వాడు చదువులో చాలా చురుకుగా ఉంటాడు. అలాంటిది వాడు ఇప్పుడు స్కూలుకే వెళ్లనని మారాం చేస్తున్నాడు' అని సబ్రా చాలా దిగులుగా చెబుతోంది.

**కోర్టు ఏం తీర్పు ఇచ్చిందంటే..**

సబ్రా ఇచ్చిన పిటిషన్‌లో తన పిల్లలు వేరే స్కూల్లో చేరేందుకు అనుమతి ఇవ్వాలని కోరింది. అలాగే ఉత్తరప్రదేశ్ ప్రభుత్వాన్ని, అమ్రోహ జిల్లా విద్యాశాఖని ప్రిన్సిపాల్‌కి వ్యతిరేకంగా చర్యలు తీసుకోమని ఆదేశించింది. పోలీస్ స్టేషనులో ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని కూడా పేర్కొన్నది. పిల్లలు కోల్పోయిన విద్యాసంవత్సరానికి గాను రాష్ట్ర ప్రభుత్వం నుండి పరిహారం అందించాలని కోరింది. డిసెంబరు 4న కోర్టు విచారణ చేపట్టింది. అయితే సబ్రా పిటిషన్‌ని రాష్ట్ర ప్రభుత్వ అదనపు అడ్వకేట్ జనరల్ వ్యతిరేకించారు. శర్మపై కమిటీ ఇచ్చిన నివేదిక ఆధారంగా తీర్పు చెప్పమని వాదించారు. ఇరుపక్షాల వాదనలు విన్న కోర్టు డిసెంబరు 17న తీర్పు వెలువరించింది. జిల్లా మెజిస్ట్రేట్‌కి కచ్చితమైన ఆదేశాలు జారీచేసింది. ముగ్గురు పిల్లలకి రెండు వారాల్లో కొత్త స్కూల్లో అడ్మిషన్లు ఇవ్వాలని చెప్పింది. మెజిస్ట్రేట్ ఆర్డర్‌కి అనుగుణంగా అఫిడవిట్‌ని దాఖలు చేయకపోతే జనవరి 6న వ్యక్తిగతంగా అతను విచారణకు హాజరుకావాలని ఆంక్షలు విధించింది.

'విద్య.. పిల్లల ప్రాథమిక హక్కు. ఆహారం పేరు చెప్పి, పిల్లలను విద్యకు దూరం చేయడం క్షమించరాని నేరమ'ని కూడా కోర్టు స్పష్టం చేసింది. ఈ తీర్పు బిడ్డల కోసం పరితపించిన ఆ తల్లిలో కొండంత ఆశని రేకెత్తించింది. 'రాజ్యాంగం హామీ ఇచ్చిన మన ప్రాథమిక హక్కులను పరిరక్షించేందుకు కోర్టులు ఉన్నాయి. అది రుజువు చేసేలా ఈ ఉత్తర్వులు సాక్ష్యంగా నిలుస్తాయ'ని సబ్రా తరపు న్యాయవాది ఆనందం వ్యక్తం చేశారు. మతం పేరుతో విద్వేష మూకలు సృష్టిస్తున్న అలజడిలో సబ్రా లాంటి ఎన్నో కుటుంబాలు చాలా చోట్ల మతోన్మాదుల వ్యవహారం వల్ల ఆందోళన పడుతున్నారు. సబ్రా పోరాటానికి వందనం. అమె ధైర్యంకు సలాం. సబ్రా పోరాటం ఒక స్ఫూర్తి కావాలి.



ఎండి.మునీర్
సీనియర్ జర్నలిస్ట్,
విశ్లేషకులు
9951865223

## ఆమెవరు..? నా ప్రేమ దీపం

ఆమె ఎవరు..?
ఆమె నా ఊహల ఊర్వశి...
కాటుక కళ్ళతో
కలల పాఠాలు నేర్పిన
నా కలల రాణి...

ఆమె ఎవరు..?
ప్రేమ త్యాగం పట్టాలపై
ప్రయాణించే నా ప్రేమ రైలు...

ఆమె ఎవరు..?
ఆమె నా పెదవుల మీద
ప్రేమ సంతకం చేసిన
నా ప్రియురాలు...
ఆమె నాకొక తీపి జ్ఞాపకం...
ఆమె నా ఊపిరి పరిమళం...

మొన్న... ఇష్టపడి ఇద్దరం అల్లిబిల్లిగా
కలల పందిరి అల్లుకున్నాం..!
అందమైన చందమామతో ఆడుకున్నాం..!
చిమ్మ చీకటి సాక్షిగా చిలిపి
చేష్టలకు శ్రీకారం చుట్టాం..!
నవ్వే నక్షత్రాల మీద నడిచాం..!

నిన్న...రాత్రి
ఆమె"ప్రేమగీతం" పాడితే
స్వర్గం నాకు స్వాగతం పలికింది
నిన్న...పగలు
ఆమె"సుప్రభాతం" ఆలపిస్తే
సూర్యుడు నాకు చుట్టమయ్యాడు

నేడు...నా బ్రతుకు
చెట్టుకు పెనువేసుకున్న
మమతల లత ఆమె
నేడు... నా సంసార వీణపై
పలికిన శివరంజని రాగం ఆమె
నేడు ఆమె నా ఇంటికి వెలుగు..!
నా కంటికిదీపం...నా ఇష్టదేవత..!!
ఆమె ఒక త్యాగమయి..!
ఆమె ఒక అనురాగమయి..!

నేడు...మేమిద్దరం విలువల
మల్లెతోటలో వికసించిన పుష్పాలం...
దారి తప్పక దైవం
చూపిన దారిలో ఆనందంగా...
పయనిస్తున్న...ఆదర్శ దంపతులం...

పోలయ్య కవి కూకట్లపల్లి
అత్తాపూర్, హైదరాబాద్

## గాడి తప్పుతున్న యువత
# సామాజిక మాధ్యమాల ప్రభావం

ఆధునిక శాస్త్ర సాంకేతిక వ్యవస్థ సామాజిక మాధ్యమాలు రూపకల్పనకు దారితీసింది. నేడు ప్రపంచ వ్యాప్తంగా ప్రతి చిన్నోని చేతిలో చరవాణి అయితే దీనితో గాడి తప్పుతున్న యువత . సెల్ఫోన్ టీవీల అస్లీలత, ఆన్లైన్ గేమ్లు మార్కులు ర్యాంకుల ఒత్తిడి, యాంత్రిక జీవితాల వలన నేరమయ జీవితానికి పిల్లలు అలవాటు పడుతున్నారు. పాఠశాలలు, కుటుంబాలు, తల్లిదండ్రులే ఈ ప్రమాద పరిస్థితుల నుండి రక్షించాలి. అనేక సామాజిక రుగ్మతలు ఆవరించి ఉన్న నేపథ్యంలో మధ్యము మత్తు పానీయాలు ధూమపానము క్లబ్బులు పబ్బులు ఈవెంట్లు వంటి అసాంఘిక ధోరణులను పెంపొందించే తప్పుడు పనుల కారణంగా ఒకవైపు యువత వృద్ధతరం మధ్య వయస్కులు కూడా అవినీతి నేరాల రొంపిలో కూరుకు పోతుంటే నేటి పిల్లలు యువత కూడా అందుకు మినహాయింపు కాకపోవడం అత్యంత విచారకరం. విద్యాబుద్ధులు నేర్పి భావి భారత సవాళ్లను అధిగమించే సమర్థతను అందించవలసినటువంటి ఉపాధ్యాయులు, పాఠశాల, సమాజము, తల్లిదండ్రుల సారథ్యంలో ఉత్తమ సమాజం నిర్మాణం కావలసిన తరుణంలో నేటి బాలలు నేరాల రొంపిలో అవినీతి కుంపటిలో బాధ్యతారాహిత్యముతో హత్యలు ఆత్మహత్యలు, హత్య రాజకీయాలకు పాల్పడుతున్నారంటే ఇంతకు మించిన దుర్మార్గం మరొకటి ఉండదు. తల్లిదండ్రులను పెద్దలను గౌరవించి, చిన్న లను ప్రేమించి, సమాజాన్ని పరిశీలించడం ద్వారా ఉత్తమ పౌరులుగా తయారు కావడానికి ఎంతో నేర్చుకోవాల్సినటువంటి తరుణంలో పిల్లలు కూడా నేరస్తులుగా తయారు కావడమే నేడు మనం ఎదుర్కొంటున్న పెద్ద సమస్య. పాఠశాలలో కళాశాలలో విద్యార్థులను క్రమశిక్షణతో ఉండాలని కష్టపడి చదవాలని విద్యా సంస్థలకు సకాలంలో రావాలని వీలైతే ఇతరులకు సహకరించాలని ఉత్తమ లక్షణాలను పెంపొందిస్తూ హెచ్చరిస్తున్న తరుణంలో గతంలో మాదిరిగా వినయ విధేయతలతో ఉండే బదులు నేటి పిల్లలు ఉపాధ్యాయుల పైన దాడి చేస్తున్నారు, కొన్ని సందర్భాల్లో తుపాకితో కాల్చి చంపిన సందర్భాలు కూడా అనేకం. ఎక్కడో అమెరికాలో కాదు భారతదేశంలోని కొన్ని ప్రాంతాలలో ఇటీవల జరిగినటువంటి కొన్ని సంఘటనలు ఒళ్ళు జలధరింప చేస్తున్నవి. పాఠశాలకు ఆలస్యంగా వచ్చినందుకు విద్యార్థిని మందలించినందుకు మధ్యప్రదేశ్ లోని చతరపురు జిల్లాలో ఓ ప్రిన్సిపాల్ ను 12వ తరగతి విద్యార్థి 2024 డిసెంబర్ మొదటి వారంలో కాల్చి చంపిన సంఘటన ద్వారా ఈ దేశంలో నేటి బాలల్లో నేర ప్రవృత్తి ఏ రకంగా పుంజుకున్నదో అర్థం చేసుకోవచ్చు. కొన్ని సందర్భాలలో బాలికల పైన కొందరు బాలురు అత్యాచారానికి పాల్పడడం, మధ్యము మత్తు పానీయాలు గంజాయి వంటి వాటికి పాఠశాలల్లోనే అలవాటు పడి తోటి వాళ్లను ఇబ్బంది పెట్టిన సందర్భాలు రోజురోజుకు వెలుగు చూస్తున్నాయి.

యాంత్రిక జీవితంలో తల్లిదండ్రులు తమ పిల్లలను సరిగా పట్టించుకోకపోవడం, వసతి గృహాల్లో వేసి తమ బాధ్యతను మరిచి చేతులు దులుపుకోవడం, చిన్ననాటి నుండే సెల్ ఫోన్ లను పిల్లలకు అందుబాటులో ఉంచి అలవాటు చేస్తున్న కారణంగా కూడా విషతుల్యమైనటువంటి జీవితానికి పిల్లలు అలవాటు పడడం రోజువారీగా టీవీలలో వస్తున్నటువంటి ప్రసారాలు సీరియళ్లు ఇతర కార్యక్రమాలలో మద్యపానాన్ని ఇతర అలవాట్లను దొంగతనాన్ని నేరస్వభావాన్ని హత్యాచార సన్నివేశాల కారణంగా తల్లిదండ్రుల అదుపులో లేకపోవడం కూడా నేరస్వభావం పిల్లల్లో పెరగడానికి ప్రధానంగా కారణమవుతున్నది. ఇక విద్యారంగంలో నెలకొన్న కొన్ని సంస్థాగత లోపాలు, యాంత్రిక బోధన, నైతిక విలువలకు ఆస్కారం లేనటువంటి సందర్భాలు, అవకాశవాదం, స్వార్థ ప్రయోజనాలతో కూడుకున్నటువంటి ఆలోచన ధోరణులు కూడా పిల్లలలో నేర స్వభావాన్ని మరింతగా పెంచుతున్నవి. ముఖ్యంగా విద్యారంగంలో ర్యాంకులు మార్కులకు మాత్రమే పరిమితం కావడం, అందుకోసం పిల్లలపై పెనుభారం పడుతుండడం, ర్యాంకులను సాధించడానికి కొన్ని తప్పుడు మార్గాలకు పాల్పడడం, విచక్షణ మరిచి ప్రవర్తించడం కూడా పిల్లలలో మానవతా విలువలు అంతరించి అనైతిక పనులకు పాల్పడానికి కారణమవుతున్నది. ఇక ఇటీవల భారత దేశవ్యాప్తంగా సమాజం నిండా ఆవరించినటువంటి డ్రగ్స్ మత్తు మందులు విద్యాసంస్థల్లోకి కూడా ప్రవేశించిన కారణంగా తాత్కాలిక సుఖం కోసం, ఆత్మ తృప్తి కోసం వాటికి అలవాటుపడి బానిసలవుతున్నారు. ఆ క్షణకాలంలో శారీరక సుఖాలతో పాటు ఎంతటి తప్పుడు పనులకైనా పాల్పడడాన్ని గమనించినప్పుడు నేటి పిల్లలు ఈ రొంపిలో కూరుకు పోవడానికి ప్రధాన కారణం సామాజిక వ్యవస్థ కాదా?




**మొక్కై వంగనిది మ్రానై వంగునా..!**

విద్యావ్యవస్థలోని లోపాల కారణంగా ఒంటరితనానికి లోనై ఆత్మన్యూనతకు బలై పిల్లలు పెడదారులు పడుతున్న నేపథ్యంలో అధికారిక లెక్కల ప్రకారం 2022లో మైనర్ విద్యార్థులు చేసిన నేరాలు పాల్గొన్న సంఘటనల కారణంగా భారతదేశంలో 30 వేలకు పైగా కేసులు నమోదయినాయి అంటే పిల్లల నేర ప్రవృత్తి తీవ్రతను అర్థం చేసుకోవచ్చు.

ఇంటర్నెట్ చిని వయసు ధ్రువీకరణ పర్కాగా అమలుచేసేలా అభివృద్ధి చెందిన చాలా దేశాల్లో అందుకో ప్రయత్నాలే జరుగుతున్నాయి. గ్రామీణ ఎక్కువగా ఉన్న భారత్ వంటి దేశాల్లో నిర్ణయాలు తీసుకోవడానికి, అమలు చేయడానికి చాలా సమయం అంతవరకు ఈ సమస్య మరింత పెద్దది కాకుండా ఉండాలంటే- తల్లిదండ్రా ధ్యాయులే కీలక పాత్ర పోషించాలి పిల్లలు సామాజిక మాధ్యమాల్లో ఏ రనే దానిపై వారు ఓ కన్నేసి ఉంచాలి. ప్రభుత్వం పాఠ్య ప్రణాళిక అక్షరాస్యతకు చోటివ్వాలి. సోషల్ మీడియా వల్ల కలిగే లాభనష్టాలు, ము గురించి పాఠ్యాంశాల ద్వారా పిల్లలకు వివరించాలి. సామాజిక మాధ్యమ బాలబాలికల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని బాధ్యతగా వ్యవహరించాలి. ఏది ఏమైనా ప్రపంచం ఒక కుగ్రామంగా మారడం శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానం విస్తరణ అని చెప్పాలి. ఇప్పుడు యువతని కట్టడి చేయడం ఎవరి వల్ల కాదు. ఏం జరుగుతుందో వేచి చూడాలి.



డాక్టర్ . రక్కిరెడ్డి ఆదిరెడ్డి
కాకతీయ విశ్వవిద్యాలయం

# అన్నదమ్ముల్లా ఉండాల్సిన మనం ఆగమైపోవద్దు

తెలంగాణ రాష్ట్రంలోని 31 మంది మాల మేధావులు తేదీ 17-12-2024న ఆంధ్రజ్యోతి పత్రికలో రిజర్వేషన్లను శాస్త్రీయబద్ధంగా వర్గీకరించాలని ఒక ప్రకటన విడుదల చేశారు. చాలా సంతోషం. వర్గీకరణ కావాలని ఈ మేధావులంతా అభిప్రాయపడటం మంచి విషయం. దీనిని అందరూ ఆహ్వానించాల్సిందే. ఈ మేధావులు తెలుగు రాష్ట్రాల్లో పేరు ఎన్నిక కలిగిన అంబేద్కర్ వాద ప్రముఖులు. అంతేకాదు వీరిలో కొందరు వామపక్ష అభ్యుదయ ప్రజాతంత్ర లౌకిక బహుజన భావజాలం కలిగిన మేధావులుగా పేరుపొందారు.

తాను ఒక కులానికి ప్రతి నిదినని అంబేద్కర్ ఏనాడు ప్రకటించుకోలేదు. మొత్తం నిమ్న జాతుల,అస్పృశ్యుల ప్రతినిధిగా ప్రకటించుకొని లండన్ లో జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో పాల్గొన్నాడు. కులాల పుట్టుకకు మూలమైన హిందూమతంలో తాను పుట్టినా హిందువుగా చావనని ప్రకటించి అమలు చేసాడు.నిమ్న జాతుల కోసం, అణగారిన ప్రజల కోసం, అట్టడుగు వర్గాల దళితుల కోసం తన జీవితాన్ని ధార పోశాడు. నేడు మనువాద మతోన్మాదులు కులాల కుంపట్లు రాజేస్తున్నారు. కుల నిర్మూలన కోసం జీవితాన్ని ధారపోసిన డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ వారసులు ఎవరైనా, ముఖ్యంగా మాల మాదిగ మేధావులు దళితు లందరి ప్రతినిధులుగా ఉండాలి. బహుజన, వామపక్ష మేధావులు, ఉద్యమకారులెవరైనా, ఒక కులంలో పుట్టినప్పటికీ ఆ కులానికే ప్రతినిధులుగా కాకుండా నిమ్న జాతులు, అంటరాని దళితులందరికీ ప్రతినిధులుగా ఉండాలని నేను కోరుకుంటున్నాను.

30 సంవత్సరాల వర్గీకరణ పోరాటానికి ఆగస్టు ఒకటి 2024న సుప్రీంకోర్టు తీర్పుతో ఒక పరిష్కారం దొరికింది. సుప్రీంకోర్టు తీర్పును అన్ని రాష్ట్రాల్లో అమలు చేయాలని మాదిగ సోదరులు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై ఒత్తిడి తెస్తున్నారు. తమ పోరాట ఫలితంగా ఎంతో కొంత తమకు మేలు జరుగుతుందని మాదిగలు ఆశిస్తున్నారు. ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు కూడా వర్గీకరణ అమలు కోసం ప్రయత్నాలు చేస్తున్నాయి.

ఈ దశలో వర్గీకరణ తీర్పు రాజ్యాంగానికి, డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆలోచనలకు వ్యతిరేకమనీ, దళితుల ఐక్యతకు విఘాతం కలిగిస్తుందనీ, అందుకని వర్గీకరణ నిలుపుదల చేయాలని మాల సోదరులు సింహగర్జన నిర్వహించారు. మాల మాదిగ ల లోని కొందరు నాయకుల రెచ్చగొట్టే ప్రకటనలు, చర్యల వల్ల మాల మాదిగల మధ్య ఘర్షణ తీవ్రమవుతుంది. శత్రు పూరిత వాతావరణం ఏర్పడింది. ఈ ఇలాంటి వాతావరణంలో మాల మాదిగల మధ్య సయోధ్య శాంతియుత వాతావరణాన్ని నెలకొల్పి, ఐక్యం చేయాల్సి నటువంటి బాధ్యత ఇరు కులాల మేధావులపై ఉంది.

వర్గీకరణ వద్దనీ, జరగాలనీ గత 30 సంవత్సరాలలో అనేక చర్చలు, సిద్ధాంత రాద్ధాంతాలుఅన్నిరకాల ఆందోళనలు పోరాటాలు జరిగాయి. ఇరు కులాల వారు పోరాడి అలిసిపోయిన సందర్భంలో సుప్రీంకోర్టు తీర్పునిచ్చింది. ఈ తీర్పుపై చాలామంది మాల సోదరులు రివ్యూ పిటిషన్ వేశారు.తీర్పును వ్యతిరేకిస్తున్న వారు నేడు చేస్తున్న వాదన లన్నింటినీ ఆ పిటిషన్ లో పేర్కొన్నారు.కానీ రివ్యూ పిటిషన్లు అన్నింటిని సుప్రీం కోర్టు కొట్టివేసింది. ఈ పరిస్థితుల్లో మన రాష్ట్రంలో పేరు కలిగిన 31 మంది మాల మేధావుల ప్రకటన చేయడం ఏలాంటి సంకేతాన్ని ఇస్తుంది. అది మాదిగలకు వ్యతిరేకమని భావించడానికి ఆస్కారం కలిగిస్తుంది. తీరా తిన బోయే ముందు కొంచెం ఆగండి అందరం కలిసి శాస్త్రీయంగా పంచుకొని తిందాం అంటే అర్థం ఏమిటి? ఆ శాస్త్రీయంగా ఎవరు పంచాలి, ఎప్పుడు పంచాలి, దానికి ఎంత కాలం కావాలి అని ఎవరైనా చెప్ప గలుగుతారా? ఇలా చెప్పటం అంటే రిజర్వేషన్ల ను బలపరుస్తున్నట్టే కనిపిస్తూ వ్యతిరేకించటమే అని ఎవరైనా ముఖ్యంగా మాదిగలు అపార్థం చేసుకుంటారు. అది మాల మేధావులకు మంచిది కాదు

మాల మేధావులు వర్గీకరణకు అనుకూలమే కానీ.. ఎస్సీ ఉపకులాల వర్గీకరణకు తాము అనుకూలమే అని రాశారు. కానీ అదే సమయంలో సుప్రీంకోర్టు వర్గీకరణ తీర్పు ఆర్టికల్ 341 కి వ్యతిరేకమని కూడా చెప్పారు. అంతేకాకుండా ఉప కులాల వర్గీకరణ శాస్త్రీయంగా జరగాలన్నారు. ఆ శాస్త్రీయత ఏమిటో , బి లో మాలలు వారి ఉప కులాలు ఉండాలని చెప్పిన వీరు ఏ.సీ.డీ లలో ఎవరు ఉండాలో చెప్పలేదు.

**ఆర్టికల్ 341 ఏం చెప్పింది?**

1950 ఆర్టికల్ 341 ఈ విధంగా చెప్పింది. "రాష్ట్రపతి రాష్ట్ర గవర్నర్ లేదా రాజ ప్రముఖతో సంప్రదించిన తర్వాత పబ్లిక్ నోటిఫికేషన్ ద్వారా ఈ రాజ్యాంగం యొక్క ప్రయోజనాల కోసం పరిగణించబడే కులాలు జాతులు లేదా తెగలలోని కులాలు జాతులు లేదా తెగలు లేదా సమూహాలను పేర్కొనవచ్చు ఆ రాష్ట్రానికి సంబంధించిన షెడ్యూల్డ్ కులాలుగా ఉండాలి"

అనగా 1950 ఆర్టికల్ 341 ప్రకారం ఒక కులాన్ని తీసివేయడం కానీ మరో కొత్త కులాన్ని చేర్చడం గానీ లేదు. ఈ ఆర్టికల్ లో ఉన్న కులాల్లోని వారికి రాజ్యాంగ ప్రయోజనాలు అనగా రిజర్వేషన్లు సమానంగా అనుభవించే హక్కు అందరికీ ఉండాలి.అదే సామాజిక న్యాయం,




సమన్యాయం. ఆర్టికల్ 14 ఆర్టికల్ 15 క్లాస్ 4 ప్రకారం కూడా ఉప కులాల వర్గీకరణ అమలు చేయడం రాజ్యాంగానికి లోబడి ఉందనే విషయం స్పష్టమవుతుంది.

తాను ఒక కులానికి ప్రతి నిదినని అంబేద్కర్ ఏనాడు ప్రకటించుకోలేదు. మొత్తం నిమ్న జాతుల,అస్పృశ్యుల ప్రతినిధిగా ప్రకటించుకొని లండన్‌లో జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో పాల్గొన్నాడు. కులాల పుట్టుకకు మూలమైన హిందూమతంలో తాను పుట్టినా హిందువుగా చావనని ప్రకటించి అమలు చేసాడు.నిమ్న జాతుల కోసం, అణగారిన ప్రజల కోసం, అట్టడుగు వర్గాల దళితుల కోసం తన జీవితాన్ని ధార పోశాడు.

**మాల మేధావుల ప్రకటనలోని మూడు ప్రధాన అంశాలు**

మొదటి పాయింట్ లోనే ఎస్సీ వర్గీకరణ ఆర్టికల్ 341 కి వ్యతిరేకం అని ప్రకటనలో పేర్కొనడం ద్వారానే వర్గీకరణకు వీరు వ్యతిరేకం అని చెప్పకనే చెప్తున్నారు.వర్గీకరణ ఆర్టికల్ 341 విరుద్ధమా, అనుకూలమా అని ఎవరు తేల్చాలి. చట్టసభలు తేల్చాలి లేదా కోర్టులైనా తేల్చాలి. చట్టసభల్లో ఉండే పాలకవర్గాల ప్రతినిధులైన పార్లమెంట్ సభ్యులు ఈ సమస్యకు పరిష్కారం చూపించరు. వాళ్లకు ఎంత కాలం ఈ సమస్య ఉంటే అంతకాలం మంచిది. కనుక చాలా సమస్యలకు శాశ్వత పరిష్కారాలు చూపించనట్టే ఈ సమస్య కూడా వారు పరిష్కారం చూపించరు.

ఎస్సీ వర్గీకరణ జరగాలనే 30 సంవత్సరాల పోరాటానికి ఆగస్టు ఒకటి 2024న ఏడుగురు న్యాయమూర్తులతో కూడిన సుప్రీంకోర్టు బెంచ్ ఏదో విధంగా తీర్పునిచ్చింది. ఆయా రాష్ట్రాలు ఎస్సీ ఉప వర్గీకరణ చేసుకోవచ్చని భారత అత్యున్నత న్యాయస్థానం తీర్పు చెప్పింది. ఈ తీర్పు సరైనది కాదనీ, రాజ్యాంగ వ్యతిరేకమనీ,రాష్ట్రాలకు ఆ అధికారం లేదనీ ఎవరు భావించినా మళ్లీ కోర్టుకు వెళ్ళవచ్చును. అందులో తప్పులేదు. అంతేకాదు తాము న్యాయం అనుకున్నా సమస్యను పరిష్కరించుకోవడం కోసం ఘర్షణలకు తావివ్వకుండా ప్రజాస్వామ్యబద్ధంగా ఉద్యమాలు చేయవచ్చును. కానీ జరుగుతున్నది ఏమిటి మాల మాదిగల మధ్య పూడ్చలేని అగాదం ఏర్పడుతుంది. ఒకరిపై ఒకరు విద్వేషపూరిత ప్రకటనలు చేస్తున్నారు. పాటలు, మాటలు, సింహగర్జనలు వాతావరణాన్ని మరింత వేడెక్కిస్తున్నాయి. పాలక పార్టీల రెండు కులాల ప్రజా ప్రతినిధులు మాల మాదిగల మధ్య మంట పెట్టి వేడి పెంచుతున్నారు. దురదృష్ట వశాత్తు మేధావులైన వారు దళితులలో ఐక్యత పెంపొందించాల్సింది పోయి తమ తమ కులాలకు పరిమితమై ప్రకటనలిస్తున్నారు.

రెండవ పాయింట్‌లో "వర్గీకరణ ఆర్టికల్ 341 కి వ్యతిరేకమయినప్పటికీ ఉప వర్గీకరణ చేసి ఎస్సీ కులాలలోని అర్హులైన సమూహాలకు సామాజిక న్యాయం చేకూర్చాలనే వాదనను సమర్థిస్తున్నాం". అని ఈ మేధావులు పేర్కొన్నారు.సుప్రీంకోర్టు తీర్పు వీరు పేర్కొన్న దానికి ఏమైనా భిన్న మైనదా? కానప్పుడు ఆ తీర్పును బల పరచవచ్చు కదా. మూడవ పాయింట్ "ఎస్సీ కులాల జనాభాను నిష్పాక్షికంగా నిర్దిష్టంగా లెక్క కట్టాలన్నారు. ఈ పాయింట్ కింద పేర్కొన్న ఆరు అంశాల ప్రాతిపదికన ఎస్సీ ఉపకులాల వర్గీకరణ చేయాలని చెప్పారు". ఇది మంచి విషయం.

అయితే ఈ మూడో పాయింట్ లోని నాలుగో అంశంలో మాల వారి ఉప కులాలను, మాదిగ దాసరులను బి గ్రూప్ లో చేర్చాలని పేర్కొన్నారు.ఏ నిష్పాక్షిక, నిర్దిష్ట లెక్కల ప్రకారం ఈ నిర్ధారణకు వచ్చారు. ఇదే విధంగా మిగతా 59 కులాలను కూడా ఏ సి డి ల కింద వర్గీకరించి ఉంటే సరిపోయేది కదా! మిగతా కులాలలో వర్గీకరణకు ఏ ప్రాతిపదికన తీసుకోవాలో చెప్పారు.మాల కులానికి కూడా ఇది వర్తిస్తుంది కదా. మీరు చెప్పిన ప్రాతిపదికనే నిష్పాక్షిక నిర్దిష్ట లెక్కల ధ్రువీకరణ అనంతరం 59 కులాలను వర్గీకరిస్తే సరిపోతుంది. అయితే ఆ నిస్పాక్షిక నిర్దిష్ట లెక్కలు తేల్చాలని ప్రభుత్వానికి ఒక నిర్దిష్ట సమయం నెల,రెండు నెలల సమయాన్ని పెట్టి ఉంటే బాగుండేది. అలా కాకుండా మీరు మాల కులాన్ని ముందుగా "బీ" లో పెట్టడం మిగతా వాటిని ఎందులో పెట్టకపోవడం నిజాయితీగా, నిష్పక్షపాతంగా లేదు.

**మేధావి వర్గానికి విజ్ఞప్తి**

డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ వారసులమైన మనం అడుగంటి పోతున్న రిజర్వేషన్ల కోసం పోరాటాలు చేసుకుని విడి పోవద్దు. పెరిగిపోతున్న ప్రైవేటీకరణ ఫలితంగా రిజర్వేషన్లు తరిగి పోతున్నాయి. ప్రైవేట్ రంగంలో రిజర్వేషన్లు సాధించాల్సిన కర్తవ్యం మన ముందు ఉంది.ఆ మహనీయుని మాట బాట రాజ్యాధికారం. ఆ రాజ్యాధికారం మన చేతిలో ఉంటే రిజర్వేషన్లు కాదు, సకల సమస్యలను పరిష్కరించు కోవచ్చును. సమ సమాజాన్ని నిర్మించు కోవచ్చును.

ఆ రాజ్యాధికారాన్ని సాధించడానికి ముందుగా 59 దళిత కులాలన్నీ ఒకటిగా ఉండాలి. వారి మధ్య ఉండే, వారు ఎదుర్కొనే సమస్యలకు కారణం ప్రభుత్వ విధానాలు తప్ప తోటి దళితుడు, దళిత కులం కాదనే విషయాన్ని గుర్తించాలి.ఎస్ టి, బీ.సీ సోదరులతో మమేకమై బహుజనులంతా ఒక్కటే అనే బహుజన కాన్సెప్ట్ పెంపొందించాలి. వామపక్ష ప్రజాతంత్ర లౌకిక శక్తులతో జత కట్టాలి. అంతిమంగా కుల మత దోపిడి రహిత శ్రమజీవుల రాజ్యాన్ని సాధించాలి. ఇందుకోసం మేధావులు నడుము కట్టాలి. అలా కాకుండా తమకు తాము ఒక కులానికి పరిమిత మవడం బాధాకరం. ఇప్పటికైనా దళితుల ఐక్యత కోసం కార్యాచరణ రూపొందించాలని సామాజిక న్యాయాన్ని కోరుకునే మేధావులు అందరికీ ముఖ్యంగా మాల మాదిగ మేధావులకు విజ్ఞప్తి చేస్తున్నాను.

**మిత్రులారా..**

నేను "మార్క్స్ అంబేద్కర్ లు మన మార్గదర్శకులు" అని భావిస్తున్న వ్యక్తిని. వామపక్షాల ఐక్యత/ విలీనం తక్షణ అవసరంగా భావిస్తున్నాను.లాల్ నీల్ మైత్రి నేటి చారిత్రక అవసరంగా భావిస్తున్నాను. మనువాద మతోన్మాద భావజాల వ్యతిరేక పోరాటం మనందరి కీలక కర్తవ్యంగా ఉండాలని భావిస్తున్నాను.

బొజ్జ బిక్షమయ్య
సీనియర్ ట్రేడ్ యూనియన్ నాయకులు

## అగ్నివీర్ ఉద్యోగాలకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి

- జనవరి 7 నుండి 27 వరకు దరఖాస్తు గడువు
- జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు

**సంగారెడ్డి ప్రతినిధి, డిసెంబర్ 23 (జనంసాక్షి) :** త్రివిధ దళాలలో అగ్నివీర్ ఉద్యోగాలకు జిల్లాలోని నిరుద్యోగ యువకులు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి ఒక ప్రకటనలో తెలిపారు. అగ్ని వీరు ఉద్యోగాలకు 2005 జనవరి 1 నుండి 2008 జూలై 1వ తేదీ మధ్యలో జన్మించిన వారు అర్హులన్నారు. స్త్రీ, పురుషులు అవివాహితులై ఉండాలి. జనవరి ఒకటో తేదీ నుండి జనవరి 27వ తేదీ వరకు అగ్ని వీర్ ఉద్యోగాలకు ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకోవాలని కలెక్టర్ కలెక్టర్ సూచించారు. దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు ఆన్ లైన్ లో మార్చి 22వ తేదీ నుండి పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపారు. వివరాలకు, ఆన్లైన్ దరఖాస్తులకు https:/agnipathvayu.cdca.in/. వెబ్సైట్లలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

## 26న కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ రాక

**నారాయణపేట జిల్లా బ్యూరో, డిసెంబర్ 23 (జనంసాక్షి) :** నారాయణపేట జిల్లాలో ఈనెల 36న కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ అధికార కార్యక్రమంలో భాగంగా పర్యటిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ తెలిపారు. నర్వ మండలం రాయికోడ్ గ్రామంలో జరిగే కార్యక్రమంలో పాల్గొన్న అనంతరం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సమీక్ష సమావేశంలో పాల్గొంటారని కలెక్టర్ ఒక ప్రకటనలో తెలిపారు.

## ప్రభుత్వం అన్ని మతాల ప్రజలను సమానంగా ఆదరిస్తోంది

- రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు డా. జిల్లెల చిన్నారెడ్డి

**వనపర్తి బ్యూరో, డిసెంబర్ 23 (జనంసాక్షి) :** రాష్ట్ర ప్రభుత్వం అన్ని మతాల ప్రజలను, వారి విశ్వాసాలను సమానంగా అదరిస్తుందని రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు డా. జిల్లెల చిన్నా రెడ్డి అన్నారు. డిసెంబర్ 25న యేసు క్రీస్తు జన్మదినాన్ని పురస్కరించుకుని సోమవారం మధ్యాహ్నం ఆలివ్ మెన్నోనైట్ బ్రెత్లం చర్చిలో మైనారిటీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో క్రైస్తవులకు ఏర్పాటు చేసిన లవ్ ఫీస్ట్ కార్యక్రమానికి అదనపు కలక్టర్ సంచిత గంగ్వార్ తో కలిసి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డిసెంబర్ 25వ తేదీన యేసుక్రీస్తు జన్మదినాన్ని పురస్కరించుకొని క్రైస్తవ సోదర సోదరిమణులు కలిసి ఉత్సవాలు జరుపుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని జిల్లాలలో మైనార్టీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో లవ్ ఫీస్ట్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. యేసు



ప్రభు దైవ దూత అని రోగులను, పాపులను, పీడితులను తన ప్రేమతో నయం చేస్తారని చెప్పారు. తాను జరుసలెం, బ్రేతలాం సందర్శించానని తెలిపారు. క్రిస్టియన్ మిషనరీ ద్వారా గొప్ప విద్యాలయాలు, వైద్యశాలలు ఏర్పాటు చేశారని కొనియాడారు. పిల్లలను బాగా చదించుకోవాలని అప్పుడే అభివృద్ధి సాధిస్తారని సూచించారు. ఆలివ్ యం.బి. చర్చి ప్రాంతంలో ఒకప్పుడు వైద్య శాల, విద్యాలయం ఉండేదని, ప్రస్తుతం ఉన్న పాఠశాలకు మౌలిక సదుపాయాలు కల్పించేందుకు తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. జిల్లాలోని క్రైస్తవ సోదరులకు క్రిస్ట్ మస్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కేక్ కట్ చేసి పాస్టర్లకు పంచారు. మైనారిటీ సంక్షేమ శాఖ ద్వారా క్రైస్తవ సోదర సోదరీమణులకు ఏర్పాటు చేసిన భోజనాన్ని అందరితో కలిసి సహా పంక్తి భోజనం చేసారు. అదనపు కలక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్, ఆర్డీఓ సుబ్రమణ్యం, మున్సిపల్ చైర్మన్ మహేష్, మాజీ జడ్పి చైర్మన్ ఆర్. లోక్ నాథ్ రెడ్డి, తహసిల్దార్ రమేష్ రెడ్డి, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ కృష్ణ, క్రిస్టియన్ సంఘ నాయకులు ప్రసాద్, జయానంద్, జానప్ప, బెంజమిన్, రొనార్డ్, సుకన్య క్రిస్టియన్ సోదరులు అనేక మంది పాల్గొన్నారు.

## బహుముఖ ప్రజ్ఞశాలి పీవీ నరసింహారావు

- ఎమ్మెల్యే మేఘా రెడ్డి

**వనపర్తి బ్యూరో, డిసెంబర్ 23 (జనంసాక్షి) :** వనపర్తి జిల్లా కేంద్రం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మాజీ ప్రధాని పీవీ నరసింహారావు వర్ధంతి సందర్భంగా వారి చిత్రపటానికి వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మేఘా రెడ్డి మాట్లాడుతూ భారత మాజీ ప్రధాని బహుముఖ ప్రజ్ఞశాలి దివంగత నేత పీవీ నరసింహారావు వర్ధంతి సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పీవీ నరసింహారావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. పీవీ నరసింహారావు దేశానికి చేసిన సేవలను మరోసారి గుర్తు చేసుకున్నారు సంస్కరణలతో సంక్షోభ కళాని జయించి దేశాన్ని



ముందుకు నడిపించిన పాలన సమర్థులు పీవీ నరసింహారావు ,దేశ ప్రధానిగా ఆయన అమలు చేసిన సంస్కరణలు దేశగతిని మార్చాయని, కాంగ్రెస్ పార్టీ పీవీ నరసింహారావు సామర్థ్యాన్ని గుర్తించి దేశ ప్రధానమంత్రిగా నియమించిందని, అలాంటి గొప్ప నాయకుని వర్ధంతి జరుపుకోవడం ఎంతో గర్వకారణంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో వనపర్తి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చీర్ల చందర్, వనపర్తి మున్సిపల్ చైర్మన్ పుట్టపాకుల మహేష్, కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త లక్కాకుల సతీష్, మున్సిపల్ కౌన్సిలర్స్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## తండాల అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం

- నాగర్‌కర్నూల్ శాసనసభ్యులు
- కూచుకుల రాజేష్ రెడ్డి



**బిజినేపల్లి, డిసెంబర్ 23 (జనంసాక్షి) :** గిరిజన తండాల అభివృద్ధి ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని నాగర్ కర్నూల్ శాసనసభ్యులు కూచుకుల రాజేష్ రెడ్డి అన్నారు, సోమవారం మండల పరిధిలో గల కీమ్యా తాండ పరిధిలోని ఆంజనేయ స్వామి దేవాలయ సమీపంలో ఎస్ డి ఎఫ్ నిధుల నుండి అయిదు లక్షల వ్యయంతో నిర్మిస్తున్న సిసి రోడ్డు పనులకు శంకుస్థాపన చేసి ప్రారంభించారు, అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలన లో అన్ని తండాలను అభివృద్ధి చేసుకుంటూ ముందుకు సాగుదామని అన్నారు, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రంలోని గిరిజనులకు అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి వారిని ఆదుకుంటున్న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కిందన్నారు, ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు మిద్దె రాములు, అమృత్ రెడ్డి, అంజి, వాలి యా నాయక్, వెంకటస్వామి, ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు రామ్ చందర్ నాయక్, హరీశ్వర్ రెడ్డి, తిరుపతయ్య, వీరేందర్, నజీర్, ముక్తార్, మిద్దె సూరి, శ్రీను, సైదులు, గోవింద నాయక్, రామకృష్ణ, తాండావాసులు పాల్గొన్నారు.

## ఉద్యోగాలు కల్పించడమే భారత ప్రభుత్వ లక్ష్యం

- కేంద్ర హెూం సహాయ మంత్రి బండి సంజయ్

**శామీర్‌పేట్, డిసెంబర్ 23 (జనంసాక్షి) :** హకీంపేట్‌లోని సెంట్రల్ ఇండస్ట్రియల్ సెక్యూరిటీ ఫోర్స్ (సిఐఎస్ఎఫ్) నేషనల్ ఇండస్ట్రియల్ సెక్యూరిటీ అకాడమీ (ఎన్ఐఎస్ఎ)లో సోమవారం రోజు రోజ్‌గార్ మేళా 14వ ఎడిషన్ ఘనంగా నిర్వ హించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కేంద్ర హెూం సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ పాల్గొని సుమారు 400 మంది ఎంపికైన అభ్యర్థు లకు నియామక పత్రాలను అందజేశారు. అంతకు ముందు దేశవ్యాప్తంగా 45 ప్రదేశాలలో జరిగిన 14వ రోజ్‌గార్ మేళాలో ఎంపికైన అభ్యర్థు లను ఉద్దేశించి ఆన్‌లైన్‌లో భారత ప్రధాని నరేంద్ర మోదీ ప్రసంగంతో మేళా ప్రారంభమైంది. ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడుతూ.. రోజ్




గార్ మేళా కార్యక్రమం విజయవంతమైందని తెలిపారు. గత రెండేళ్లలో దేశవ్యాప్తంగా సుమారు 7.76 లక్షల మంది యువతకు గత రెండేళ్లలో ప్రభుత్వ, ప్రభుత్వ రంగ ఉద్యోగాలు కల్పించా మన్నారు. సమానమైన అభివృద్ధిని పెంపొందించ డానికి, యువ భారతీయులకు అవకాశాలను కల్పించడానికి భారత ప్రభుత్వం యొక్క నిబద్ధతను ఈ అద్భుతమైన విజయం ప్రతిబింబిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో నిసా డైరెక్టర్ పిఎస్ కె.సునీల్ ఇమాన్యుయల్, నిసా డిప్యూటి డైరెక్టర్ డిఐజి ఎస్ శ్రీనివాస్ బాబు, అధికారులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## సీఈఐఆర్ పోర్టల్ ద్వారా 70 మొబైల్ ఫోన్లు రికవరి

- బాధితులకు అందజేసిన జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్

**నారాయణపేట జిల్లా బ్యూరో, డిసెంబర్ 23 (జనంసాక్షి) :** నారాయణపేట జిల్లాలో పోగొట్టుకున్న 70 ఫోన్లను సి ఇ ఆర్ ఐ వెబ్ ద్వారా గుర్తించి మొబైల్ ఫోన్ పోయిన వారికి స్వాధీనం చేసుకుని తిరిగి జిల్లా ఎస్పీ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో బాధితులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పి. యోగేష్ గౌతం మాట్లాడుతు మొత్తం 70 మొబైల్ ఫోన్లను రికవరీ చేయడంజరిగిందన్నారు. వాటి విలువ సుమారు 10.50 లక్షల రూపాయలు ఉంటుం దని తెలిపారు. మొబైల్ ఫోన్లను బాధితులకు సోమవారం అప్పగించడం జరిగిందన్నారు. అందుకున్న బాధితులు జిల్లా ఎస్పీకి కృతజ్ఞతలు తెలియజేస్తూ సంతోషాన్ని వ్యక్తం చేశారు. ప్రజలు ఎవరు పాత మొబైల్ ఫోన్ల ను కొనరాదు అని ఎస్పి సూచించారు. మొబైల్ ఫోన్లను జాగ్రత్తగా ఉంచుకో వాలని నేరస్తులు దొంగలించి న మొబైల్




ఫోన్లను దుర్విని యోగం చేసే అవకాశం ఉన్నందున అప్రమత్తంగా ఉంటూ వెంటనే సి ఈ ఐ ఆర్ పోర్టల్ లో ఫిర్యాదు నమోదు చేయాలని తెలిపారు. మొత్తం 70 ఫోన్ లను నూతన టెక్నా లజీ ఐటి కోర్ నుండి ట్రేస్ చేసి పట్టుకోవడం జరిగిందనీ తెలిపారు. అందుకు ఐటి కోర్ ఎస్సై వసంత, కానిస్టేబుల్ రమేష్‌లను ఎస్పీ అభినందించారు. ఈ కార్యక్రమంలో డిఎస్పి ఎన్ లింగయ్య, సిఐ లు శివ శంకర్, చంద్ర శేఖర్, రాజేందర్ రెడ్డి, రామ్ లాల్, ఎస్ఐలు, పోలీసు సిబ్బంది, మొబైల్ తీసుకున్న వారు తదితరులు పాల్గొన్నారు.

## పెబ్బేరు ఎస్సైతో పాటు పోలీసు బృందాలను అభినందించిన ఐజి, ఎస్పీ

**పెబ్బేరు, డిసెంబర్ 23 (జనంసాక్షి) :** రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించిన పెబ్బేర్ నేషనల్ హైవే 44 దారి దోపిడీ సంఘటనను సవాలుగా తీసుకున్న వనపర్తి జిల్లా పోలీసులు 2రోజుల్లో ఛేదించి శభాష్ అనిపించుకొన్నారు. అందులో భాగంగా పెబ్బేరు ఎస్సై హరిప్రసాద్ రెడ్డితో పాటు పోలీస్ బృందాలను మల్టీ జోన్ ఐజి సత్యనారాయణ ఎస్పీ గిరిధర్ రావు లు ప్రత్యేకంగా అభినందించారు. దారిదోపిడి కేసులో ప్రత్యేక బృందాలను ఏర్పాటుచేశారు. నేరస్తులను పట్టుకోవడానికి వనపర్తి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ పర్యవేక్షణలో,డిఎస్పీ వెంకటేశ్వర్ రావు ఆధ్వర్యంలో ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేసింది. ఈ కేసును ఛేదించడంలో ప్రతిభ కనబర్చారు. పెబ్బేరు ఎస్సై, హరి ప్రసాద్ రెడ్డి, హెడ్ కానిస్టేబుల్ వెంకటేశ్వర రెడ్డి, కానిస్టేబుళ్లు, నరసింహ, భాస్కర్, నవీన్, గౌస్ పోలీసు సిబ్బందిని క్యాష్ రివార్డ్‌తో ఐజి ప్రత్యేకంగా అబినధించారు. వనపర్తి జిల్లా, వనపర్తి డిఎస్పి వెంకటేశ్వరరావు.



కొత్తకోట సీఐ, రాంబాబు, వనపర్తి సీఐ, కృష్ణ, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్, నరేష్, పెబ్బేరు ఎస్సై, హరిప్రసాద్ రెడ్డి, శ్రీరంగాపూర్ ఎస్సై,రామకృష్ణ ఎస్సైలు , పోలీసు సిబ్బంది పట్ల ప్రజా ప్రతినిధులు తదితరులు వర్షం వ్యక్తం చేశారు.

## ప్రపంచవ్యాప్తంగా ఫార్మరంగంలో విశిష్ట పరిశోధనలు

- బీవీఆర్ఐటీలో ఫార్మాస్యూటికల్ ఇంజనీరింగ్, హెల్త్‌కేర్ సిస్టమ్స్‌పై జాతీయ సదస్సు

**నర్సాపూర్, డిసెంబర్ 23 (జనంసాక్షి) :** నర్సాపూర్‌లోని బివి రాజు ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కళాశాలలో సోమవారం ఫార్మాస్యూటికల్ ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యంలో ఫార్మాస్యూటికల్ ఇంజనీరింగ్, హెల్త్‌కేర్ సిస్టమ్స్‌పై అంతర్జాతీయ సదస్సు ప్రారంభమైంది, ముఖ్యఅతిథిగా ప్రొఫెసర్ డా. తకాషి వటనాబే (కుమామోటో విశ్వవిద్యాలయం జపాన్) హాజరై మాట్లాడారు, ఫార్మా టెక్నాలజీ,ఇంజనీరింగ్ టెక్నాలజీ అభివృద్ధి వలన వారి అవసరాలు ప్రాముఖ్యతల గురించి కొత్త పరిశోధనాలు అభివృద్ధి, నూతన ప్రాజెక్టులు పరిశోధనాలు ప్రపంచవ్యాప్తంగా జరుగుతున్నాయని అందులో భారత్ కీలక పాత్ర పోషిస్తుందని అన్నారు,అలాగే అసోసియేట్ ప్రొఫెసర్ డా,యుకియో నగానో (సాగా యూనివర్సిటీ జపాన్) మాట్లాడుతూ మానవళి అవసరాలకు ఉన్న ఫార్మా రంగంలో ముడిపడి ఉన్నదని ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా ఫార్మరంగంలో విశిష్ట పరిశోధనలు అభివృద్ధి చెందుతున్నాయని సాగా యూనివర్సిటీ,బివిఆర్ఐటి కళాశాలకు పూర్తి



సహకారం ప్రోత్సాహం అందిస్తుందని ఆమె తెలిపారు. డా.రచనా త్రిపాఠి(హెచ్ఎల్ఎస్ సీఈఓ వ్యవస్థాపకురాలు) శ్రీ విష్ణు ఎడ్యుకేషనల్ సొసైటీ డైరెక్టర్ డా కె లక్ష్మీ ప్రసాద్,బీవీఆర్ఐటి ప్రిన్సిపాల్ డా సంజయ్ దూబే, వైపర్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎ. రమేష్ లు ఫార్మా రంగం అభివృద్ధిపై వారు వివరించారు. ఈ సదస్సు 23,24 తేదీల్లో రెండు రోజులపాటు జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీజీఎం కాంతారావు, కళాశాల మేనేజర్ బాపిరాజు, ఏవోలు అశోక్ రెడ్డి, సురేష్, అధ్యాపకులు, విద్యార్థులు ఇతరులు పాల్గొన్నారు.

## మా భూముల హద్దులు మాకు చూపించాలి

- ఎమ్మార్వో కార్యాలయం ఎదుట రైతుల నిరసన
- మీ సమస్యను త్వరగా పరిష్కరిస్తా
- ఎమ్మార్వో

**ఉర్కొండ, డిసెంబర్ 23 (జనంసాక్షి) :** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంలో ఇచ్చిన పట్టాలకు హద్దులు చూపించి మాకు న్యాయం చేయాలని ఎమ్మార్వో కార్యాలయం ముందు ఊరుకొండ పేట రైతులు నిరసన వ్యక్తం చేశారు. వివరాల్లోకి వెళితే నాగర్ కర్నూల్ జిల్లా ఊరుకొండ మండలం ఊరుకొండ పేట గ్రామ శివారులోని రెడ్యా తండా దగ్గర సర్వే నెంబర్ 186 లో 100 ఎకరాలు పైచిలుకు ఉండగా గత ప్రభుత్వం నిరుపేదలకు 60 ఎకరాల భూమిని ఇవ్వడం జరిగింది. 2010 సంవత్సరం వరకు ఉన్న పట్టాలను వేరే పేర్లతో మారడం జరిగింది. ఇంకొంతమంది రైతులకు పట్టాలు ఇచ్చి హద్దులు చూపించలేదు. గత ప్రభుత్వం ధరణి తీసుకురావడంతో ఉన్న పట్టాలు వేరే వారి పేరు మీద మార్పిడి జరిగింది. కొంతమంది ఇండ్ల నిర్మాణం



చేపడుతున్నారు. దీంతో గ్రామ రైతులు గందరగోళానికి గురయ్యారు. పెద్ద ఎత్తున రైతులు ఎమ్మార్వో కార్యాలయానికి చేరుకొని నిరసన ఆందోళన వ్యక్తం చేశారు.

### ఎమ్మార్వోకు వినతిపత్రం అందజేత

బాధిత రైతుల తరఫున జిల్లా ఓబీసీ అధ్యక్షులు నిరంజన్ గౌడ్ ఆధ్వర్యంలో భూములకు హద్దులు చూపించి న్యాయం




చేయాలని ఎమ్మార్వో రామకోటికి వినతి పత్రం అందజేశారు. ఎమ్మార్వో మాట్లాడుతూ పై అధికారుల దృష్టికి సమస్యను తీసుకెళ్లి త్వరగా పరిష్కరిస్తానని రైతులకు హామీ ఇవ్వడం జరిగింది. కార్యక్రమంలో గ్రామ రైతులు తిరుమణి బొందయ్య గౌడ్, రఫీయద్దీన్, ఖాజా, శ్రీశైలం, తదితర బాధిత రైతులు, మహిళలు పాల్గొన్నారు.

## ఫార్మా బాధిత రైతులను పరామర్శించిన ఎంపీ డీకే అరుణ

- మీకు నేనున్నా రైతులెవరు భయపడొద్దు..


**బొంరాస్‌పేట, డిసెంబర్ 23 (జనంసాక్షి) :** దుద్యాల మండలం లగచర్ల పరిసర ప్రాంత ఫార్మా బాధిత రైతులను సోమవారం మహబూబ్నగర్ పార్లమెంట్ సభ్యురాలు డీకే అరుణ పరామర్శించారు. ఈ సందర్భంగా నిర్వహించిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడుతూ లగచర్లతో పాటు పరిసర ప్రాంతాలలో భూములు సేకరించి ఫార్మా పెట్టాలని చూశారని,ఈ ఉదాంతం రాష్ట్రవ్యాప్తంగా సంచలనం రేపి తీవ్ర ఆవేదనకు గురి చేసిందన్నారు. ఇప్పటివరకు 23 మంది రైతులు విడుదలయ్యారని మరో 15 మందికి బెయిల్ వచ్చేలా కృషి చేస్తానన్నారు. ఇక్కడి ప్రజలు ఓట్లేసి గెలిపిస్తే ఎమ్మెల్యేగా నీకు ఎంత బాధ్యత ఉందో ఎంపీగా నాకు అంతే బాధ్యత ఉందని గుర్తు చేశారు. లగచర్ల ఫార్మా బాధిత రైతులను పరామర్శించడానికి వస్తే నన్ను అడ్డుకున్నారన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు ప్రతాప్ రెడ్డి, బంటు రమేష్, దుద్యాల మండల నాయకులు పాల్గొన్నారు.



# రైతులను శక్తివంతం చేయడమే లక్ష్యం

- రైతులు నూతన సాంకేతికతను తెలుసుకోవాలి
- ఘనంగా జాతీయ రైతు దినోత్సవం
- టీజీఐఐసీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి
- జహీరాబాద్ ఎంపీ సురేష్ షెట్కార్





**సంగారెడ్డి ప్రతినిధి, డిసెంబర్ 23 (జనంసాక్షి) :** రైతులను శక్తివంతంగా చేయడమే ప్రభుత్వ లక్ష్యమని టీజీఐఐసీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి, జహీరాబాద్ ఎంపీ సురేష్షెట్కార్ పేర్కొన్నారు. సోమవారం జిల్లా కేంద్రమైన సంగారెడ్డి లోని పోతిరెడ్డిపల్లి చౌరస్తాలో గల రైతు వేదికలో జాతీయ రైతు దినోత్సవం ఘనంగా నిర్వహించారు. మంజీరా రైతు సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు తుమ్మలపల్లి పృథ్వీరాజ్ ఆధ్వర్యంలో రైతు దినోత్సవం నిర్వహించారు. కార్యక్రమానికి టీజీఐఐసి చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి, జహీరాబాద్ ఎంపీ సురేష్ శెట్కార్, అదనపు కలెక్టర్ చంద్రశేఖర్, మాజీ స్కోర్ చైర్మన్ సంగమేశ్వర్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం డిసెంబర్ 23న మాజీ ప్రధాని చౌదరి చరణ్ సింగ్ జయంతిని జాతీయ రైతు దినోత్సవంగా జరుపుకుంటారన్నారు. రైతు దినోత్సవ ముఖ్య ఉద్దేశం సామాజిక-ఆర్థిక అభివృద్ధికి రైతుల సహకారాన్ని గుర్తించడం. వారి సంక్షేమం కోసం అవగాహన కల్పించడం. సుస్థిర వ్యవసాయం కోసం రైతులను శక్తివంతం చేయడమే రైతు దినోత్సవ ఇతివృత్తం అన్నారు. రైతులకు కొత్త సాంకేతికతలు పరిచయం చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఆధునిక శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించడం ద్వారా వారి ఉత్పాదకతను పెంచడంలో రైతులకు సహాయం అందించడం ప్రభుత్వ లక్ష్యమన్నారు. మంజీరా రైతు సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు తుమ్మలపల్లి పృథ్వీరాజ్ మాట్లాడుతూ జాతీయ రైతు దినోత్సవాన్ని విజయవంతం చేసిన రాష్ట్ర రైతులకు ధన్యవాదాలు తెలియజేశారు. ప్రతి సంవత్సరం రైతు దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించి ఉత్తమ రైతులను సన్మానించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీడీసీ చైర్మన్ రాంరెడ్డి, ఆత్మ కమిటీ చైర్మన్ ప్రభు, మార్కెట్ కమిటీ చైర్మన్ కుమార్, వ్యవసాయ జిల్లా అధికారి శివప్రసాద్ రైతు సంఘం నాయకులు పి రవీందర్, జైపాల్, సంఘ్ శెట్టి, వెంకటరావ్, జలీల్, మల్లికార్జున శెట్టి, మాణయ్య, ధనుంజయ ల్, రాజు గంట శివయ్య,శేఖర్, మల్లన్న, రైతులు వ్యవసాయ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## జిన్నారం శివాలయ భూమిని కాపాడాలని ధర్నా



**జిన్నారం, డిసెంబర్ 23 (జనంసాక్షి) :** జిన్నారం మండలంలోని శివాలయం భూములను కాపాడాలని సోమవారం జిన్నారం తాహసిల్దార్ కార్యాలయం ముందు గ్రామస్తులు ధర్నా చేపట్టారు. సర్వే చేయకుండా సంగారెడ్డి జిల్లా రెవెన్యూ యంత్రాంగం మొండి వైఖరి వహిస్తున్నారని మండిపడ్డారు. తక్షణమే ప్రభుత్వం స్పందించి శివాలయ భూమికి సర్వే చేపట్టి డిమాండ్ చేశారు! లేకుంటే పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో జిన్నారం మాజీ పంచాయతీ సభ్యులు గొర్ల శ్రీనివాస్ యాదవ్, వంగిటి ప్రతాప్ రెడ్డి,పుట్టి భాస్కర్, నాయకులు మహేందర్ గౌడ్, వంగిటి రాజి పాల్గొన్నారు.

## తైక్వాండోలో నాగారం సెరినిటి విద్యార్థినీ సత్తా



**కీసర, డిసెంబర్ 23 (జనంసాక్షి) :** ఆదివారం రోజున హైదాబాదులోని ఎల్బీ నగర్ లో 47 కేజీల విభాగంలో జరిగిన తైక్వాండో పోటీలలో అత్యంత ప్రతిభ ప్రదర్శించి బంగారు పతకాన్ని సాధించిన అర్. షణ్ముఖ ప్రియను సోమవారం పాఠశాల కరస్పాండెంట్ నోముల జంగిరెడ్డి అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థినీ విద్యార్థులకు ఆటలల్లో ప్రావీణ్యం పొందటానికి నా వంతుగా ఉత్సాహాన్ని అందిస్తానని వారి అభివృద్ధిని,ప్రావీణ్యతను ప్రోత్సహిస్తానని అన్నారు.

## పరిమళించిన మానవత్వం

- పేద విద్యార్థిని చదువుకు

### అయ్యప్ప స్వాముల ఆర్థిక సహాయం



**షాద్‌నగర్, డిసెంబర్ 23 (జనంసాక్షి) :** రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజక వర్గ పరిధిలోని దేపల్లి గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబానికి చెందిన నర్సింలు మరియు సునీత దంపతుల కుమార్తె నవ్య షాద్ నగర్ పట్టణంలోనీ కాకతీయ పాఠశాలలో పదవ తరగతి చదువుతోంది పేద కుటుంబానికి చెందిన విద్యార్థిని ఉన్నత చదువులను ప్రోత్సహిస్తూ సోమవారం ఆర్యనాథన్ గో సేవ అయ్యప్ప సమితి అద్వర్యం లో గురు స్వామి సత్యనారాయణ రెడ్డి తో పాటు శిష్య బృందం 21వేల రూపాయలు ఆర్థిక సహాయం చేశారు ఈ కార్యక్రమంలో స్వాములు సత్యనారాయణ రెడ్డి గురు స్వామి బి సాయిప్రసాద్ రెడ్డి స్వామి (బబ్లు) బి. అనిల్ రెడ్డిస్వామి సాయి స్వామి శివ స్వామి రాజవర్ధన్ రెడ్డి స్వామి మధు స్వామి అంజి స్వామి కళ్యాణ్ స్వామి మహేష్ స్వామి తదితరులు పాల్గొన్నారు..

## రెగ్యులర్ చేయాలని కలెక్టర్‌కు వినతి



**నారాయణపేట జిల్లా బ్యూరో, డిసెంబర్ 23 (జనంసాక్షి) :** నారాయణపేట జిల్లా కేంద్రంలో తమను రెగ్యులర్ చేయాలని చేపట్టిన దీక్షలు కొనసాగుతున్నాయి.సోమవారంసమగ్ర శిక్ష ఉద్యోగులను రెగ్యులర్ చేయాలంటూ కలెక్టర్ కు జేఏసీ నాయకులు వినతి పత్రం సమర్పించారు. గత రెండు దశాబ్దాలుగా సమగ్ర శిక్ష లోక చాలీచాలని జీతాలతో పనిచేస్తున్న మమ్మల్ని రెగ్యులర్ చేయాలంటూ నారాయణపేట జిల్లా కేంద్రంలోని మున్సిపల్ పార్క్ ధర్నా సెంటర్ దగ్గర సమ్మె నేడు 12వ రోజుకు చేరింది .సోమవారంకార్యక్రమంలో జాక్ నాయకులు ఎల్లాగౌడ్ మాట్లాడుతూ అప్పటి పీసీసీ అధ్యక్షులుగా ఉన్న ప్రస్తుత గౌరవ ముఖ్యమంత్రి గత సంవత్సరం హనుమకొండ దీక్ష శిబిరంలో సమగ్ర శిక్ష ఉద్యోగులకు ఇచ్చిన హామీని నెరవేర్చాలని,మేము చాలా తక్కువ జీతాలు తీసుకుని పని చేస్తున్నామని మా దీనస్థితి గమనించి మమ్మల్ని రెగ్యులరైజ్ చేయాలని కోరారు.సమగ్ర శిక్ష ఉద్యోగు లు ఈరోజు తమ న్యాయమై న డిమాండ్లను నెరవేర్చాలని నారాయణపేట కలెక్టరేట్ చేరుకుని జిల్లా కలెక్టర్ సిక్త పట్నాయక్ కు మెమోరాండం సమర్పించారు ఈ కార్యక్ర మంలో జాక్ చైర్మన్ ఎల్లా గౌడ్, ప్రధాన కార్యదర్శి అల్తాఫ్, గౌరమ్మ, మహేశ్వరి, నారాయణ, సవిత, శివకుమార్ ,నవీన్ ,అశోక్ బాబులు పాల్గొన్నారు.

## కాంట్రాక్టు ఏఎన్ఎంలకు రాత పరీక్షలు రద్దు చేయాలి



**తాండూరు, డిసెంబర్ 23 (జనంసాక్షి) :** కాంట్రాక్టు ఎఎన్.యంలకు రాత పరీక్షలు రద్దు చెయ్యాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు కే. శ్రీనివాస్ పేర్కొన్నారు. మెడికల్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ కాంట్రాక్ట్ ఏఎన్ఎంలను పర్మినెంట్ చేయాలని రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా సోమవారం రాష్ట్రవ్యాప్తంగా జిల్లా కలెక్టరేట్ ముందు సబ్ కలెక్టర్ కార్యాలయం ముందు నిరసన నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు కే శ్రీనివాస్, మెడికల్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు లీలావతి, లలిత, వెంకటమ్మలు పాల్గొని మాట్లాడుతూ గత 30 సంవత్సరాల నుండి గ్రామాలలో పిఎస్సీలలో ప్రభుత్వ ఆసుపత్రులలో రాత్రింబవళ్లు డ్యూటీలు చేస్తూ చాలీచాలని జీతాలతో జీవితాలు వేల్లదీస్తూ కుటుంబాలను పోసిస్తున్నము.నేడు పెరుగుతున్న ధరలకు అనుగుణంగా చాలీచాలని జీతాలతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాం. అందరికీ రిటైర్మెంట్ బెనిఫిట్స్, పెన్షన్ సౌకర్యం కల్పించాలి. కాంట్రాక్ట్ ఎ.ఎన్.యం లను,అందరికీ ప్రభుత్వ ఉద్యోగులు గుర్తించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం నిర్వహించే రాత పరీక్షలు వెంటనే రద్దు చేయాలని తెలిపారు. .రాష్ట్ర ప్రభుత్వం మా న్యాయామైన సమస్యలు అసెంబ్లీ చర్చించి అందర్నీ ప్రభుత్వ ఉద్యోగుల గుర్తించాలని ప్రభుత్వానికి కోరారు. లేనిపక్షంలో ఆందోళన తీవ్రతరం చేస్తామని ప్రభుత్వానికి హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఎ.ఎన్.యం ల అధ్యక్షులు లీలావతి, కార్యదర్శి వెంకటమ్మ, కమిటీ సభ్యులు మల్లమ్మ, వైదేవి పుష్ప, కవిత తదితరులు పాల్గొన్నారు.

## కోర్టు ద్వారానే భూ తగాదాలకు పరిష్కారం

- జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్



**నారాయణపేట జిల్లా బ్యూరో, డిసెంబర్ 23 (జనంసాక్షి) :** ప్రజావాణిలో వచ్చే ఫిర్యాదులకు ప్రాధాన్యత ఇచ్చి తక్షణమే పరిష్కరించాలని జిల్లా ఎస్పి యోగేష్ గౌతం అధికారులను ఆదేశించారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో బాగంగా వివిధ సమస్యలపై వచ్చిన ఫిర్యాదులను జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఎస్పీ యోగేష్ గౌతమ్ బాధితుల నుండి 6 ఫిర్యాదులను స్వీకరించారు.వాటిని చట్టప్రకారం పరిశీలించవలసిందిగా సిఐ, ఎస్సైలకు సూచించారు. భూ తగాదాలకు సంబంధించి ఎలాంటి సమస్యలు ఉన్న కోర్టు ద్వారానే పరిష్కరించుకోవాలని లేదా సామరస్యంగా మాట్లాడుకొని సమస్యలు పరిష్కరించుకోవాలని, ఏలాంటి ఆవేశాలకు లోనుకారాదు అని ఫిర్యాదుదారులకు ఎస్పీ సూచించారు. బాధితులు తీసుకొవచ్చే ఎలాంటి ఫిర్యాదులు పెండింగ్లో ఉంచరాదని వాటిని వెంటనే చట్ట ప్రకారం పరిష్కరించాలని ఫోన్లో మాట్లాడి సంబంధిత అధికారులకు సూచించారు. శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా ప్రజా సమస్యల పరిష్కారానికి పోలీస్ శాఖ నిరంతరం పని చేస్తుందని, పోలీసులు ప్రజల మన్ననలు పొందే విధంగా విధులు నిర్వర్తించి వారికి సరైన న్యాయం అందించి భరోసా, భద్రత కల్పించాలని సూచించారు. ప్రస్తుతం అధునాతన టెక్నాలజీ పెరుగుతున్నందున సైబర్ నేరాలు కూడా పెరుగుతు న్నాయి. కావున ప్రజలు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని అత్యవసర సమ యంలో డయల్ 100 లేదా 1930 కి కాల్ చేసి సమాచా రం ఇవ్వాలని ఎస్పీ కోరారు.

## రైతే ధర నిర్ణయించే రోజులు రావాలి



**వనపర్తి టౌన్, డిసెంబర్ 23 (జనంసాక్షి) :** రైతు ఆరుగాలం కష్టపడి పంట పండిస్తే, పండించిన పంటలకు పెట్టుబడులు పెరుగుతున్నాయి, దిగుబడులు తగ్గుతున్నాయని, రైతే ధర నిర్ణయించే రోజు రావాలని కోరుతూ వనపర్తి మార్కెట్ యార్డులో జాతీయ రైతు దినోత్సవం సందర్భంగా రైతులను కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు వేముల శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో రైతులను సన్మానించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సబ్బు బిళ్ళ, అగ్గిపుల్ల తయారు చేసేవారు ధరను పెంచేస్తున్నారు ఎందుకు ప్రభుత్వాలు అడ్డు చెప్పడం లేదు నష్టాలు వస్తున్నాయని ధర పెంచి అమ్మిన ప్రభుత్వాలు వారికి సహకారం అందజేస్తున్నాయన్నారు. రైతు వద్దకే వచ్చి పంట కొనుగోలు చేసే రోజులు రావాలి రైతులు పంట అమ్ముకునేందుకు ఏ విధంగా చర్యలు తీసుకుంటే వారికి లాభసాటిగా ఉంటుందో చూడాలి. ఈ కార్యక్రమంలో వనపర్తి మండల కిసాన్ సెల్ అధ్యక్షుడు రామేశ్వర్ రెడ్డి, పెద్దమందడి కిసాన్ సెల్ అధ్యక్షుడు సుదర్శన్ రెడ్డి, గణపురం కిసాన్ సెల్ అధ్యక్షుడు బాల్ రెడ్డి, గోపాల్పేట కిసాన్ సెల్ అధ్యక్షుడు గోవర్ధన్ రెడ్డి, రాముల యాదవ్ నరేందర్, రామచంద్రయ్య రైతులు తదితరులు పాల్గొన్నారు.


## లక్ష్యం ఉంటేనే జీవితంలో ముందడుగు

### పీర్జాదిగూడ నగర మేయర్ అమర్ సింగ్



**బోడుప్పల్, డిసెంబర్ 23 (జనంసాక్షి) :** పీర్జాదిగూడ కార్పొరేషన్ పరిధిలోని బుద్దానగర్ రోడ్డు నెం 3 లోని భాష్యం ఉన్నత పాఠశాలలో 14వ వార్షికోత్సవాన్ని ఎంతో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ఫీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ అమర్‌సింగ్, భాష్యం పాఠశాలల జోనల్ ఇంచార్జ్ అంకమరావు, పాఠశాల ప్రధానోపాన్నాయురాలు స్వర్ణకుమారిలు ముఖ్య అథిదులుగా విచ్చేసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్య క్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి విద్యార్థి జీవిత లక్ష్యాన్ని ఏర్పర్చుకొని తదనుగుణంగా సాధన చేసి విజయం సాధించాలని సందేశాన్ని ఇచ్చారు. అనంతరం పాఠశాల ప్రధ్యా ప్రధానో పాధ్యాయురాలు స్వర్ణకుమారి పాఠశాల 2024-2025 విద్య సంవత్సర నివేదిక వినిపించి విద్యార్థినీ విద్యార్థులకు సర్వతోముఖాభి వృద్ధి కోసం భాష్యం పాఠశాల పెద్ద పీట వేస్తుందని విన్నవించారు. వివిధ రకాల ఆటల పోటీల్లో విజయం సాధించినవారికి, విద్యా సంవత్సరంలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థిని విద్యార్థులకు బహుమతులు అందజేశారు.అనంతరం విద్యార్థినీ, విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహూతులను విశేషంగా ఆకట్టుకున్నాయి.

## అంధకారంలో మొగుడంపల్లి



**మొగుడంపల్లి, డిసెంబర్ 23 (జనంసాక్షి) :** సంగారెడ్డి జిల్లా మొగుడంపల్లిలో అంధకారం నెలకొంది. కొన్ని రోజులుగా గ్రామంలో వీధి దీపాలు వెలగకపోవడంతో రాత్రి వేళల్లో గ్రామ ప్రజలు ఇబ్బందులు దుర్కొంటున్నారు. రాష్ట్ర ప్రభుత్వం కోట్లు వెచ్చించి నూతన మండలంగా ఏర్పాటైన మొగుడంపల్లిలో సుందరీ కరణ కోసం డివైడర్లు విద్యుత్ దీపాలు ఏర్పాటు చేయడం జరిగింది. అయినప్పటికీ గ్రామపంచాయతీ సిబ్బంది, పంచాయతీ ప్రత్యేక అధికారి నిర్లక్ష్యంతో గత వారం రోజుల నుండి విద్యుదీపాలు వెలగడం లేదు. ఎన్నిసార్లు పంచాయతీ అధికారుల దృష్టికి తీసుకెళ్లిన ఏలాంటి స్పందన లేదు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ తో పాటు పంచాయతీ అధికారులు స్పందించి వెంటనే విద్యుత్ దీపాలు వెలిగేలా చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు. వీధి దీపాలతో పాటు పారిశుద్ధ్యం పట్టించుకోని అధికారులపై చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు డిమాండ్ చేశారు.

## జిహెచ్ఎంసి బడ్జెట్ రూ.8,440 కోట్ల బడ్జెట్

- 2025-26కు స్టాండింగ్ కమిటీ ఆమోదం




**హైదరాబాద్, డిసెంబర్ 23 (జనంసాక్షి) :** 2025-26 ఆర్థిక సంవత్సరానికి జీహెచ్ఎంసీ రూ. 8,440 కోట్లతో ప్రవేశపెట్టిన బడ్జెట్ అంచనా ప్రతిపాదనలను సోమవారం జరిగిన ప్రత్యేక బడ్జెట్ సమావేశంలో స్టాండింగ్ కమిటి ఆమోదించింది. నగర మేయర్ గద్వాల్ విజయలక్ష్మి అధ్యక్షతన జరిగిన ప్రత్యేక బడ్జెట్ సమావేశానికి జీహెచ్ఎంసీ కమీషనర్ ఇలంబర్తి, స్టాండింగ్ కమిటీ సభ్యులు బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్, మహమ్మద్ ముజఫర్ హుస్సేన్, మహమ్మద్ ఖదీర్, మన్నె కవితా రెడ్డి, మహమ్మద్ రషీద్ ఫరాజుద్దిన్, ఉప్పలపాటి శ్రీకాంత్, సబిహ బేగం, చింతల విజయ శాంతి, కంది శైలజ, అడిషనల్ కమిషనర్లు శివ కుమార్ నాయుడు, గీతా రాధిక, సుభద్ర దేవి, నళిని పద్మావతి, వేణుగోపాల్ రెడ్డి, సత్యనారాయణ, పంకజ, సరోజ, అశోక్ సామ్రాట్, రఘు ప్రసాద్, చంద్ర కాంత్ రెడ్డి, యాదగిరి రావు, జోనల్ కమిషనర్లు అపూర్వ చౌహాన్, అనురాగ్ జయంతి, రవికిరణ్, వెంకన్న, ఉపేందర్ రెడ్డి, ఎగ్జామినర్ ఆఫ్ అకౌంట్స్ వెంకటేశ్వర్ రెడ్డి, ఫైనాన్స్ అడ్వైజర్ శరత్ చంద్ర, సిసిపి శ్రీనివాస్, చీఫ్ వెటర్నరీ అబ్దుల్ వకీల్, సి.ఇ మెయింటెనెన్స్ భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. బడ్జెట్ పై స్టాండింగ్ కమిటీ సమావేశంలో విస్తృతంగా చర్చించి ఆమోదించారు. పలు విభాగాలకు సంబంధించి అడిగిన సభ్యుల సందేహాలను ఆయా అధికారులు నివృత్తి చేశారు. రాజేందర్ రెడ్డి, గ్రామ వివిధ యువ సంఘాలు పాల్గొన్నారు.

## ప్రజా ప్రభుత్వంపై ప్రతిపక్షాలు బురదజల్లే ప్రయత్నాన్ని మానుకోవాలి

- జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి

**బాలానగర్, డిసెంబర్ 23 (జనంసాక్షి) :** కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి కేవలం ఏడాది మాత్రమే పూర్తయిందని, ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేసి ప్రజా ప్రభుత్వంగా పేరు పొందుతున్న కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రతిపక్షాలు బురదజల్లే చేస్తున్నాయని, ఇది మంచి పద్ధతి కాదని, ఈ పద్ధతిని మానుకోవాలని జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి సూచించారు. సోమవారం బాలనగర్ మండల కేంద్రంలోని ఎంపీడీవో సమావేశం మందిరంలో కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని ప్రసంగించారు. కాంగ్రెస్ ప్రజా పాలనలో అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందజేయడం జరుగుతుందని అన్నారు. సినీ నటుడు అల్లు అర్జున్ వ్యవహారంపై ప్రతిపక్షాలు ప్రభుత్వంపై బురద జల్లే ప్రయత్నం చేస్తున్నాయని మండిపడ్డారు. అల్లు అర్జున్ అంటే తనకు కూడా ఇష్టమేనని, బాధ్యతారహితంగా వ్యవహరించని కారణంగానే ప్రభుత్వం చట్టం ప్రకారం ముందుకు వెళ్తుందని అన్నారు. బాలానగర్ మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన సుమారు 50 లబ్ధిదారులకు షాదీ ముబారక్, కళ్యాణ లక్ష్మి చెక్కులను ఆయన అందజేశారు. అనంతరం బాలనగర్ మండలంలోని దేవుని గుట్ట తండా, తిమ్మారెడ్డిపల్లి గ్రామాలకు సంబంధించిన బీటీ రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ గుమ్మల్ల అశ్విని రాజేశ్వర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు మామిడిగుట్ట శంకర్ నాయక్, సీనియర్ నాయకులు కేవీఎస్ఆర్ వెంకట్ రెడ్డి, భుజ్యా నాయక్, వెంకటేశ్వర్ రెడ్డి, సాదు వెంకట్ రెడ్డి, తాసిల్దార్ శ్రీనివాస్ రెడ్డి ఎంపీడీవో అనిల్ కుమార్ రెడ్డి, డిప్యూటీ తాసిల్దార్ నిఖితా రెడ్డి, హరి సింగ్, దత్తాత్రేయ, వెంకట్ నాయక్, నందీశ్వర్, యువజన కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఉపాధ్యక్షుడు ప్రవీణ్ కుమార్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# సింగరేణి విశ్రాంత ఉద్యోగుల ఆధ్వర్యంలో సింగరేణి డే వేడుకలు

(ప్రత్యేక ప్రతినిధి / జనంసాక్షి)





సింగరేణి సంస్థ స్థాపించబడి 135సంవత్సరాలు నిండిన సందర్భంగా మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కొర్రెముల సుప్రభాత్ టౌన్ షిప్ లో 136 వ సింగరేణి ఆవిర్భావ దినోత్సవం వేడుకలు, సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ సర్వసభ్య సమావేశం దండంరాజు రాంచందర్ రావు అధ్యక్షత జరిగింది. ఈ సమావేశంలో అసోసియేషన్ ఉప ప్రధాన కార్యదర్శి ఆళవందార్ వేణు మాట్లాడుతూ దాదాపు 30, 40 సంవత్సరాలు కష్టపడి దేశానికి వెలుగు నిచ్చిన రిటైర్డ్ కార్మికులకు తక్కువ పెన్షన్, తగిన వైద్య సౌకర్యాలు ఉండటం వలన చాలా బాధ పడుతున్నారని, తెలిపారు. కావున బొగ్గు యాజమాన్యాలు, ప్రభుత్వాలు కనీస పెన్షన్ 15,000 రూపాయలు చెల్లించాలని, అన్నిరకాల అపరిమిత వైద్య సేవలు అందించాలని సమావేశం తీర్మానించారు. ఈ సమావేశంలో సుదూర ప్రాంతాల నుంచి దాదాపు 200 మంది హాజరైనారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు దండంరాజు రాంచందర్ రావు, ప్రధాన కార్యదర్శి బుపెల్లి బానయ్య, ఉప ప్రధాన కార్యదర్శి ఆళవందార్ వేణు మాధవ్, ఉపాధ్యక్షులు బంగారి రాజయ్య,

కంచె బీరయ్య, సలహాదారులు టి.ఉమాకార్, ఆర్గనైజింగ్ కార్యదర్శులు ఎస్.నర్సింగ్ రావ్, గీసా కనకయ్య, కార్యవర్గ సభ్యులు జి.వి.రాజీ రెడ్డి, లక్ష్మీ నారాయణ, ఎం.రాజా నర్సు, ఏ.ప్రభాకర్, అరుల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.అలాగే సీనియర్ సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయిస్ బుచ్చిరెడ్డికి భీష్మ అవార్డ్ ప్రకటించి శాలువా తో సత్కరించారు.

# ఫిక్స్ డ్ వేతనాలు ఇచ్చేంతవరకు పోరాటం ఆగదు

మల్దకల్, డిసెంబర్ 23(జనంసాక్షి)







ఆశా వర్కర్ల కు ఫిక్స్ డ్ వేతనాలు ఇచ్చేంత వరకు ఆశా వర్కర్ ల పోరాటం ఆపబోమని తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షురాలు పి.జయలక్ష్మి అన్నారు.ఆశా వర్కర్ల సమస్యల పరిష్కారం కోసం చేపట్టిన రాష్ట్ర వ్యాప్త బస్సు జాత సోమవారం గద్వాల కు చేరిన సందర్భంగా పాత బస్టాండ్ లోని వైయస్ఆర్ చౌరస్తా ముందు ఏర్పాటు చేసిన బహిరంగ సభలో పాల్గొని ప్రసంగించారు.
ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఫిబ్రవరిలో జరిగే బడ్జెట్ సమావేశాలలోనే ఆశా కార్యకర్తలకు ఫిక్స్ డు వేతనం 18000 గా నిర్ణయించి అమలు చేయాలని,పిఎఫ్, ఈయస్ఐ,ఉద్యోగ భద్రత కల్పించి రిటైర్మెంట్ బెనిఫిట్స్ సౌకర్యం కల్పించాలని తదితర డిమాండ్లతో బస్సు జాతాను నిర్వహిస్తున్నామని తెలిపారు. తెలంగాణ రాష్ట్రాన్ని ఆరోగ్య తెలంగాణగా మార్చడం కోసం క్షేత్రస్థాయిలో విస్తృత సేవలు అందిస్తున్న ఆశా కార్యకర్తలను విస్మరిస్తే సహించేది లేదని అన్నారు.గత కొన్ని సంవత్సరాలుగా ఆశా వర్కర్లు చేసిన సంఘటిత పోరాటాల ఫలితంగానే 200 రూపాయల నుంచి 9,500 వరకు వేతనాలు పెరిగాయని అన్నారు.తమ యూనియన్ ఆధ్వర్యంలో ఆశా కార్యకర్తల సమస్యల పరిష్కారం కోసం అనేక పోరాటాలు చేసామని, పోరాటాల సందర్భంగా ఆశ వర్కర్ల సమస్యలను పరిష్కరిస్తామని ప్రభుత్వం, అధికార యంత్రాంగం హామీ ఇచ్చిందని,కానీ ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ఉద్యోగ భద్రత కల్పించకుండా ఆశ వర్కర్లపై ఆధనపు పని భారాలు మోపుతూ ఇబ్బందులకు గురి చేస్తున్నదని విమర్శించారు. గత 20 సంవత్సరాలుగా పనిచేస్తున్న ఆశా కార్యకర్తలను కొత్తగా పరీక్షలు వ్రాయలని ఒత్తిడి తీసుకురావడం సమంజసంకాదని విమర్శించారు.ఫిబ్రవరిలో జరిగే బడ్జెట్ సమావేశాలలో ఇచ్చిన హామీల అమలుకు చర్యలు తీసుకోకపోతే దీర్ఘకాలిక ఉద్యమానికి సిద్ధమవుతామని హెచ్చరించారు.ఈనెల 31 న నిర్వహించే బహిరంగ సభతో బస్సు జాతా ముగుస్తుందని ఈ సభలో భవిష్యత్ కార్యాచరణ ప్రకటిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్ల యూనియన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పద్మమ్మ,సునీత, సిఐటియు జిల్లా కార్యదర్శి వీవీ నరసింహ,జిల్లా ఉపాధ్యక్షుడు ఉప్పేర్ నరసింహ,మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు ఘట్టన్న,ఆశా వర్కర్లు కాంతమ్మ,లక్ష్మి,మాధవి చెన్నమ్మ,సరస్వతి,యశోద తదితరులు పాల్గొన్నారు.

# ఏసుక్రీస్తు బోధనలు సర్వమానవాళికి మార్గదర్శకం

మెదక్ ఎం ఎల్ ఏ మైనంపల్లి రోహిత్ రావు

మెదక్ జిల్లా బ్యూరో, డిసెంబర్ 23( జనం సాక్షి):





మెదక్ జిల్లా అల్ప సంఖ్యాక వర్గాల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మెదక్ పట్టణంలోని మాయ గార్డెన్ లో సోమవారం క్రిస్టమస్ సెలబ్రేషన్స్-2024 వేడుకలను ఘనంగ్గా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు ముఖ్యఅతిథిగా హాజరై కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా మెదక్ నియోజకవర్గ శాసనసభ్యులు మైనంపల్లి రోహిత్ రావు మాట్లాడుతూ క్రీస్తు సోదరులకు క్రిస్టమస్ శుభాకాంక్షలు తెలిపారు. ఏసుక్రీస్తు బోధనలు సర్వమానవాళికి మార్గదర్శకం అన్నారు. గత పాలకులు 10 సంవత్సరాలుగా మెదక్ నియోజకవర్గ అభివృద్ధి పట్టించుకోలేదని కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన సంవత్సరం కాలంలోనే 30 కోట్లతో మెదక్ చర్చిని అభివృద్ధి చేసినట్లుగా వివరించారు. గత పాలకులు మెదక్ జిల్లా అభివృద్ధికి కన్నెత్తి కూడా చూడలేదని, అధికారంలోకి వచ్చిన సంవత్సర కాలంలోనే నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో ముందు ఉంచామన్నారు మన రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు మెదక్ జిల్లాకు వస్తున్నట్లుగా వివరించారు. ఈ కార్యక్రమంలో మెదక్ మున్సిపల్ చైర్మన్ చంద్రపాల్, మైనార్టీ సంక్షేమ అధికారి జమ్లా నాయక్, తాసిల్దార్ లక్ష్మణ్ బాబు పాల్గొన్నారు.

# కాలుష్యకారక పరిశ్రమలను ఎత్తివేయాలి

ప్రజల ప్రాణాలను కాపాడాలి

బాలనగర్ తహసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా

బాలానగర్ డిసెంబర్ 23 (జనంసాక్షి)



ప్రకృతి పర్యావరణం ధ్వంసం అవుతున్నదని, ప్రజలు తమ సహజమైన జీవితానికి దూరం అవుతున్నారని, గ్రామీణ ప్రాంతాల్లో నెలకొన్న కాలుష్య పరిశ్రమల వలన ప్రజా ఆరోగ్యం రోజురోజుకు క్షీణించిపోతుందని, ప్రభుత్వం, సంబంధిత అధికారులు స్పందించి బాలానగర్ మండలంలోని కాలుష్యకారక పరిశ్రమలను వెంటనే ఎత్తివేయాలని బహుజన నిర్మాణ సమితి (బి ఎన్ ఎస్) పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు ముద్దం శ్రీనివాస్ యాదవ్ డిమాండ్ చేశారు. సోమవారం బాలనగర్ తాసిల్దార్ కార్యాలయం ముందు శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో స్థానిక ప్రజలు మహిళలతో కలిసి ధర్నా నిర్వహించారు. అనంతరం తహసిల్దార్ కు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ బాలానగర్ మండల కేంద్రంతో పాటు పరిసర గ్రామాలలో ఏర్పడిన పరిశ్రమల వల్ల కాలుష్యం రోజురోజుకు పెరిగిపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. రైతులు పొలాల్లో వేసుకున్న పంటలు పండక, దిగుబడులు రాక నష్టాల పాలవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సివిల్ కో జంపెక్స్, వినాయక తదితర క్రషర్ మిషన్ల వల్ల కలిగే నష్టం అంతా ఇంతా కాదని, ప్రజలు, జంతువులు సమస్త మానవాళి కాలుష్యం బారిన పడి జీవనం గడపాల్సిన పరిస్థితి దాపురించిందని అన్నారు. పరిశ్రమలు వెదజలుతున్న కాలుష్యం వల్ల వాయు కాలుష్యం, జల కాలుష్యం, నీటి కాలుష్యం వల్ల వందల ఎకరాలు పంటలు దెబ్బ తింటున్నాయని, అనేకమంది రోగాల బారిన పడి మృత్యువాత పడుతున్నారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. బాధితులకు ఇప్పటివరకు ఎలాంటి నష్టపరిహారం చెల్లించకుండా సంబంధిత పరిశ్రమలు కోట్ల రూపాయలు లాభాలు నడుస్తున్నాయని ఆయన పేర్కొన్నారు.
ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం స్పందించి కాలుష్య కారక పరిశ్రమలను ఎత్తివేసి ఈ ప్రాంత ప్రజలకు న్యాయం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. లేనిపక్షంలో తమ పార్టీ ఆధ్వర్యంలో భవిష్యత్తులో ఆందోళన కార్యక్రమాలు ఉధృతం చేస్తామని ఆయన హెచ్చరించారు. ఈ ధర్నా మల్లేష్, చిన్నయ్య, లక్ష్మయ్య, నర్సింహారెడ్డి, యాదయ్య, యాదగిరి, యాదమ్మ, మల్లమ్మ, అనిత, సుజాత పాల్గొన్నారు.

# గంజాయి, మత్తు పదార్థాల నియంత్రణకు పటిష్ట చర్యలు

వరంగల్ జిల్లా కలెక్టర్ డా సత్య శారదాదేవి

వరంగల్ ప్రతినిధి, డిసెంబర్ 23 (జనంసాక్షి)





జిల్లాలో మత్తు పదార్థాలు, మారకద్రవ్యాల నిరోధకాన్ని సమిష్టి కృషిచేసి యువత విద్యార్థుల భవిష్యత్తును కాపాడాలని జిల్లాకలెక్టర్ డా సత్య శారద కోరారు.
సోమవారం జిల్లా కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ కాన్ఫరెన్స్ హాలులో మత్తు పదార్థాల నియంత్రణపై డిసిపి రవీందర్ తో కలసి సంబంధిత శాఖల అధికారులతో మత్తు పదార్థాల నియంత్రణ పై ఆయా శాఖల సమన్వయ సమావేశాన్ని నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గంజాయి, మత్తు పదార్థాల నియంత్రణకు పటిష్టమైన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు.
యువత చెడు వ్యసనాలకు గురి కాకుండా చూడాలని అన్నారు.విద్యాసంస్థల సమీపంలో కిరాణా షాపుల వేదికగా గంజాయి ఇతర మత్తు పదార్థాల విక్రించుటకు అనుమానస్పద ప్రాంతాలలో నిఘా వేసి తరచూ పెట్రోలింగ్ చేయాలని డీసీపీ రవీందర్ కి సూచనలు చేశారు . జిల్లాలో ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ కాలేజీలలో ఎన్ ఎస్ ఎస్ వాలంటీర్లు గా విద్యార్థిని విద్యార్థినులను ఏర్పాటు చేసి వారిని తరచు కాలేజీ విద్యార్థుల ప్రవర్తన నియమాల్ని పసిగడుతూ ఏదైనా అనుమానం వచ్చినట్లయితే వారిని గుర్తించి కౌన్సిలింగ్ ఇప్పించే ఇలా చర్యలు తీసుకోవాల్సిందిగా ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ అధికారి (ఇంచార్జ్)
మాధవ రావును ఆదేశించారు.జిల్లాలో మారు మూల ప్రాంతాల రైతులు వారు వేసే పంటలతో పాటు గంజాయిని పెంచకుండా ఏవైనా చర్యలు తీసుకునేందుకు తరచూ తనిఖీలు నిర్వహించి ఏదైనా అనుమామస్పదమైన రైతులు ఉన్నాయి ఐతే కౌన్సిలింగ్ ఇప్పించాలని జిల్లా వ్యవసాయ అధికారి అనురాధ కి సూచించారు.ఈ కార్యక్రమంలో వరంగల్ ,నర్సంపేట ,ఆర్డిఓలు,సత్యాపాల్ రెడ్డి, ఉమారాణి, డిసిపి ఈస్ట్ జోన్ రవీందర్, ఏసిపిలు మామునూర్ తిరుపతి,సైదులు, కిరణ్ కుమార్, జిల్లా వైద్యశాఖ అధికారి సాంబశివరావు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ఇంటింటికి మంచినీరు అందించడమే లక్ష్యం

ఎమ్మెల్యే బొజ్జు పటేల్

ఖానాపూర్ డిసెంబర్ 23 (జనంసాక్షి)



ఇంటింటికి మంచినీరు అందించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యం అని ఎమ్మెల్యే వెడ్మా బొజ్జు పటేల్ అన్నారు. సోమవారం నియోజకవర్గ కేంద్రంలో నూతన త్రాగునీటి పైప్ లైన్ పనులకు భూమి పూజ చేసిన సందర్భంగా ఆయన మాట్లాడారు. అమృత్ టు పథకం లో భాగంగా నూతన త్రాగునీటి పైప్ లైన్ మంజూరు అయినట్లు తెలిపారు. మారుమూల గ్రామీణ ప్రాంతాలతో పాటు పట్టణ కేంద్రాలలోని ప్రతి పేద కుటుంబానికి మంచినీరు అందించడమే ధ్యేయమని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రాజురా సత్యం, వైస్ చైర్మన్ కావలి సంతోష్, కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు దొనికేని దయానంద్, ప్రధాన కార్యదర్శి షబ్బీర్ పాషా, పట్టణ శాఖ అధ్యక్షుడు నిమ్మల రమేష్, మండల కో ఆప్షన్ అబ్దుల్ మాజీద్, మైనార్టీ సెల్ పట్టణ శాఖ అధ్యక్షుడు షౌకత్ పాషా, నాయకులు జన్నారపు శంకర్, పరిమి సురేష్, సత్తనపల్లి పిఎసిఎస్ చైర్మన్ ఆమంద శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ మనోహర్ గౌడ్ తో పాటు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పాల్గొన్నారు

# సమగ్ర శిక్ష, ఉద్యోగుల దీక్షకు ఏలేటి మహేశ్వర్ రెడ్డి సంఘీభావం

నిర్మల్ బ్యూరో, డిసెంబర్23 (జనంసాక్షి)



నిర్మల్ జిల్లా కేంద్రంలోని ఆర్డిఒ కార్యాలయం ఎదుట తమ ఉద్యోగాలను క్రమబద్ధీకరించాలంటూ నిరవధిక దీక్ష చేపడుతున్న సమగ్ర శిక్ష ఉద్యోగులకు బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి సోమవారం సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా సమగ్ర శిక్ష, కేజీబీవీ ఉద్యోగులు నిరవధిక దీక్ష చేపడుతున్న ప్రభుత్వం మొండి వైఖరిని వీడటం లేదని మండిపడ్డారు.ముఖ్యమంత్రి వెంటనే ఉద్యోగులను క్రమబద్ధీకరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే నల్ల ఇంద్రకరణ్ రెడ్డి, బీజేపీ నాయకులు రావుల రాంనాథ్ సత్యనారాయణ గౌడ్ గారు, మల్లికార్జున్ రెడ్డి , మెడిసెమ్మె రాజు, సాగర్, ముత్యం రెడ్డి, మార గంగా రెడ్డి, వీరేష్, విజయ్ తో పాటుపాల్గొన్నారు.

# స్కిల్ సెంటర్ ప్రారంభించేందుకు ఏర్పాట్లు

మహబూబ్ నగర్ (జనం సాక్షి)



ఉద్యోగాలను సాధించడానికి, నైపుణ్యాలను పెంచుకోవడానికి తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్ నాలెడ్జి సంస్థ(టాస్క్) ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తున్న అవసరమైన స్కిల్ సెంటర్ త్వరలో ప్రారంభించేందుకు అన్ని ఏర్పాట్లు చేయాలనిజిల్లా కలెక్టర్ విజయేందిర బోయి అన్నారు. సోమవారం మహబూబ్ నగర్ పట్టణంలో తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్ నాలెడ్జి సంస్థ(టాస్క్) ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తున్న స్కిల్ సెంటర్ ను టాస్క్ అధికారులు, మున్సిపల్ కమిషనర్ తో కలిసి జిల్లా కలెక్టర్ పరిశీలించారు. గ్రామీణ ప్రాంత నిరుద్యోగ యువతకు దిగ్గజ సంస్థల్లో ఉద్యోగ అవకాశాలు కల్పించడానికి అవసరమైన నైపుణ్యాలు కల్పించడం, ఆంగ్లంలో మాట్లాడడం, మౌఖిక పరీక్షలు ఎదుర్కొనేలా శిక్షణ ఇచ్చేందుకు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కేంద్రం ద్వారా టెక్నికల్, నాన్ టెక్నికల్ కోర్సుల్లో శిక్షణ ఇవ్వనున్నట్లు వివరించారు.

# ప్రజావాణి దరఖాస్తులు త్వరగా పరిష్కరించాలి



జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద..

వరంగల్ ప్రతినిధి : డిసెంబర్ 23 (జనం సాక్షి)

వరంగల్ జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ స్వీకరించిన దరఖాస్తులను పరిత గిట్టిన అధికారులు పరిష్కరించాలని కోరారు. ప్రజావాణిలో అదనపు కలెక్టర్ జి.సంధ్యారాణి, డియా ర్వో విజయలక్ష్మి, వరంగల్ ,నర్సంపేట ఆర్డీవోలు సత్యపాల్ రెడ్డి, ఉమరాణి, జెడ్పీ సీఈవో రామ్ రెడ్డిలు పాల్గొన్నారు. ప్రజావాణి లో మొత్తం దరఖాస్తులు 163 రాగా వాటిని సంబంధిత శాఖల అధికారులకు ఎండార్స్ చేస్తూ ప్రజల సమస్యల పై వచ్చిన దరఖాస్తులకు ముందు ప్రాధాన్యత ఇచ్చి పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.
రెవెన్యూ భూ సంబంధిత సమస్యలు, ఉద్యోగ ఉపాధి అవకాశాలు, వ్యవసాయ, మార్కెటింగ్,బ్యాంక్ సమస్యల పై దరఖాస్తులు వచ్చాయి వాటిని పరిష్కరించేందుకు సంబంధిత శాఖల అధికారులకు ఎండార్స్ మెంట్ చేస్తూ పరిష్కరించేందుకు వీలున్న సమస్యలను త్వరగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ సంబంధిత జిల్లా అధికారులను ఆదేశించారు. ఈ ప్రజావాణి కార్యక్రమానికి కలెక్టరేట్ సూపర్డెంట్ శ్రీకాంత్, వ్యవసాయ శాఖ అధికారి అనురాధ, డిసివో నీరజ, డీపీఓ కల్పన ldm రాజు, జిల్లా ఉపాధి శాఖ అధికారి ఉమా రాణి తదితరులు పాల్గొన్నారు.

# తాడిచర్లలో అంగన్వాడీ టీచర్ల కొరత

ఎనిమిది సెంట్టర్లకు నలుగురే టీచర్లు

ఇబ్బంది పడుచున్న గర్భిణీ మహిళలు

మల్హర్, డిసెంబర్ 23 (జనంసాక్షి)



భూపాలపల్లి జిల్లా మల్హర్ మండల కేంద్రమైన తాడిచర్ల గ్రామం లో ఎనిమిది అంగన్వాడీ కేంద్రాలు ఉండగా టీచర్లు మాత్రం నాలుగురు మాత్రమే ఉన్నారు. ఒక్కొక్క అంగన్వాడీ టీచరకు అదనపు సెంటర్ భాద్యతలు అప్పగించారు. ఈ విధంగా వేరే అంగన్వాడీ సెంటర్ ఇంచార్జి ఇవ్వడం వలన ఇబ్బంది పడుచున్న అంగన్వాడీ టీచర్లు. అంగన్వాడీ సెంటర్ లో పిల్లలకు,గర్భిణీలకు, బాలింతలకు గవర్నమెంట్ పంపిణి చేసే అన్ని అందిస్తున్న ఈ అదనపు బాధ్యత తో అంగన్వాడీ టీచర్లకు తలకు మించిన భారం అవుతుంది అని ఆవేదన చెందుతున్నారు. ఒక్క అంగన్వాడీ టీచర్ రెండు సెంటర్లలో పూర్తి స్థాయిలో పని చెయ్యలేక పోవుచున్నారు. ఇకనైనా పూర్తి స్థాయిలో అంగన్వాడీ టీచర్లను కేటాయించాలి అని స్థానికులు కోరుచున్నారు. సంబంధిత అధికారులు అంగన్వాడీ టీచర్లను సద్దుబాటు చెయ్యాలి అని గ్రామస్తులు కోరుచున్నారు.ఇంచార్జి అంగన్వాడీ సెంటర్ల కు అయలే దిక్కు అన్నా చందనంగా మారింది.కొన్ని అంగన్వాడీ సెంటర్లకు బోర్డు కూడ లేదు చేతి రాత తో నెట్టుకోస్తున్న వైనం! ఇప్పటికైనా అంగన్వాడీ సూపెర్వైజర్ దృష్టి సారించాలని పలువురు కోరుచున్నారు. మండలం లోని ప్రతి అంగన్వాడీ సెంటర్లను పర్యవేక్షణ చెయ్యాలిసిన అవసరం ఉంది అని స్థానికులు కోరుచున్నారు.

# గంగాధర పోలీసుస్టేషన్ ను తనిఖీ చేసిన కరీంనగర్ పోలీస్ కమీషనర్ అభిషేక్ మొహంతి

కరీంనగర్ బ్యూరో, డిసెంబర్ 23 (జనంసాక్షి) :



కరీంనగర్ కమీషనరేట్ పరిధిలోని గంగాధర పోలీసుస్టేషన్ ను సోమవారం రోజు కరీంనగర్ పోలీస్ కమీషనర్ అభిషేక్ మొహంతి ఆకస్మిక తనిఖీ చేసారు. హాజరులో ఉన్న సిబ్బందితో మాట్లాడారు. వారు చేస్తున్న విధులు తెలుసుకుని పోలీస్ స్టేషన్ లో గల పెండింగ్ కేసులపై సమీక్ష చేసారు. వాటికి గల కారణాలు తెలుసుకుని, త్వరితగతిన వాటిని పూర్తి చేయాలనీ సూచించారు. విసిబుల్ పోలీసింగ్ పై ప్రత్యేక దృష్టి పెట్టాలని, గ్రామాలను సందర్శించి ప్రజలతో మాట్లాడాలన్నారు. పోలీసుస్టేషన్ పరిధిలోని ప్రతీ గ్రామానికి పోలీసు సిబ్బందిని కేటాయించాలని సూచించారు. రౌడీ షీటర్లు, హిస్టరీ షీటర్ల పై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి వారి కదలికలను ఎప్పటికప్పుడు గమనించాలన్నారు. ప్రతి నెల వారికి సంబందించిన నూతన సమాచారం ఎప్పటికప్పుడు సేకరించి నమోదు చేసుకోవాలన్నారు. సైబర్ నేరాల బారిన పడకుండా పోలీస్ స్టేషన్ పరిధిలోని గ్రామ ప్రజల్లో అవగాహన పెంచాలన్నారు. పెండింగ్ వారెంట్ల అమలు చేయాలన్నారు. గంజాయి రవాణా, అక్రమ ఇసుక రవాణా , పి.డి.ఎస్. బియ్యం, పేకాట వంటి వాటిపై ఉక్కుపాదం మోపాలన్నారు. ఈ కార్యక్రమంలో గంగాధర పోలీసుస్టేషన్ ఎస్.హెచ్.ఓ. ఎస్సై నరేందర్ ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# భూ భారతితో భూ సమస్యలు పరిష్కారం

- ఎమ్మెల్యే బాలు నాయక్

**చందంపేట, డిసెంబర్ 23 (జనంసాక్షి) :** రైతు దినోత్సవానికి పురస్కరించుకొని నేడు చందంపేట మండల పరిధిలోని కంబాలపల్లి గ్రామంలో రైతు వేదిక వద్ద నిర్వహించిన భూ సమస్యలపై భూభారతి చట్టం 2024 రూపకర్త సునీల్, లచ్చిరెడ్డితో కలిసి రైతులతో ముఖాముఖి కార్యక్రమంలో పాల్గొన్న దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ దేవరకొండ నియోజక వర్గంలో ఉన్న రైతుల భూమి సమస్యల గురించి రెవెన్యూ అధికారులతో సర్వే చేయించి, బ్లాక్‌లో ఉన్న భూములను పట్టాలు చేయిస్తాను. "ఈ భూభారతి కొత్త చట్టం ప్రవేశపెట్టడం ద్వారా తెలంగాణ రాష్ట్రంలో యాజమాన్యపు హక్కులున్న ఒక కోటి 52 లక్షల ఎకరాల భూములకు సంబంధించిన వివరాలను భద్రపరచడమే కాకుండా అర్హులైన ప్రతి భూ యజమాని హక్కులను కాపాడటానికి చట్టాన్ని సమర్థవంతంగా పూర్తి స్థాయి ఉపయోగపడే చట్టాన్ని తీసుకొచ్చిందని విశ్వాసం కల్పించాం అన్నారు. లక్షల కోట్లు రూపాయలు అప్పు చేసి కూడా సాగునీటి ప్రాజెక్ట్‌లను పూర్తి చేయలేదని దుయ్యబట్టారు. వేల కోట్ల రూపాయలు ఖర్చు చేసినా ఒక్క ఆయకట్టుకు సాగునీరు ఇవ్వలేకపోయారని ఎమ్మెల్యే బాలు నాయక్ ఆరోపించారు. ఈ కార్యక్రమంలో ఆర్‌ఎస్‌ఎఫ్ చైర్మెన్ సునీల్ కుమార్, అధ్యక్షులు లచ్చి



రెడ్డి,దేవరకొండ మార్కెట్ కమిటీ చైర్మన్ నాయిని జమున మాధవ రెడ్డి, నల్గొండ పార్లమెంట్ కోఆర్డినేటర్ సిరాజ్ ఖాన్, సీపీఐ రాష్ట్ర నాయకులు పల్లా నర్సింహా రెడ్డి, మాజి మార్కెట్ కమిటీ చైర్మన్ ముక్కామల వెంకటయ్య గౌడ్, పీఏసీఎస్ చైర్మెన్ డాక్టర్ వెణుదర్ రెడ్డి,మాజి జడ్పీటిసి బుజ్జి లచ్చిరాం నాయక్,మాజి ఎంపీపీలు ముత్యాల సర్వయ్య, గోవింద్,బిక్కు నాయక్,మండల పార్టీ అధ్యక్షులు బధ్య నాయక్, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొంతినేని వెంకటేశ్వర్ రావు తదితరులు పాల్గొన్నారు.

# మహిళల ఆర్థిక అభివృద్ధికి ప్రభుత్వం చేయూత

- డాక్టర్ మట్టా దయానంద్ స్పష్టం

**కల్లూరు, డిసెంబర్ 23 (జనంసాక్షి) :** తెలంగాణ రాష్ట్రంలో అధికార కాంగ్రెస్ ప్రజాప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోమహిళల ఆర్థిక అభివృద్ధి,సంక్షేమం కోసం అనేక పథకాలు ప్రవేశపెట్టి అమలు చేస్తుందని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ స్పష్టం చేశారు. సోమవారం కల్లూరు పట్టణ పరిధిలోని విద్యానగర్ రోడ్‌లో క్రిస్మస్ పర్వదినం సందర్భంగా సత్తుపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీసేవాదళ్ అధ్యక్షులు పాపబత్తిని నగేష్, నాయకులు ఉబ్బన దేవదాస్ ఆధ్వర్యంలో దాతలు మిత్రుల ఆర్థిక సహకారంతో వృద్ధులు పేద మహిళలకు చీరలు పంపిణీ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్, కల్లూరు ఏఎంసీ చైర్మన్ భాగం నీరజాదేవి, పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి సుమారు 50 వేల రూపాయల విలువ కలిగిన చీరలను 230 మంది మహిళలకు పంపిణీ చేశారు . ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో డాక్టర్ మట్టా దయానంద్ మాట్లాడారు. నూతన సంవత్సరంలో వృద్ధులు వికలాంగులకు అందించే ఆసరా పింఛన్లను ప్రభుత్వం పెంచేందుకు శ్రీకారం చుట్టిన నట్లు తెలిపారు. ఉపాధి హామీ ,వ్యవసాయ కూలీపనులు చేపట్టే మహిళలకు సంవత్సరానికి 12వేల రూపాయలు అందించనున్నట్లు తెలిపారు. త్వరలోనే తొలి విడత 6వేలరూపాయలు మహిళ వ్యవసాయ



కూలీల ఎకౌంట్లో జమ చేయనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ముందుగా క్రిస్మస్ పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు.ప్రజలంతా సుఖ సంతోషాలతో జీవించాలని కోరారు. ఇదే సందర్భంలో నిర్వా కమిటీ ఆధ్వర్యంలో డాక్టర్ మట్టా దయానంద్ , ఏఎంసీ చైర్మన్ భాగం నీ రజాదేవి తోపాటు పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులను శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ నాయకులు కల్లూరు ఏఎంసీ చైర్మన్ భాగం నీరజ ప్రభాకర్ చౌదరి, నియోజకవర్గ సేవాదళ్ అధ్యక్షులు పాపబత్తిని నగేష్,సీనియర్ నాయకులు పసుమర్తి చంద్రరావు, ఏనుగు సత్యం బాబు, మాజీ సర్పంచ్ లక్కినేని కృష్ణ, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఆళ్లకుంట నరసింహారావు, భాగం ప్రభాకర్, బొల్లం రామారావు, తక్కెళ్ళ పాటి దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ రాజ్యమంటేనే పేదల ప్రభుత్వం

- టేకులపల్లిలో ఇందిరమ్మ మోడల్ గృహ నిర్మాణానికి శంకుస్థాపన
- ఇల్లు లేని నిరుపేదలకు మంచి అవకాశం
- ఎమ్మెల్యే కోరం
- మెటీరియల్ విషయంలో లబ్ధిదారులు మోసపోవద్దు
- జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్



**టేకులపల్లి, డిసెంబర్ 23 (జనంసాక్షి) :** ప్రజాపాలన ఇందిరమ్మ రాజ్యమంటే పేదల ప్రభుత్వమని ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య అన్నారు. టేకులపల్లిలో తహసిల్దార్ కార్యాలయం ప్రాంగణంలో ఇందిరమ్మ మోడల్ గృహ నిర్మాణానికి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్, ఎమ్మెల్యే కోరం కనకయ్య సోమవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఎమ్మెల్యే కోరం కనకయ్య మాట్లాడుతూ ఇల్లు లేని రేకు లిల్లు, పక్కా ఇల్లు లేనటువంటి నిరుపేదలందరికీ ఇందిరమ్మ ఇల్లు ప్రభుత్వం కల్పించడం మంచి అవకాశం అని అన్నారు. గత ప్రభుత్వం పేదలను, నిరుపేదలను, రైతులను, మహిళలను మోసపూరిత వాగ్దానాలు చేసిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ నాగ భవాని, ఎంపీడీవో రవీందర్రావు, ఎంపీఓ జక్కుల గణేష్ గాంధీ, హౌసింగ్ డిఈ వెంకటేశ్వర్లు, హౌసింగ్ ఏఈ, తాసిల్దార్, ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది, జిల్లా కాంగ్రెస్ నాయకులు కోరం సురేందర్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు భూక్య దేవా నాయక్, కాంగ్రెస్ నాయకులు ఈది గణేష్, బండ్ల రజిని తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ గ్రీవెన్స్ డేలో పలు ఫిర్యాదులను పరిశీలించిన ఎస్పీ



**నల్లగొండ బ్యూరో, డిసెంబర్ 23 (జనంసాక్షి) :** ప్రతి సోమవారం ప్రజల సౌకర్యార్థం నిర్వహించే గ్రీవెన్స్ డే లో బాగంగా సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన దాదాపు 45 మంది అర్జీదారులతో నేరుగా మాట్లాడి తమ సమస్యలను తెలుసుకొని సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడి పూర్తి వివరాలు సమర్పించాలని ఆదేశించారు.ఈ సందర్భంగా ఎస్పీ శరత్ చంద్ర పవార్ మాట్లాడుతూ ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడం లక్ష్యంగా ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామని అన్నారు. ఎవరైనా చట్టవ్యతిరకమైన చర్యలు చేస్తూ శాంతి భద్రతలకు భంగం కలిగించే వారి పట్ల కటినంగా వ్యవహరించాలని అన్నారు. బాధితుల ప్రతి ఫిర్యాదును ఆన్‌లైన్‌లో పొందుపరుస్తూ నిత్యం పర్యవేక్షణ చేస్తున్నట్లు తెలిపారు.

## మూతబడిన స్కౌట్ బిల్డింగ్‌ను తెరిపించాలి



**నల్లగొండ రూరల్, డిసెంబర్ 23 (జనంసాక్షి) :** నల్గొండ పట్టణంలోని ప్రకాశం బజార్లో మూతబడిన స్కౌట్ బిల్డింగ్ ను తెరిపించాలని సీనియర్ స్కౌట్ బ్యాండ్ మాస్టర్ ములకల నరహరి డిమాండ్ చేశారు. సోమవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో గ్రీవెన్స్ డే లో జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠికి వినతిపత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్కౌట్ బిల్డింగ్ లేకపోవడంతో నూతనంగా స్కౌట్ నేర్చుకునేందుకు ఉత్సాహం ఉన్న విద్యార్థులకు ఆ అవకాశం లేకుండా పోయిందని వెంటనే కలెక్టర్ చొరవ తీసుకొని స్కౌట్ బిల్డింగ్ ను తెరిపించాలని కోరారు.స్కౌట్ గైడ్స్ ఇన్చార్జిగా ఉన్న ఈ కరుణాకర్ యాదవ్ తన పదవీకాలం పూర్తయినప్పటికీ ఇంకా పదవిలో కొనసాగుతూ పైరవీలు చేసుకొంటూ స్కౌట్ గురించి ఆలోచన చేయడం లేదని అతనిపైన చర్య తీసుకోవాలని కోరారు.దీనిపై వెంటనే స్పందించిన జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి,డీఈవో బిక్షపతికి తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

## భద్రాద్రి స్టేడియంలో ఘనంగా సింగరేణి 134వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**మణుగూరు, డిసెంబర్ 23 (జనంసాక్షి) :** దేశంలోని ప్రముఖ బొగ్గు పరిశ్రమలలో ఒకటైన సింగరేణి, తన 133 ఏళ్ల సుదీర్ఘ ప్రయాణంలో అనేక పురోగతులను సాధించి బొగ్గు ఉత్పత్తి రంగంలో కీలక పాత్ర పోషిస్తోంది. తెలంగాణ రాష్ట్రానికి ఆదాయ వనరుగా సింగరేణి ప్రధాన భూమిక పోషిస్తోంది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ (ఎస్ సి సి ఎల్) 134 వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. సోమవారం భద్రాద్రి స్టేడియంలో ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు ముఖ్యఅతిథిగా ఇన్చార్జి జిఎం వెంకట రామారావు జెండా ఆవిష్కరణ చేసి అందరికీ సింగరేణి దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం స్టేడియం లో ఏర్పాటుచేసిన స్టాల్స్ ను సందర్శించారు. సింగరేణి ప్రధాన కార్యాలయంలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించగా, ఉద్యోగులు, కార్మికులు, వారి కుటుంబ సభ్యులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉత్తమ ఉద్యోగులుగా ఎంపికైన వారికి పురస్కారాలు అందించారు. సాంస్కృతిక కార్యక్రమాలు భాగంగా ఆటలు పాటలు నృత్యాలు మిమిక్రీలతో కార్మిక కుటుంబాలను అలరించారు. ఈ కార్యక్రమంలో మణుగూరు ఏరియా సేవ అధ్యక్షురాలు దుర్గం సుమతి రామచందర్, ఎస్ఓటు జిఎం డి.శ్యామ్ సుందర్, డిజిఎం(పర్సనల్) ఎస్. రమేశ్, ఏజిఎం (సివిల్) డి. వెంకటేశ్వర్లు, డివై.సిఎంఓ శ్రీమతి మేరీ కుమారి, యూనియన్ నాయకులు వై రాంగోపాల్, వి కృష్ణం రాజు కె శ్రీనివాస్ పిబి అవినాష్ సింగు శ్రీనివాస్, ఉన్నతాధికారులు, ఇల్లందు లేడీస్ క్లబ్ సభ్యులు, సేవ సభ్యులు, సింగరేణియులు, వారి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల్లో కాంగ్రెస్ ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలి

- ఖమ్మం డివిజన్ కమిటీ సమావేశంలో నున్నా నాగేశ్వరరావు




**ఖమ్మం, డిసెంబర్ 23 (జనంసాక్షి) :** అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ ఇచ్చిన హామీలను కాలయాపన లేకుండా అమలు చేయాలని సీపీఎం పార్టీ ఖమ్మం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. సోమవారం పార్టీ జిల్లా కార్యాలయంలో పార్టీ ఖమ్మం డివిజన్ కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి పది నెలలు గడుస్తున్న రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయాల్సిన ఆరు గ్యారెంటీలు అమల్లో పేదలకు గృహ నిర్మాణ పథకం వితంతువులు, వృద్ధులు వికలాంగులు పెన్షన్లు పెంపుదల ఊసే లేదన్నారు. డబల్ బెడ్ రూమ్ దళిత బంధు ఇతర సంక్షేమ పథకాలు అమలు వైఫల్యం వల్లే కేసీఆర్ ప్రభుత్వం ను. ఎన్నికల్లో ఓడించారని కాంగ్రెస్ ప్రభుత్వం కూడా పేదలకు ప్రాధాన్య ఇవ్వడం లేదని అన్నారు. క్షేత్రస్థాయిలో ప్రజా సమస్యలను గుర్తించి ప్రజలను కదిలించి పోరాటాలకు సిద్ధం కావాలని అన్నారు. 60 డివిజన్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై తీర్మానాలు చేసి డివిజన్ అభివృద్ధి కోసం భవిష్యత్తు పోరాటాలకు మహాసభ నాంది కావాలని ప్రజా పోరాటాల లో ప్రజలు భాగస్వామ్యం కావాలని ఆయన పిలుపునిచ్చారు . ఖమ్మం అసెంబ్లీ పరిధిలో స్థానిక సమస్యలపై పోరాటాలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు యర్రా శ్రీకాంత్, ఖమ్మం డివిజన్ కార్యదర్శి వై.విక్రం, పార్టీ జిల్లా కమిటీ సభ్యులు ఎంఏ. జబ్బార్, ఎస్.నవీన్ రెడ్డి, దొంగల తిరుపతిరావు, షేక్ మీరా సాహెబ్, పార్టీ మండల కార్యదర్శులు భుక్యా శ్రీనివాసరావు, బోడపట్ల సుదర్శన్, షేక్.నాగులు మీరా, బత్తిని ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఏసుక్రీస్తు బోధనలు ప్రపంచ మానవాళికి ఆదర్శం..

- క్రిస్మస్ ప్రేమ విందులో పాల్గొన్న ఎమ్మెల్యే మందుల



**తుంగతుర్తి, డిసెంబర్ 23 (జనంసాక్షి) :** ఏసుక్రీస్తు బోధించిన ప్రేమ కరుణ త్యాగం. ఆయన చూపిన బోధన ప్రపంచ మానవాళికి ఆదర్శప్రాయం గా నిలిచిందని స్థానిక శాసన సభ్యులు మందుల సామేలు అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర ఫంక్షన్ హాల్ లో రాష్ట్ర ప్రభుత్వం తరఫున క్రిస్మస్ సంబరాల్లో భాగంగా నియోజకవర్గ స్థాయిలో ప్రేమ విందు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే పాల్గొని మాట్లాడారు. క్రీస్తు ఆశీస్సులు అందరిపై ఉండాలని అన్నారు. ఆయన చూపిన మార్గంలో పయనించాలని అన్నారు. అనంతరం పాస్టర్.... ప్రత్యేక ప్రార్థన నిర్వహించిన అనంతరం ఎమ్మెల్యే తదితరులు క్రిస్మస్ కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపి విందులో పాల్గొన్న క్రిస్టియన్ సోదరులకు భోజనాలు వడ్డించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి నల్లగొండ జిల్లా డిసిసిబి డిసిఎంఎస్ డైరెక్టర్ తుంగతుర్తి సింగల్ విండో చైర్మన్ గుడిపాటి సైదులు, జెడ్పి సీఈవో అప్పారావు,తాహసిల్దార్ పి .దయానంద్, ఎంపీడీవో శేషు కుమార్‌తో పాటు ఎనిమిది మండలాల తాహసిల్దార్ లు, ఎంపీడీవో లు, సింగిల్ విండో చైర్మన్లు, తిరుమలగిరి మున్సిపల్ చైర్మన్ చాగంటి అనసూయ, కాంగ్రెస్ పార్టీ జిల్లా మహిళా కమిటీ అధ్యక్షురాలు తిరుమల ప్రగడ అనురాధ కిషన్ రావు,మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి, శాలిగౌరారం మార్కెట్ కమిటీ చైర్మన్, వెంకట్ రెడ్డి,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దొంగరి గోవర్ధన్, పట్టణ అధ్యక్షుడు ఉప్పుల రాంబాబు యాదవ్, వివిధ మండలాల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు, పాసర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఓటర్ జాబితా ప్రత్యేక సవరణ

**నల్లగొండ బ్యూరో, డిసెంబర్ 23 (జనంసాక్షి) :** జనవరి 1, 2025 ఆధారంగా తయారు చేస్తున్న ఓటరు జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమంలో భాగంగా తప్పులు లేని ఓటరు జాబితాను రూపొందించాలని నల్గొండ జిల్లా ఓటరు జాబితా పరిశీలకురాలు,రాష్ట్ర బీసీ వెల్ఫేర్ కమిషనర్ బి.బాలమాయాదేవి ఆదేశించారు. సోమవారం ఆమె నల్గొండ జిల్లా కలెక్టర్ ఛాంబర్ లో ప్రత్యేక ఓటరు జాబితా పై జిల్లా కలెక్టర్ ఇలాత్రిపాఠి,అదనపు, కలెక్టర్, ఆర్డీవోలు, తహసిల్దారులతో సమీక్షించారు. ఓటరు జాబితా ప్రత్యేక సవరణ పై నిర్వహించే సమావేశాలనన్నింటిని వెబ్ సైట్ లో ఉంచాలని చెప్పారు. ఫోటో ఓటరు గుర్తింపు కార్డులు చాలా ముఖ్యమని, కార్డులు నాణ్యతగా ఉండేలా చూసుకోవాలని, కార్డులలో ఒకరి ఫోటో బదులు ఇంకొకరి ఫోటో రాకుండా జాగ్రత్తగా పరిశీలించాలని ఆదేశిస్తూ మాదిరి ఫోటో ఓటరు గుర్తింపు కార్డును పరిశీలించారు.ఓటరు జాబితా లో ఎలాంటి తప్పులు లేకుండా పోలింగ్ కేంద్రం వారిగా పరిశీలన చేయాలని,ముఖ్యంగా ఓటరు జాబితాలో మార్పులు,చేర్పులు, తొలగింపులపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని చెప్పారు.ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు జనవరి 6 ,2025 న తుది ఓటరు జాబితా ప్రచురించేందుకు అవసరమైన అన్ని చర్యలు చేపట్టాలన్నారు. ఈ సందర్భంగా ఓటరు జాబితాపై వచ్చిన అభ్యంతరాలు,వాటి పరిష్కారం తదిత అంశాలపై ఆమె సమీక్షించారు. జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ ఓటరు



జాబితా సవరణ,తుది జాబితా తయారు లో భాగంగా పోలింగ్ కేంద్రాల వారిగా తనిఖీ చేస్తున్నామని, అలాగే ఓటరు జాబితాలో తొలగింపులు, మార్పులు, చేర్పులపై తనతో పాటు,డిఆర్ఓ సైతం పరిశీలన చేయడం జరుగుతున్నదని తెలిపారు. అదనపు కలెక్టర్ జే. శ్రీనివాస్, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, డిఆర్ఓ అమరేందర్,ఆర్డీవోలు ఎస్.రమణారెడ్డి,వై.అశోక్ రెడ్డి, వెంకటేశ్వర్లు, సంబంధిత తహసిల్దార్లు ఈ సమీక్ష సమావేశానికి హాజరయ్యారు.

## క్రిస్‌మస్ వేడుకల్లో దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్



**దేవరకొండ, డిసెంబర్ 23 (జనంసాక్షి) :** దేవరకొండ పట్టణ పరిధిలోని సాయి శివ ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన ముందస్తు క్రిస్ మస్ వేడుక కార్యక్రమంలో దేవరకొండ శాసనసభ్యులు నేనావత్ బాలు నాయక్ ముఖ్య అతిథిగా హాజరై, కేక్ కట్ చేసి నియోజక వర్గ క్రిస్టియన్ సోదర సోదరమణులకు క్రిస్‌మస్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణలో సర్వమతాలకు సమానమైన సంపూర్ణ రక్షణ కల్పించడం ప్రజా ప్రభుత్వ విధానమని తెలిపారు. నిన్ను నువ్వు ప్రేమించినట్టుగానే పొరుగువారిని కూడా ప్రేమించమని క్రీస్తు ప్రబోధనల్లో సమస్త అంశాలు సంక్షిప్తమై ఉన్నాయని అన్నారు.విద్య, వైద్యం విషయంలో క్రిస్టియన్ మిషనరీలు ప్రభుత్వాలతో పోటీ పడి నిరుపేదలకు సేవలు అందిస్తూ అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నాయని అభినందించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహా, ఆర్డిఓ రమణా రెడ్డి, డీఎస్పీ గిరి బాబు,మాజీ మున్సిపల్ చైర్మన్ వడ్త్య దేవేందర్ నాయక్, యువజన కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు కొర్ర రాంసింగ్ నాయక్, తహశీల్దార్ కిరణ్ కుమార్,సీఐ నరసింహులు,ఎస్ ఐ అజ్మీరా రమేష్ నాయక్,ఎంపిడిఓ లు డానియల్ ,పాస్టర్లు,దళిత క్రిస్టియన్ల నాయకులు ప్రభు, జాను , క్రిస్టియన్ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఐదేళ్లకే చేతికి డబ్బులు



స్టాక్ మార్కెట్లు, మ్యూచువల్ ఫండ్స్ వంటి పెట్టుబడులు రిస్క్‌తో కూడుకున్నవని చెప్పొచ్చు. ఇక్కడ గ్యారెంటీ రిటర్న్స్ ఏం ఉండవు. రిస్క్ తీసుకొని పెట్టుబడులు పెట్టాల్సి ఉంటుంది. అయితే.. రిస్క్ లేకుండా స్థిరంగా రాబడి అందించే వాటిల్లో బ్యాంకు ఫిక్స్‌డ్ డిపాజిట్ల గురించి ప్రధానంగా చెప్పుకోవాలి. లాంగ్ టర్మ్ డిపాజిట్లపై ఆకర్షణీయ స్థాయిలో వడ్డీ రేట్లు ఉంటాయి. ఉద్యోగానికి రిటైర్మెంట్ ఇచ్చిన తర్వాత ఆర్థిక ఇబ్బందులు అనేవి తప్పవు. నెలనెలా జీతం రాకుంటే.. అంతకు ముందులా జీవితం అంత సాఫీగా సాగక పోవచ్చు. అందుకే.. సంపాదించే వయసులోనే ఇతర ఆదాయ వనరుల గురించి ఆలోచించు కోవాలి. డబ్బుల్ని పొదుపు చేసి.. పెట్టుబడులు పెట్టడం కూడా ఇందులో భాగమే. ఇక యువత కాస్త రిస్క్ కోరుకుంటుంది కానీ.. అదే సీనియర్ సిటిజెన్ల విషయానికి వస్తే.. ఎక్కువగా రిస్క్ తీసుకోరు. అందుకే.. ఇక్కడ కేంద్ర ప్రభుత్వ పథకాలు లేదా బ్యాంక్ ఫిక్స్‌డ్ డిపాజిట్లు మంచి ఆప్షన్ అని చెప్పొచ్చు. ఇక్కడ ఎలాంటి రిస్క్ ఫ్యాక్టర్ ఉండదు. నిర్దిష్ట వడ్డీ రేట్ల ప్రకారం రాబడి అంచనా వేస్కోవచ్చు. మార్కెట్ తో ఇక్కడ ఎలాంటి సంబంధం ఉండదని చెప్పొచ్చు.

ఇంకా సాధారణ ప్రజల కంటే సీనియర్ సిటిజెన్లకు వడ్డీ రేట్లు కాస్త అధికంగానే ఉంటాయి. బ్యాంకుల్ని బట్టి వడ్డీ రేట్లు మారుతుంటాయి. మరోవైపు సీనియర్ సిటిజెన్లకు ప్రీ మెచ్యూర్ విత్‌డ్రాయల్ నిబంధనలు కూడా పెద్దగా వర్తించవు. అంటే గడువుకు ముందు డబ్బులు తీసుకుంటే పెనాల్టీ పడకపోవచ్చు. ఇది కూడా బ్యాంకుల్ని బట్టి వేర్వేరుగా ఉంటుంది.

షార్ట్ టర్మ్ డిపాజిట్లతో పోలిస్తే దీర్ఘకాలంలో ఫిక్స్‌డ్ డిపాజిట్లపై వడ్డీ ఎక్కువ ఉంటుంది. ఇంకా ఐదేళ్ల ఫిక్స్‌డ్ డిపాజిట్ విషయానికి వస్తే.. ఇక్కడ పెట్టుబడులపై పాత పన్ను విధానంలో భారీగా పన్ను మినహాయింపు పొందొచ్చు. ఆర్థిక సంవత్సరంలో గరిష్ఠంగా రూ. 1.50 లక్షల వరకు ఆదా చేసుకునే వెసులుబాటు ఉంటుంది. ఇప్పుడు ఐదేళ్ల డిపాజిట్ వడ్డీ రేట్లు ఏ బ్యాంకులో ఎలా.. రూ. 10 లక్షలు జమ చేస్తే ఎంతొస్తుందో తెలుసుకుందాం. ప్రముఖ ప్రైవేట్ బ్యాంక్.. యెస్ బ్యాంకులో సీనియర్ సిటిజెన్లకు ఐదేళ్ల ఎఫ్‌డీపై వడ్డీ రేటు 8 శాతంగా ఉంది. ఇక్కడ 10 లక్షలు డిపాజిట్ చేస్తే.. మెచ్యూరిటీకి రూ. 3,95,179 వడ్డీ వస్తుంది. డీసీబీ బ్యాంకులో వడ్డీ రేటు 7.90 శాతంగా ఉంది. ఇక్కడ రూ. 3,90,238 వడ్డీ వస్తుంది.

యాక్సిస్ బ్యాంక్, ఫెడరల్ బ్యాంకు, ఇండస్‌ఇండ్ బ్యాంకుల్లో ఐదేళ్ల డిపాజిట్‌పై సీనియర్లకు వడ్డీ రేట్లు 7.75 శాతం చొప్పున ఉండగా.. రూ. 10 లక్షలు జమ చేస్తే.. వడ్డీ ఐదేళ్లకు రూ. 3,82,817 వస్తుంది. ఆర్బీఎల్ బ్యాంకులో 7.6 శాతంగా ఉండగా.. ఇక్కడ వడ్డీ రూ. 3,75,427 వస్తుంది. ఎస్బీఐ, ఐసీఐసీఐ, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకుల్లో వడ్డీ రేట్లు 7.50 శాతంగా ఉండగా.. ఇక్కడ 10 లక్షలపై ఐదేళ్లకు చేతికి రూ. 3,70,469 వడ్డీ వస్తుంది.

# మ్యూచువల్ ఫండ్స్‌పై లోన్లు.. వడ్డీ రేట్లు, ఈఎంఐ ఎంత?

సాధారణంగా మనకు అత్యవసరంగా డబ్బులు కావాలంటే బ్యాంకుల్లో లోన్ల కోసం చూస్తుంటాం. లేదా షేర్లు, మ్యూచువల్ ఫండ్స్ వంటి యూనిట్స్ విక్రయిస్తుంటాం. అయితే ఇలాంటి ఇబ్బంది లేకుండా.. షేర్లు లేదా మ్యూచువల్ ఫండ్స్‌పైనా లోన్లు తీసుకోవచ్చు. ఇక్కడ కూడా బ్యాంకుల్లో వడ్డీ రేట్లు వేర్వేరుగా ఉంటాయి. టాప్ బ్యాంకుల్లో వీటి గురించి చూద్దాం. మనకు ఎప్పుడైనా కాస్త పెద్ద మొత్తంలో డబ్బు అవసరం పడితే.. ఫ్రెండ్స్ లేదా బంధువుల్నో అడుగుతుంటాం. అక్కడా దొరక్కపోతే చాలా మంది బ్యాంక్ లోన్ల కోసం చూస్తాం. అయితే బ్యాంకుల్లో కొన్ని సార్లు లభించకపోతే.. అప్పుడు మన దగ్గర ఉన్న షేర్లు లేదా మ్యూచువల్ ఫండ్స్ యూనిట్స్ విక్రయించడం చూస్తుంటాం. అయితే ఇక్కడ వీటిని అమ్మకుండానే డబ్బులు పొందొచ్చు తెలుసా. షేర్లు లేదా మ్యూచువల్ ఫండ్స్‌పైనా లోన్లు పొందే వెసులుబాటు ఉంది. వీటిని అమ్మకుండానే లోన్లు పొందొచ్చు. ఇంకా ఇది ఓవర్ డ్రాఫ్ట్‌లానే పనిచేస్తుందని చెప్పొచ్చు. మీకు వచ్చిన డబ్బులపై మాత్రమే వడ్డీ పడుతుంది. అయితే ఇలా అన్ని బ్యాంకులు లోన్లు ఆఫర్ చేయవు. కంప్యూటర్ ఏజ్ మేనేజ్‌మెంట్ సొల్యూషన్ ప్రైవేట్ లిమిటెడ్‌లో రిజిస్టర్ అయిన బ్యాంకుల్లోనే ఇలా రుణాలు పొందొచ్చు. ఇప్పుడు మనం దేశంలోని టాప్ బ్యాంకుల్లో ఇలా మ్యూచువల్ ఫండ్స్‌పై లోన్ తీసుకుంటే.. రూ. 10 లక్షలపై మూడేళ్ల వ్యవధికి వడ్డీ రేట్లు ఎలా ఉన్నాయి.. ఈఎంఐ ఎంత పడుతుందనేది తెలుసుకుందాం.

ఇక్కడ స్టాక్స్ లేదా మ్యూచువల్ ఫండ్స్ తాకట్టుపెట్టి లోన్లు పొందడం అన్నమాట. దీనినే షేర్లు లేదా సెక్యూరిటీస్‌పై రుణం అని పిలుస్తారు. ఇలా ఐసీఐసీఐ బ్యాంకులో 3 సంవత్సరాల వ్యవధికి రూ. 10 లక్షల లోన్ తీసుకుంటే వడ్డీ రేటు 11.50 శాతంగా ఉంది. నెలకు ఈఎంఐ రూ. 32,976 పడుతుంది.

యాక్సిస్ బ్యాంకులో చూస్తే వడ్డీ రేటు 11.49 శాతంగా ఉంది. మూడేళ్ల వ్యవధికి రూ. 10 లక్షల లోన్ తీసుకుంటే ఇక్కడ ఈఎంఐ రూ. 32,971 గా ఉంది. కోటక్ మహీంద్రా బ్యాంకులో వడ్డీ రేట్లు 8.50 శాతం నుంచి ప్రారంభం అవుతున్నాయి. ఇక్కడ రూ. 10 లక్షల లోన్‌పై మూడేళ్లకు చూస్తే ఈఎంఐ రూ. 31,568 పడుతుంది.



బ్యాంక్ ఆఫ్ బరోడాలో వడ్డీ రేట్లు 9.90 శాతం నుంచి మొదలవుతున్నాయి. ఇక్కడ 3 సంవత్సరాలకు చూస్తే.. రూ. 10 లక్షలపై ఈఎంఐ రూ. 32,220 గా ఉంది. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో వడ్డీ రేట్లు 10.05 శాతం నుంచి ప్రారంభం అవుతున్నాయి. ఈఎంఐ రూ. 32,291 గా ఉంది. అతిపెద్ద ప్రైవేట్ బ్యాంక్ అయిన హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకులో వడ్డీ రేట్లు 10.08 శాతంగా ఉన్నాయి. ఇక్కడ ఈఎంఐ రూ. 33,305 గా ఉంది. ఇక నాన్ బ్యాంకింగ్ ఫైనాన్షియల్ కంపెనీల విషయానికి వస్తే.. టాటా క్యాపిటల్, ఎస్ఎంఎఫ్‌జీ ఇండియా క్రెడిట్, ఐఐఎఫ్ఎల్ ఫైనాన్స్ వడ్డీ రేట్లు 8 నుంచి 10 శాతం నుంచి ప్రారంభమవుతున్నాయి. వీటిల్లో ఈఎంఐ వరుసగా రూ. 31336, రూ. 31800, రూ. 32267 చొప్పున పడుతున్నాయి.

# 5 శాతం వడ్డీకే రూ. 3 లక్షల వరకు లోన్.. రూ. 15 వేలు సాయం.. కేంద్ర ప్రభుత్వ స్కీమ్!

కుల, చేతి వృత్తులపై ఆధారపడి జీవించేవారు మన దేశంలో ఇప్పటికీ పెద్ద సంఖ్యలో ఉంటారు. అయితే క్రమంగా డిమాండ్ తగ్గుతుండటంతో ఇతర పనుల వైపునకు వెళ్లుతున్నారు. ఈ క్రమంలోనే వీటిపై ఆధారపడి జీవించే వారికి అండగా ఉండేలా కేంద్ర ప్రభుత్వం గతేడాది ఒక పథకం తీసుకొచ్చింది. దీని కింద తాకట్టు లేకుండా తక్కువ వడ్డీకే లోన్లు అందిస్తుంది. ఆర్థిక సాయం చేస్తోంది. పూర్తి వివరాలు చూద్దాం.

చేతి వృత్తిదారుల్ని ఆర్థికంగా మరింత బలోపేతం చేసేందుకు.. వారికి అండగా ఉండేందుకు ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం 2023, సెప్టెంబర్ 17న నెలలో ఒక స్కీమ్ ప్రకటించిన సంగతి తెలిసిందే. ఇదే ప్రధాన మంత్రి విశ్వకర్మ యోజన (పీఎం విశ్వకర్మ స్కీమ్). చేతి వృత్తులపై ఆధారపడి జీవిస్తున్న కుటుంబాలకే ఇది వర్తిస్తుంది. మొత్తం 18 రకాల చేతి వృత్తి దారుల్ని ఈ పథకానికి అర్హులుగా గుర్తించారు.



దీంట్లో వడ్రంగులు, శిల్పకారులు, తాపీ పని చేసేవారు, వలలు, బోట్లు తయారీదారులు, పాదరక్షలు తయారు చేసేవారు, కమ్మరి, బుట్టలు అల్లేవారు, కలంకారీ, బొమ్మలు తయారు చేసేవారు, స్వర్ణకారులు, రజకులు, నాయీబ్రాహ్మణులు, దర్జీలు ఉన్నారు.

సర్టిఫికెట్ లేదా ఐడీ కార్డుల ఆధారంగా.. ఈ పథకం లబ్ధిదారుల్ని గుర్తిస్తారు. ఇక పథకంలో ఎంపికైన వారికి వారం రోజుల పాటు నిపుణులతో పలు హస్త కళారూపాల

**సర్టిఫికెట్ లేదా ఐడీ కార్డుల ఆధారంగా.. ఈ పథకం లబ్ధిదారుల్ని గుర్తిస్తారు. ఇక పథకంలో ఎంపికైన వారికి వారం రోజుల పాటు నిపుణులతో పలు హస్త కళారూపాల తయారీపై శిక్షణ అందిస్తారు. ఈ ట్రైనింగ్‌లో భాగంగా రోజుకు రూ. 500 స్టైఫెండ్ అందిస్తారు. కావాలనుకుంటే.. మరో వారం అంటే 15 రోజుల శిక్షణ కూడా తీసుకోవచ్చు.**

తయారీపై శిక్షణ అందిస్తారు. ఈ ట్రైనింగ్‌లో భాగంగా రోజుకు రూ. 500 స్టైఫెండ్ అందిస్తారు. కావాలనుకుంటే.. మరో వారం అంటే 15 రోజుల శిక్షణ కూడా తీసుకోవచ్చు.

లబ్ధిదారులకు మొదట రూ. 15 వేల సాయం అందిస్తారు. ఇది సదరు వృత్తికి సంబంధించి పనిముట్లు కొనుగోలు చేసేందుకు. సాయం అందించడం లేదా అంత విలువైన పరికరాల్ని అందిస్తారు. దాదాపు 30 లక్షల కుటుంబాలకు ఈ స్కీమ్ ప్రయోజనం చేకూర్చే అవకాశం ఉందని కేంద్ర ప్రభుత్వం.. అంచనా వేసింది. తర్వాత బ్యాంకుల ద్వారా 5 శాతం వడ్డీతో లోన్లు మంజూరు చేసేలా చర్యలు తీసుకుంటారు. అంటే మిగతా వడ్డీ బ్యాంకులకు కేంద్రం చెల్లిస్తుంది. ఇక్కడ మొదట రూ. లక్ష లోన్ వస్తుంది. 18 నెలల కాలంలో



దీనికి చెల్లిస్తే.. మళ్లీ రెండో విడతలో రూ. 2 లక్షల రుణం పొందొచ్చు. ఈ లోన్ 30 నెలల కాలంలో చెల్లించాల్సి ఉంటుంది. కళాకారులు.. తమ నైపుణ్యాలు అప్‌గ్రేడ్ చేసుకోవడం సహా టూల్‌కిట్ ఇన్సెంటివ్, డిజిటల్ ట్రాన్సాక్షన్స్, మార్కెటింగ్‌ను ప్రోత్సహించేందుకు వీలుగా ఈ లోన్లు మంజూరు చేస్తారు. లబ్ధిదారుల వయసు 18 సంవత్సరాల నిండి ఉండాలి. ఇంకా గత అయిదేళ్ల కాలంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి ఎలాంటి లోన్లు పొందకూడదు. ప్రభుత్వ కుటుంబాల ఉద్యోగులు కూడా అనర్హులు. కామన్ సర్వీస్ కేంద్రాలకు వెళ్లి కూడా ఈ పథకం కోసం అప్లై చేసుకోవచ్చు. ఇక క్షేత్రస్థాయిలో పరిశీలించి లబ్ధిదారుల్ని ఎంపిక చేస్తారు. అన్ని వివరాల్ని పరిశీలించిన తర్వాత సర్టిఫికెట్ వస్తుంది.

# సిరియా మాజీ అధ్యక్షుడికి షాకిచ్చిన భార్య..

ఇటీవలే అధికారం కోల్పోయిన సిరియా మాజీ అధ్యక్షుడు బషర్ అల్ అసద్‌కు ఆయన భార్య షాక్ ఇచ్చింది. ప్రస్తుతం రష్యాలో కుటుంబంతో సహా తలదాచుకుంటున్న ఆయనతో.. భార్య అస్మా అసద్ విడిపోవాలని నిర్ణయించుకుంది. ఈ క్రమంలోనే విడాకుల కోసం దరఖాస్తు చేసుకున్నట్లు తెలుస్తోంది. అయితే ఇందుకు ప్రధాన కారణం.. ఏమాత్రం స్వేచ్ఛ, సంతోషం లేకుండా మాస్కోలో ఆంక్షలతో బతకడమేనని ఆమె చెప్పినట్లు తెలుస్తోంది. ఆ పూర్తి వివరాలు ఏంటో మనం ఇప్పుడు తెలుసుకుందాం.

ఇటీవలే తిరుగుబాటుదారులు సిరియాను వారి అధీనంలోకి తీసుకోవడంతో అధ్యక్షుడు బషర్ అల్ అసద్ అక్కడి నుంచి పారిపోయారు. ముఖ్యంగా రష్యాకు వెళ్లి ప్రస్తుతం అక్కడే తలదాచుకుంటున్నారు. దేశాధ్యక్ష పదవి పోవడంతో ప్రస్తుతం అనేక ఆంక్షల మధ్య జీవనం సాగిస్తున్న ఈయనకు.. తాజాగా ఆయన భార్య షాక్ ఇచ్చింది. మాస్కోలో సంతోషంగా ఉండలేకపోతున్న ఆమె.. అసద్‌కు విడాకులు ఇవ్వాలని నిర్ణయించుకుందట. ఈక్రమంలోనే విడాకుల కోసం కూడా ఇప్పటికే దరఖాస్తు చేసుకున్నట్లు తెలుస్తోంది. ఆ పూర్తి వివరాలు ఏంటో మనం ఇప్పుడు తెలుసుకుందాం.

డిసెంబర్ 8వ తేదీన సిరియా రాజధాని డమాస్కస్‌ని తిరుగుబాటుదారులు చేజిక్కించుకోవడంతో అధ్యక్షుడు బషర్ అల్ అసద్ దేశం విడిచి పారిపోయారు. కుటుంబంతో సహా రష్యాకు వెళ్లి జీవనం సాగిస్తున్నారు. అయితే అనేక ఆంక్షలతో అక్కడ ఏమాత్రం సంతోషంగా గడపలేకపోతున్న అసద్ భార్య అస్మా అసద్.. రష్యా కోర్టులో విడాకుల కోసం దరఖాస్తు చేసుకున్నట్లు



తెలుస్తోంది. విడాకులు పొందిన వెంటనే ఆమె లండన్ వెళ్లిపోవాలని చూస్తోందట.

అస్మా ఇంగ్లాండ్ రాజధాని లండన్‌లోనే జన్మించింది. అక్కడే తన కుటుంబ సభ్యులతో కలిసి గడిపింది. చదువు కూడా అక్కడే పూర్తి చేసుకుంది. దీంతో ఆమెకు యూకేతో పాటు సిరియన్ పౌరసత్వం కూడా లభించింది. ఇలా ద్వంద్వ పౌరసత్వం కల్గిన ఈమె.. 25 ఏళ్ల వయసులో అసద్‌ను ప్రేమించి పెళ్లి చేసుకుంది. ముఖ్యంగా ఆమె జేపీ మోర్గాన్‌లో పని చేస్తున్న సమయంలో.. అసద్ లండన్‌లో చదువుకుంటున్నాడు. అక్కడే వారిద్దరూ కలుసుకోగా స్నేహం మొదలైంది. అదే ఆ తర్వాత ప్రేమగా మారడంతో.. 2000 సంవత్సరంలో పెళ్లి చేసుకుని ఒక్కటయ్యారు. ఇక ఆ తర్వాత నుంచి భర్తతో పాటు సిరియాలోనే ఉంది అస్మా అసద్.

కానీ కొన్నేళ్ల క్రితమే అస్మా అసద్‌కు బ్రెస్ట్ క్యాన్సర్ వచ్చింది. ఎన్నో చికిత్సల తర్వాత ఆమె దాని నుంచి 2019లో బయట పడింది. ఇక జీవితమంతా హాయిగా, ఆరోగ్యంగా బతకొచ్చని అనుకుంది. కానీ ఆమె ఆశ ఎంతో కాలం నిలవలేదు. ఎందుకంటే బ్రెస్ట్ క్యాన్సర్ నుంచి బయట పడిన మూడేళ్లకే ఆమెకు ల్యుకేమియా ఉన్నట్లు తెలిసింది. 2024 మే నెలలో వైద్యులు ల్యుకేమియా ఉన్నట్లు నిర్ధారించారు. ఇక అప్పటి నుంచి ఆమె చికిత్స పొందుతూనే ఉంది. ప్రస్తుతం మాస్కోలో ఉన్న ఆమె.. అస్సలే సంతోషంగా గడపలేకపోతుందట. ఈక్రమంలోనే భర్తతో విడాకులకు ధరఖాస్తు చేసుకుంది.

ఇదంతా ఇలా ఉండగా.. రష్యా అధికారులు అసద్ ఆస్తులను స్తంభింపజేశారు. 270 కిలోల బంగారంతో పాటు 2 బిలియన్ల డాలర్ల డబ్బును ఆయన వాడుకోనీయకుండా చూస్తున్నారు. ఇవి మాత్రమే కాకుండా అసద్‌కు మాస్కోలో మొత్తం 18 అపార్ట్‌మెంట్లు ఉన్నాయి.

# ఎలాన్ మస్క్ అమెరికా అధ్యక్షుడవుతారా?

నవంబరులో జరిగిన అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో డొనాల్డ్ ట్రంప్.. డెమొక్రాటిక్ అభ్యర్థి కమలా హ్యారిస్‌పై విజయం సాధించారు. రెండోసారి ఆయన వైట్‌హౌస్‌లోకి అడుగుపెట్టబోతున్నారు. అయితే, ఎన్నికల్లో ట్రంప్ గెలుపు వెనుక టెస్లా అధినేత, ప్రపంచ కుబేరుడైన ఎలాన్ మస్క్ కీలక పాత్ర పోషించారు. ఆయన ఆర్థిక సాయం చేయడమే కాదు.. ఎన్నికల ప్రచారం కూడా చేశారు. ఈ క్రమంలో తనకు బాసటగా నిలిచిన మస్క్‌కు రుణం తీర్చుకునే ప్రయత్నాలు చేస్తున్నారు ట్రంప్.



అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో గెలిచిన రిపబ్లికన్ నేత డొనాల్డ్ ట్రంప్.. జనవరి 20న ప్రమాణస్వీకారం చేయనున్నారు. ఎన్నికల సమయంలో వెన్నంటి నిలిచిన ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్‌కు తన క్యాబినెట్‌లో ట్రంప్ సముచిత స్థానం కల్పించారు. ఓ రకంగా ట్రంప్ 2.0లో మస్క్ కీలక పాత్ర పోషిస్తారనడంలో ఎటువంటి సందేహం లేదు. ఈ క్రమంలో మస్క్ గురించి ట్రంప్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఆరిజోనాలోని ఫొనిక్స్‌లో జరిగిన రిపబ్లికన్ పార్టీ సమావేశంలో ట్రంప్ మాట్లాడారు. ఏదో ఒక రోజున మస్క్ అమెరికా అధ్యక్షుడు అవుతారా? అని అడిగిన ప్రశ్నకు.. లేదు అని ట్రంప్ సమాధానం ఇచ్చారు. అందుకు కారణం ఆయన ఈ దేశంలో జన్మించకపోవడమేనని ఆయన చెప్పారు.

"అతడు అధ్యక్షుడు కాలేరు.. ఇది నేను చెప్పగలను.. అందుకు కారణం ఏంటంటే.. మస్క్ ఈ దేశంలో పుట్టలేదు" అని అన్నారు. అమెరికా పౌరుడైన ఎలాన్ మస్క్ దక్షిణాఫ్రికాలో జన్మించారు. అమెరికా రాజ్యాంగ నిబంధనలు ప్రకారం.. అధ్యక్షుడిగా పోటీచేసే వ్యక్తి ఆ దేశంలో జన్మించి ఉండాలి. ఇక, ట్రంప్ అధ్యక్షుడైనా.. అధికారం మొత్తం మస్క్ చెలాయిస్తారని డెమొక్రాట్లు విమర్శలు గుప్పిస్తున్నారు. ఈ విమర్శలకు ట్రంప్ దీటుగా బదులిచ్చారు. అలా ఎన్నటికీ జరగదని స్పష్టం చేశారు. మస్క్ షాడో అధ్యక్షుడిగా మారుతారని, ఎన్నికకాని వ్యక్తి అధికారాన్ని చెలాయిస్తాడనే ఆరోపణలను ట్రంప్ తోసిపుచ్చారు. అయితే, రిపబ్లికన్‌లలోనూ మస్క్‌పై తీవ్ర ఆగ్రహం వ్యక్తమవుతోంది. ప్రభుత్వ కార్యకలాపాలు, జీతాలకు సంబంధించి ప్రభుత్వానికి నిధులు సమకూర్చేలా జో

బైడెన్ తీసుకొచ్చిన బిల్లుకు మస్క్ సూచనతోనే ట్రంప్ మద్దతు ఇచ్చారని ఆ పార్టీలో అసమ్మతి రాజుకుంది. ఈ బిల్లు ప్రతినిధుల సభలో ఆమోదం పొందడంతో షట్‌డౌన్ గండం నుంచి అమెరికా తప్పించుకుంది. లేకుంటే అధికార మార్పిడికి కూడా సంక్లిష్టమయ్యేది నిపుణులు చెబుతున్నారు. ముందు ఈ బిల్లును ట్రంప్ తిరస్కరించారు. ప్రభుత్వ కార్యకలాపాలకు నిధులు సమకూర్చడంతో పాటు, వివిధ ఆర్థిక అంశాలను నిర్వర్తించేందుకు రెండేళ్లపాటు రుణాలపై పరిమితిని ఎత్తివేయా లంటూ ఆయన డిమాండ్ చేశారు. దీనికి అంగీకరించిన బైడెన్ యంత్రాంగం.. మార్పులు చేసి బిల్లును ప్రవేశపెట్టింది.

# రెండో పెళ్లికి రూ.5 వేల కోట్లు ఖర్చంటూ..

అమెజాన్ వ్యవస్థాపకుడు జెఫ్ బెజోస్ మరోసారి వివాహ బంధంలోకి అడుగుపెట్టబోతున్న విషయం తెలిసిందే. తన ప్రేయసి లారెన్ శాంచెజ్‌ను డిసెంబర్ 28వ తేదీన వివాహం చేసుకోనున్నట్లు అంతర్జాతీయ మీడియా కథనాలు వెలువడుతున్నాయి. కొలరాడోలోని ఆస్పెన్‌లో అతికొద్ది మంది సన్నిహితులు, కుటుంబ సభ్యుల సమక్షంలో జెఫ్ బెజోస్-లారెన్ శాంచెజ్ ఒక్కటి కానున్నట్లు సంబంధిత వర్గాలు వెల్లడించినట్లు మీడియా తెలిపింది. ఇక వీరిద్దరూ వింటర్ వండర్‌ల్యాండ్ వెడ్డింగ్ పద్ధతిలో పెళ్లి చేసుకోబోతున్నారని సమాచారం.

అమెజాన్ వ్యవస్థాపకుడు, ప్రపంచ కుబేరుల్లో ఒకరైన జెఫ్ బెజోస్ రెండో పెళ్లికి సిద్ధమైన విషయం తెలిసిందే. తన ప్రియురాలు లారెన్ శాంచెజ్ తో ఈ నెల 28న ఈ వివాహం జరగనుంది. ఈ నేపథ్యంలో పెళ్లికి చేసే ఖర్చు గురించి మీడియాలో ముమ్మర ప్రచారం జరుగుతోంది. ఏకంగా 600 మిలియన్ డాలర్లు (భారత కరెన్సీలో రూ. 5 వేలు) ఖర్చు చేయనున్నారని ప్రచారం చేస్తున్నారు. తాజాగా, ఈ ప్రచారంపై జెఫ్ బెజోస్ స్పందించారు. అందులో ఏమాత్రం నిజం లేదు, ఇదంతా తప్పుడు ప్రచారమని ఆయన ఖండించారు. "ఇది నిజం కాదు... పెళ్లికొచ్చే అతిథులు ప్రతి ఒక్కరికి ఒక్కో ఇంటిని బహుమతిగా చేస్తే తప్ప ఇంత మొత్తం ఖర్చు చేయలేరు.. మీరు చదివేవన్నీ నమ్మొద్దు.." అని ఎక్స్‌లో వెల్లడించారు.

"నిజం మనల్ని చేరకముందే అబద్ధాలు ప్రపంచాన్ని చుట్టుముడతాయి. కాబట్టి ఇలాంటి విషయాల్లో అప్రమత్తంగా ఉండాలి... తప్పుడు నివేదికలను ప్రచురించే మీడియా. మళ్లీ తిరిగి నిజం గురించి వార్తలు రాయడం ఆసక్తికరంగా ఉంటుంది." అని బిల్ అక్‌మన్ ట్వీట్‌కు రిప్లయ్ ఇచ్చారు. కాగా, లారెన్ శాంచెజ్‌తో బెజోస్‌కు గతేడాది నిశ్చితార్థం జరిగింది. కొలరాడోలోని ఆస్పెన్‌లో సన్నిహితులు, కుటుంబసభ్యుల సమక్షంలో డిసెంబరు 28న వీరి వివాహం జరగనుంది. ఈ వివాహానికి మైక్రోసాఫ్ట్ సహ-వ్యవస్థాపకుడు బిల్‌గేట్స్, లియోనార్డో డికాప్రియో, జోర్డాన్ రాణి రానియా వంటి ప్రముఖులు హాజరుకానున్నట్లు తెలుస్తోంది. దాదాపు 180 మంది పాల్గొనే ఈ వివాహం కోసం విలాసవంతమైన రెస్టారెంట్‌ను అద్దెకు తీసుకున్నట్టు అంతర్జాతీయ మీడియా కథనాలు ప్రచురించింది. గెస్టుల కోసం లగ్జరీ హోటల్స్, ప్రైవేటు విల్లాలను ముందస్తు బుకింగ్ చేసినట్లు సమాచారం.

జెఫ్ బెజోస్, లారెన్‌లు 2018 నుంచే డేటింగ్‌లో ఉండగా.. 2019లో వెలుగులోకి వచ్చింది. దీంతో తన భార్య



మెకంజీ స్కాట్‌తో విడాకులు తీసుకున్నారు. మెకంజీతో ఆయనకు నలుగురు పిల్లలు ఉన్నారు. గతేడాది మే నెలలో జరిగిన నిశ్చితార్థం సందర్భంగా 2.5 మిలియన్ డాలర్ల విలువైన పింక్ డైమండ్ ఉంగరాన్ని శాంచెజ్‌కు బెజోస్ ఇచ్చినట్లు కథనాలు వెలువడ్డాయి. గతంలో జర్నలిస్ట్‌గా పనిచేసిన 54 ఏళ్ల లారెన్.. ప్రస్తుతం దాతృత్వ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటున్నారు. ది వ్యూ, కేటీ టీవీ, ఫాక్స్ 11 వంటి ప్రముఖ అంతర్జాతీయ ఛానెల్స్‌లో రిపోర్టర్‌గానూ, న్యూస్ ప్రజెంటర్‌గా శాంచెజ్ పనిచేశారు. ఆమెకు గతంలో పాట్రిక్ వైట్‌సెల్ అనే వ్యక్తితో పెళ్లి జరగ్గా.. ఆ జంటకు ఇద్దరు పిల్లలు ఉన్నారు. నేషనల్ ఫుట్‌బాల్ లీగ్ ఆటగాడు టోనీ గోంజలెజ్‌తోనూ ఆమె ఓ బిడ్డకు జన్మనిచ్చారు. అయితే జెఫ్ బెజోస్‌కు ఇది రెండో పెళ్లి కాగా.. లారెన్ శాంచెజ్‌కు మాత్రం మూడో వివాహం.

# సమగ్ర శిక్ష ఉద్యోగుల దీక్షకు సంఘీభావం

**కరీంనగర్, డిసెంబర్ 23 (జనంసాక్షి) :**



సమగ్ర శిక్ష ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని కోరుతూ 14వ రోజు నిరసన దీక్ష చేస్తున్న సమగ్ర శిక్ష ఉద్యోగుల దీక్షాశిబిరాన్ని సందర్శించి సంఘీభావం తెలిపిన కరీంనగర్ జిల్లా ఎంప్లాయిస్ జేఏసీ చైర్మన్, టీఎన్జీవోల జిల్లా అధ్యక్షులు దారం శ్రీనివాస్ రెడ్డితో పాటు ఈ కార్యక్రమంలో టిజీఓ జిల్లా అధ్యక్షులు మడిపల్లి కాళీ చరణ్, టిఎన్జిఓ జిల్లా కార్యదర్శి సంఘం లక్ష్మణరావు, కిరణ్ కుమార్ రెడ్డి, రాగి శ్రీనివాస్, నాలుగో తరగతి ఉద్యోగుల అధ్యక్ష కార్యదర్శులు కోట రామస్వామి, శంకర్, డ్రైవర్ల సంఘం అధ్యక్షులు వెంకన్న , పెన్షన్ల సంఘం అధ్యక్షులు పెండ్యాల కేశవరెడ్డి, టీజీ ఓ నాయకులు రోహిత్, పట్టణ అధ్యక్షులు సర్దార్ హరిమిందర్ సింగ్, సహా అధ్యక్షులు ఒంటెల రవీందర్ రెడ్డి, గంగారపు రమేశ్, మాన్మిత్ సింగ్, నేరెళ్ల కిషన్ పాల్గొని వారికి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఎంప్లాయిస్ జేఏసీ చైర్మన్ దారం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, మీ సమస్యల పరిష్కారానికి ఉద్యోగుల జేఏసీ చైర్మన్ మారం జగదీశ్వర్, ఏలూరు శ్రీనివాసరావు ల ద్వారా ప్రభుత్వానికి తీసుకువెళ్లి మీ సమస్య పరిష్కరించే విధంగా కృషి చేస్తామని గత ప్రభుత్వంలో ఉద్యోగులు ఎన్నో రకాల ఇబ్బందులు పడ్డారని, జీతాలు సమయానికి రాక సివిల్ స్కోర్స్ పడిపోయి ఎన్నో రకాల బాధలు అనుభవించారని గత ప్రభుత్వంలో ప్రజలకు ప్రభుత్వ ఉద్యోగులకు మధ్య వైశ్యామ్యాలు సృష్టించి ప్రభుత్వ ఉద్యోగులపై భౌతిక దాడులకు పురి గొలిపారని, ఆశాస్త్రీయంగా జోన్ల విభజన చేశారని, 317 జీవో తీసుకొచ్చి స్థానికతను తుంగలో తొక్కారని ఈ కాంగ్రెస్ ప్రభుత్వంలో అలాంటివి జరగకుండా మొదటి తారీకు నే ఉద్యోగులకు జీతాలు ఇస్తున్నందుకు, ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం త్రీ మెన్ కమిటీ ఆర్థిక మంత్రి బట్టి విక్రమార్క అధ్యక్షతన ఏర్పాటు చేయడం యావత్తు ఉద్యోగుల జేఏసీ పిలిచి వారితో మూడు గంటలు చర్చలు జరిపి గత ప్రభుత్వ ఆర్థిక క్రమశిక్షణ లోపం వలన ప్రభుత్వ ఆర్థిక పరిస్థితి చాలా దయనీయంగా దీనంగా ఉందని మెరుగు పడగానే మీ సమస్యలన్నీ పరిష్కరిస్తానని ఒక డిఎ ని విడుదల చేసి అదే విధంగా వచ్చే మార్చినాటికి మీ సమస్యలన్నీ పరిష్కరిస్తామని చెప్పడం పట్ల ముఖ్యమంత్రి ఏనుమూల రేవంత్ రెడ్డికి ఎంప్లాయి జెఏసి పక్షాన హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ముఖ్యమంత్రి కి తెలంగాణ ఉద్యోగుల పట్ల పూర్తి అవగాహన ఉందని ఎన్నో పోరాటాలను జయించి ఎన్నో అవమానాలను భరించి ఈ స్థానం లో నిలిచారని ప్రజల కన్నీళ్లు కష్టాలు తెలిసిన వ్యక్తి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని కరీంనగర్ జిల్లా మంత్రులు పోరాట యోధుడు పొన్నం ప్రభాకర్ ద్వారా మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ద్వారా ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి మీకు న్యాయం జరిగే విధంగా కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్ష ఉద్యోగుల అధ్యక్షులు రాజి రెడ్డి, మహేష్, సమగ్ర శిక్ష ఉద్యోగులు పాల్గొన్నారు.

# ప్రజా పాలనలో రైతులకు మేలు జరిగేనా?

## పొలాలకు నీరు అందక పంట వేయలేని పరిస్థితి

**బిచ్కుంద డిసెంబర్ (జనంసాక్షి)**



ప్రజా పాలనలో ప్రతి ఒక్కరికీ న్యాయం జరుగుతుందని ప్రభుత్వం చెబుతోంది. చివరి ఆయకట్టు వరకు ఉన్న పంట పొలాలకు నీరు అందించి రైతుల కష్టాలను తీర్చుతామంటున్న పాలకులు, అధికారులు మాటల్లో తప్ప చేతల్లో చూపడం లేదని ఆరోపణలు వినిపిస్తున్నాయి. కామారెడ్డి జిల్లా బాన్సువాడ డివిజన్ పరిధిలో నస్రుల్లాబాద్ మండలం కంశెట్టిపల్లి గ్రామంలో కాలువకు పక్కనే ఉన్న పొలాలకు నీరు అందక పంటలు వేయలేని పరిస్థితి దాపురించింది. అయినప్పటికీ అధికారులు, ప్రజాప్రతినిధులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు. నసుల్లాబాద్ మండలం కంశేట్పల్లి గ్రామంలో రోడ్డు నిర్మాణ పనులు జరుగుతున్నందున రోడ్డుకు ఇరువైపులా ఉన్న రైతులకు పంటకు నిరు అందేలా కల్వర్టులు నిర్మించాల్సి ఉన్నప్పటికిని కేవలం అక్కడక్కడ నిర్మించి చేతులు దులుపుకోవడంతో మిగతా రైతులకు నీరు అందక ఇబ్బందులు పడుతున్న పరిస్థితి తలెత్తింది నిజాంసాగర్ కాలువ 25 నుండి నిత్యం నీటి సరఫరా ఉన్నప్పటికిని రోడ్డు నిర్మాణ పనులు శాపంగా మారి కల్వర్టుల నిర్మాణం లేక పంట వేసుకునే పరిస్థితి లేక రైతులు లబోదిబోమంటున్నారు. తలాపునే నీళ్లు ఉన్న చాప దూపకేడ్చినట్టు పక్కనే నీళ్లు ఉన్న పంటలు వేయలేని పరిస్థితి ఉందంటూ రైతులు మనోవేదనను అనుభవిస్తున్నారు. ఇట్టి విషయమై ఎమ్మార్వో, సబ్ కలెక్టర్ లకు పలుమార్లు వినతిపత్రం ఇచ్చినప్పటికిని ఎటువంటి లాభం లేదని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా పాలకుల స్పందించి రోడ్డుకు కల్వర్టుల నిర్మించి రైతులను ఆదుకోవాలని పలువురు రైతులు విజ్ఞప్తి చేస్తున్నారు. ప్రస్తుతం వరి నాటు పనులు ప్రారంభమైనప్పటికిని నీటి వసతులు లేక తమ పొలాలను పడితులుగా (వృధాగా) ఉంచాల్సిన పరిస్థితి వస్తుందేమో అని రైతులు కలత చెందుతున్నారు. ప్రజా ప్రతినిధులారా కాస్త పట్టించుకోండి అంటూ రైతులు వేడుకుంటున్నారు.

# బీజేపీ, కాంగ్రెస్‌లు అంబేద్కర్‌ను ఏనాడు గౌరవించలే..!

## మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్

## మంథనిలో అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం

**మంథని, (జనంసాక్షి) :**



బారత రాజ్యాంగ నిర్మాత బాబా సాహెబ్ అంబేద్కర్‌ను కాంగ్రెస్, బీజేపీలు ఏనాడు గౌరవించలేదని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ అన్నారు. పార్లమెంట్‌లో కేంద్రహెూం మంత్రి అమిత్‌షా అంబేద్కర్ గురించిమాట్లాడిన తీరును ఖండిస్తూ మంథని పట్టణంలోని అంబేద్కర్ విగ్రహానికి ఆయన పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పార్లమెంట్‌లో అంబేద్కర్ గురించి మాట్లాడిన కేంద్ర హెూం మంత్రి అమిత్ షా తన మనసులోని మాటను బయటపెట్టినట్లుగా బావిస్తున్నట్లు చెప్పారు. ఎప్పుడు అవకాశం దొరికినా బీజేపీ,కాంగ్రెస్‌లు ఓట్ల కోసం అంబేద్కర్‌ను వాడుకున్నారని, ఓట్ల తర్వాత అవమానించిన అనేక విషయాలను చూశామన్నారు. కేంద్ర హెూంమంత్రి వ్యవహారంపై ఢిల్లీలో ప్రియాంక, రాహుల్ గాంధీలు బీజేపీపై దుమ్మెత్తి పోయడానికే మళ్లీ అంబేద్కర్‌ను వాడుకుంటున్నారని ఆయన అన్నారు. అయితే మంథనిలో మాత్రం కాంగ్రెస్ నాయకులు అంబేద్కర్ గురించి మాట్లాడరని, ఆయనపేరుఎత్తరని ఎద్దేవా చేశారు. మంథనిలోని కాంగ్రెస్‌లో ఉన్న బహుజనులంతా బ్రాహ్మణులు అయ్యారని ఆయన విమర్శించారు. దేశంలోని 140 కోట్ల ప్రజలకు స్వాతంత్ర్యం ఇచ్చి ఓటు హక్కు కల్పించి ప్రజాసామ్య వ్యవస్థలో గౌరవం ఇచ్చిన మహనీయుడికి కనీస గుర్తింపు ఇవ్వకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. ఆనాడు కాంగ్రెస్ పార్టీ ఓటు హక్కు కల్పించాలంటే అనేక షరతులు పెట్టారని, అంబేద్కర్ మాత్రం అట్టడుగు వర్గాలకు కూడా ఓటు హక్కు ఉండాలని కొట్లాడి ఓటు హక్కు కల్పించారని ఆయన గుర్తు చేశారు. అంబేద్కర్ రాసిన రాజ్యంగంలోని అర్టికల్ 3 ప్రకారం తెలంగాణ సిద్దించిందని, నీళ్లు నిధులు నియామకాలు అనే నినాదం పూర్తిగా అమలు అయిందని ఆనాడు ముఖ్యమంత్రి కేసీఆర్ అంబేద్కర్‌కు గౌరవం దక్కేలా 125 అడుగుల విగ్రహాన్ని ఏర్పాటు చేశారని, ఈ చరిత్ర బీఆర్ఎస్‌కు మాత్రమే ఉందన్నారు. తమకు ఊపిరి ఉన్నంత వరకు అంబేద్కర్ అనే అంటామని, మరోటి అనమని శపతం చేస్తున్నట్లు చెప్పారు. ఎస్సీ ఎస్టీ బీసీల ఐక్యత కోసం వారి ఎదుగుదల కోసం పోరాటం చేస్తామని ఆయన ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

# రాష్ట్రస్థాయి యోగా పోటీలకు విద్యార్థులు ఎంపిక

**బిజినేపల్లి డిసెంబర్ 23 (జనంసాక్షి) :**



సీఎం కప్ రాష్ట్రస్థాయి యోగా పోటీలకు మండల కేంద్రానికి చెందిన జడ్పీహెచ్ఎస్ బాలుర పాఠశాలకు చెందిన ముగ్గురు విద్యార్థులు వంశీ, సురేష్, రాకేష్ లు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మాలతి తెలిపారు సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ ఈనెల 31 వ తారీఖున హైదరాబాద్లో జరిగే రాష్ట్రస్థాయి యోగ పోటీలకు ముగ్గురు విద్యార్థులు ఎంపిక అయ్యారని విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించి ఉన్నత శిఖరాలను అవరోధించాలని ఆమె తెలిపారు ఎంపికైన విద్యార్థులను ఆమె అభినందించారు, ఈ కార్యక్రమంలో నిరంజన్, కోచ్ శివవిద్యార్థులనుఅభినందించారు.

# సుల్తానాబాద్ శ్రీ చైతన్యలో ఘనంగా రైతుల దినోత్సవం



**సుల్తానాబాద్ (జనంసాక్షి)**

సుల్తానాబాద్ లోని శ్రీ చైతన్య పాఠశాలలో జాతీయ రైతుల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలో ముఖ్య అతిథులుగా రైతులు తొర్రికొండ ఓదెలు, కూకట్ల రాములు, విజ్జిగిరి రాజేశం, రాజమల్లు హాజరయ్యారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ నాటి వ్యవసాయానికి నేటి వ్యవసాయానికి గల తేడాను విద్యార్థులకు ఎంతో చక్కగా వివరించారు. అలాగే రైతుల గొప్పతనం గురించి పాఠశాల ప్రిన్సిపల్ మమత, ఏవో రంజిత్, డీన్ కుమార్, ప్రైమరీ ఇంచార్జ్ శ్రీలక్ష్మి, ప్రీ ప్రైమరీ ఇంచార్జ్ మానస పాల్గొని రైతుల గొప్పతనం వివరించారు.

# ప్రజావాణి దరఖాస్తులను పరిశీలించి చర్యలు తీసుకోవాలి

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి డిసెంబర్ 23 (జనం సాక్షి)**



ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను పరిశీలించి చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అధికారులకు సూచించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. భూముల సమస్యలు, రైతు రుణమాఫీ, ఇందిరమ్మ ఇళ్లు మంజూరు తదితర సమస్యలపై జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల దరఖాస్తులను కలెక్టర్ స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజావాణి లో వచ్చిన అర్జీలను ఆయా శాఖాధికారులు సాధ్యా సాధ్యాలను పరిశీలించి చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ రోజు 84 అర్జీలు ప్రజావాణిలో రావడం జరిగాయని తెలిపారు. అర్జీ దారు దరఖాస్తు పై తీసుకున్న చర్యల గురించి దరఖాస్తు దారునికి తెలియపరచాలని అన్నారు.ఇందిరమ్మ ఇండ్ల సర్వే పనులను వేగవంతం చేయాలని, ఎంపీడీఓ లు సూపర్ చెక్ చేయాలని తెలిపారు. కామారెడ్డి మున్సిపల్ ప్రాంతంలో సర్వే పనులు మందకొడిగా సాగుతున్నాయని, సర్వేను వేగవంతం చేయాలని, దోమకొండ మండలంలో కూడా సర్వే వేగంగా నిర్వహించాలని అన్నారు. క్షేత్ర స్థాయిలో సర్వేయర్స్ విధులు నిర్వహించాలని అన్నారు.అనంతరం జిల్లా పరిశ్రమల శాఖ ద్వారా జిల్లా ఇండస్ట్రియల్ ప్రమోషన్ కమిటీ లో కలెక్టర్ మాట్లాడుతూ, టీ ప్రైడ్ క్రింద షెడ్యూల్ కులాల నలుగురికీ రు. 11,99,333 రూపాయలు ఏడుగురు షెడ్యూల్ తెగల వారికి రూ. 21,58,35 రూపాయలు, ఒక ఫిజికల్లి హాండిక్యాప్డ్ నకు రు. 3,31,211లు పెట్టుబడి రాయితీ మంజూరుకు ఆమోదించనైనదని తెలిపారు.ఈ ప్రజావాణిలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, ఆర్డీఓ రంగనాథ్ రావు, వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది .

# పారమిత హెరిటేజ్ పాఠశాలలో ఘనంగా జాతీయ గణితదినోత్సవ వేడుకలు



**కరీంనగర్, డిసెంబర్ 23 (జనంసాక్షి) :**

స్థానిక నగరం లోని పారమిత హెరిటేజ్ పాఠశాలలో ప్రముఖ గణిత శాస్త్ర వేత్త శ్రీనివాస రామానుజన్ జన్మదినం పురస్కరించుకొని నిర్వహించిన వేడుకలు ఘనంగా జరిగాయి. విద్యార్థులు గణితానికి సంబంధించిన వివిధ మాడళ్ళను తయారుచేసి ప్రదర్శించారు. శ్రీనివాస రామానుజన్ జీవిత చరిత్ర పై చేసిన నాటిక లు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ సందర్భంగా పారమిత పాఠశాలల చైర్మన్ డా. ఇ.ప్రసాద్ రావు మాట్లాడుతూ, విద్యార్థులు వివిధ రకాల గణిత సమస్యలను పరిష్కరించడం నిరంతరం సాధన చేయాలని, ప్రతీ విషయం పై సమగ్ర అవగాహన తెచ్చుకొని భవిష్యత్తులో గొప్ప గణిత ఆవిష్కరణలు చేసి మన దేశ గొప్పతనం నలుదిశలా ప్రసరింప చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్స్ ప్రసూన, అనూకర్ రావు, రశ్మిత, వినోద్ రావు, వి.యు.యం.ప్రసాద్, టి.యస్.వి.రమణ, హన్మంతరావు, ప్రిన్సిపాల్ గోపీకృష్ణ, సమన్వయకర్తలు రబీంద్ర పాత్రో, భవానీ, సరిత, గణిత ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# అభివృద్ధి సంక్షేమమే ఎజెండాగా పనిచేస్తున్నాం

**కరీంనగర్ బ్యూరో, డిసెంబర్ 23 (జనంసాక్షి) :**



## చింతకుంటలో పలు అభివృద్ధి పనులను ప్రారంభించిన సుడా చైర్మన్

కొత్తపల్లి మండలం చింతకుంట గ్రామంలో పలు అభివృద్ధి పనులకు సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి శంఖుస్థాపన, ప్రారంభోత్సవాలు చేశారు. పది లక్షల రూపాయల తో మహిళా సమాఖ్య భవనానికి, కాంపౌండ్ వాల్ నిర్మాణానికి శంఖు స్థాపన చేశారు. అనంతరం ఆరు లక్షల వ్యయంతో అయిదు కూడళ్ళలో ఏర్పాటు చేసిన హైమాస్ట్ లైట్లను ప్రారంభం చేశారు. ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ... స్థానిక ప్రజల కోరిక మేరకు అవసరమైన దగ్గర అభివృద్ధికి నిధులు వెచ్చిస్తున్నామని రాబోయే రోజుల్లో మరిన్ని అభివృద్ధి పనులు చేపడుతామని పేర్కొన్నారు. ప్రజా ప్రభుత్వంలో అభివృద్ధి సంక్షేమం రెండు కళ్ళలాంటివని త్వరలో రేషన్ కార్డులు ఇవ్వబోతున్నామని నరేందర్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమం లో మడుపు మోహన్, బానోతు శ్రవణ్ నాయక్, పిట్టల రవీందర్, డిఈ రాజేంద్ర ప్రసాద్, కంకణాల అనిల్ కుమార్, శంకరయ్య, లక్ష్మీనారాయణ, నిర్మల, అంజమ్మ, మాధవి తదితరులు పాల్గొన్నారు.

# అంబులెన్స్ సేవలను సద్వినియోగం చేసుకోవాలి : ఎమ్మెల్యే





**పెద్ద కొడప్గల్ డిసెంబర్ 23 (జనం సాక్షి):**

పెద్ద కొడప్గల్ మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సోమవారం నూతన అంబులెన్స్ ను జుక్కల్ శాసనసభ్యులు తోట లక్ష్మీకాంతారావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం పేదల కోసం ఏర్పాటు చేసిన అంబులెన్స్ లను వినియోగించుకోవాలని సూచించారు. తదనంతరం కాంగ్రెస్ మండల అధ్యక్షులు మహేందర్ రెడ్డి ఆస్పత్రిలో సమస్యలు తెలుపుతూ.. ఆసుపత్రిలో కాలీ పోస్టులను భర్తీ చేయాలని, నీటి వసతి కోసం బోరు వేయించాలని, పలు సమస్యలను తెలియజేశారు. దీనిపై ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి త్వరలో సమస్యలు పరిష్కరిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతారావు, డాక్టర్ ఉమాకాంత్, సిబ్బంది, కాంగ్రెస్ మండల అధ్యక్షులు మహేందర్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు నాగిరెడ్డి, మల్లప్ప పటేల్, హైమద్, మొగుల గౌడ్, సంజీవ్, సంతోష్, బస్వరాజ్ దేశాయ్, నాగనాథ్ పటేల్, రాములు, శంకర్, రషీద్, చాంద్, గోపాల్, తదితరులు ఉన్నారు.

# పివి ఆర్థిక సంస్కరణలతో పరుగులు పెడుతున్న ప్రగతి

**కరీంనగర్ బ్యూరో, డిసెంబర్ 23 (జనంసాక్షి) :**



మాజీ ప్రధాని స్వర్గీయ పి.వి.నరసింహా రావు వర్ధంతి సందర్భంగా సోమవారం రోజు కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి సుడా చైర్మన్, నగర కాంగ్రెస్ అధ్యక్షులు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, డిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే ఆరేపెల్లి మోహన్ హాజరై పీవీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం కార్యక్రమాన్ని ఉద్దేశించి నాయకులు మాట్లాడుతూ... బహుభాషా కోవిదులుగా, ఆర్థిక సంస్కరణల సృష్టికర్తగా, ఒక తెలుగు వాడిగా ముఖ్యమంత్రి నుండి ప్రధానమంత్రి స్థాయి వరకు ఎదిగిన గొప్ప వ్యక్తి పీవీ నరసింహారావు. బంగారం తాకట్టు పెట్టుకునే స్థాయికి దిగజారిపోయిన దేశాన్ని, ఆర్థిక సంస్కరణలు ప్రవేశపెట్టి ప్రగతి పథంలో నడిపించిన మేధావి ఆయన, ఒక తెలుగు వాడిగా, బహుభాషా కోవిదునిగా ఈ దేశానికి ఎంతో సేవ చేసి మన కీర్తిని ప్రపంచ పటంలో నిలిపిన అపరచానిక్యుడు. వారు ఈ కరీంనగర్ జిల్లాకు చెందిన వ్యక్తిగా కీర్తి గడించడం మనందరికీ గర్వకారణం, సూర్య చంద్రులు ఉన్నంతవరకు వారి పేరును ప్రపంచం మరవదని వారిని స్మరించుకుంటూ సోమవారం రోజు కరీంనగర్ డిసిసి కార్యాలయంలో వారి వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా జరుపుకోవడం జరిగిందని, పీవీ నరసింహారావు లక్ష్యాలను నెరవేర్చడానికి వారి వారసులుగా మేమంతా కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కర్ర సత్య ప్రసన్న రెడ్డి, వెన్న రాజమల్లయ్య, బొబ్బిలి విక్టర్, గడ్డం విలాస్ రెడ్డి, కామిడి రాం రెడ్డి, రామిడి రాజిరెడ్డి, రామిడి తిరుపతి రెడ్డి, పెద్దిగారి తిరుపతి, నూనె గోపాల్ రెడ్డి, మెతుకు కాంతయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పథకాల ద్వారా పేదలకు లబ్ధి

## 48 మందికి కళ్యాణ లక్ష్మి సాయం.

## చెక్కుల పంపిణీ చేసిన ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి.

**కరీంనగర్ బ్యూరో, డిసెంబర్ 23 (జనంసాక్షి) :**



కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాల ద్వారా అర్హులైన పేదలకు లబ్ధి చేకూర్చాలన్నదే తమ లక్ష్యమని మానకొండూర్ శాసనసభ్యులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ స్పష్టం చేశారు. సోమవారం ఇల్లంతకుంట మండల పరిషత్ కార్యాలయంలో వివిధ గ్రామాలకు చెందిన 48 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి చెక్కులను ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ, కళ్యాణ లక్ష్మి పథకం ద్వారా ఆడపిల్లల తల్లిదండ్రులకు ఆర్థికంగా ఆదుకుంటున్నామన్నారు. ఈ పథకం ద్వారా అందిస్తున్న లక్షా 116 రూపాయల సాయం వారి ఆర్థిక అవసరాలను కొంత మేరకు తీర్చగలుతున్నదని ఆయన తెలిపారు. ప్రభుత్వం అందించే సాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఇల్లంతకుంట మండల తహసీల్దార్ ఎంఏ ఫారుఖ్, మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు బి.రాఘవరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ చైతన్య-మహేందర్ రెడ్డి, మాజీ మండల పరిషత్ అధ్యక్షుడు పసుల వెంకటి, పార్టీ నాయకులు అంతగిరి వినయ్ కుమార్, ఎలగందుల ప్రతాప్, గుండ్రెడ్డి భరత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి డే రోజున కాంట్రాక్టు కార్మికుల నిరసనలు

**సమాన పనికి సమాన వేతనం చెల్లించాలి**

**యాజమాన్యం స్పందించకుంటే మరో పోరాటానికి సిద్ధం**



**రామకృష్ణాపూర్, డిసెంబర్ 23 (జనంసాక్షి):**

సింగరేణి వ్యాప్తంగా అన్ని విభాగాలలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికుల పట్ల సింగరేణి యాజమాన్యం వివక్షను వీడాలని, చేసిన అగ్రిమెంట్ అంశాలను అమలు చేయాలని, కాంట్రాక్టు కార్మికుల వేతనాలు పెంచాలని డివిజన్ కార్యదర్శి గంధం రవి డిమాండ్ చేశారు. డిసెంబర్ 23 సింగరేణి డే ఉత్సవాల సందర్భంగా నిరసన కార్యక్రమాలు చేయాలని సింగరేణి కాంట్రాక్టు కార్మిక సంఘం సిఐటియు రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా మందమర్రి ఏరియా రామకృష్ణపూర్ ఏరియాలో అన్ని విభాగాలలో కాంట్రాక్టు కార్మికులు నిరసన బ్యాడ్జిలను ధరించి విధులను నిర్వహిస్తూ, నిరసన తెలుపుతున్నానని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒకే కుటుంబం, ఒకే గమ్యం, ఒకే లక్ష్యం అనే నినాదంతో ఈరోజు సింగరేణి యాజమాన్యం సంస్థను ముందుకు నడుపుతుందన్నారు.

కానీ వాస్తవంగా సింగరేణిలో అధికారుల కుటుంబం వేరు, పర్మినెంట్ కార్మికుల కుటుంబం వేరు, కాంట్రాక్టు కార్మికుల కుటుంబం వేరు లాగా యాజమాన్యం వ్యవహరిస్తుందనీ ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంట్రాక్టు కార్మికులంటే బానిసలుగా, రెండవ తరగతి పౌరులుగా అడుగడుగునా వివక్షతని చూపిస్తుందన్నారు. కోల్ ఇండియా వేతనాలు అమలులో కార్మికులకు వారి కుటుంబ సభ్యులకు వైద్య సదుపాయం కల్పించడంలో, క్యాంటీన్ సౌకర్యం ఇప్పించడంలో, పండగ, జాతీయ సెలవులు అమలులో, వృత్తి పన్ను మినహాయింపులు, ఖాళీ క్వార్టర్లు ఇప్పించడంలో, కేటగిరి ఆధారంగా వేతనాలు ఇవ్వడంలో, మైన్స్ చట్టం, కాంట్రాక్ట్ లేబర్ చట్టం, ఇతర చట్టాల అమలు, స్వీట్స్ పంపిణీలో, వేతనాలను సకాలంలో చెల్లించడంలో, ఇలా ప్రతి విషయంలో కాంట్రాక్టు కార్మికుల పైన యాజమాన్యం వివక్షను నిర్లక్ష్యమే ప్రదర్శిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. డిసెంబర్ 23న సింగరేణి వ్యాప్తంగా సింగరేణి డే సందర్భంగా నల్ల బ్యాడ్జీలు నిరసన డిమాండ్ల బ్యాడ్జీలతో కాంట్రాక్టు కార్మికులు నిరసన తెలియజేయాలని ఇచ్చిన పిలుపుకు పెద్ద ఎత్తున కార్మిక వర్గం ఆలోచించి నిరసనలను విజయవంతం చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమాలలో పాల్గొన్న అన్ని విభాగాల కార్మిక వర్గానికి కాంట్రాక్టు కార్మిక సంఘం సిఐటియుగా విప్లవ వందనాలు తెలియజేస్తున్నామన్నారు. సింగరేణి యాజమాన్యం ఇప్పటికైనా కాంట్రాక్టు కార్మికుల విషయంలో స్పందించి, సమస్యలు పరిష్కరించే దిశగా ముందుకు రావాలని, లేని యెడల మరో మహత్తర పోరాటానికి సైతం కార్మికవర్గాన్ని సిద్ధం చేస్తామని హెచ్చరిస్తున్నాం అని తెలిపారు.

# చింతగూడెంలో నిరుపేదలకు ఇండ్ల స్థలాలివ్వాలి



కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా

**మంచిర్యాల జిల్లా (జనంసాక్షి)**

చింతగూడ గ్రామంలోని సర్వే నెంబర్ 81లోని ప్రభుత్వ భూమిని ఇండ్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇవ్వాలని, 81 సర్వే నంబర్లు గల ప్రభుత్వ భూమిని సర్వే నిర్వహించిపేద ప్రజలకు ఇండ్ల స్థలాల కోసం కేటాయించాలని డిమాండ్ చేస్తూ సిపిఐఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి ఏవోకి మెమోరండం ఇవ్వడం జరిగింది. సిపిఐఎంఎల్ న్యూ డెమోక్రసీ రాష్ట్ర సెక్రటేరియట్ సభ్యులు తూముల శ్రీనివాస్ మాట్లాడుతూ.. జన్నారం మండలం చింతగూడ గ్రామపంచాయతీ పరిధిలో ప్రభుత్వ భూమి సర్వే నెంబర్ 81లో రెవెన్యూ, ఫారెస్ట్ వాదంలో ఉన్న ప్రభుత్వ భూమిని జైంట్ సర్వే నిర్వహించి ఇండ్ల స్థలాలు ఇవ్వాలని 20 సంవత్సరాల నుండి జిల్లా అధికార యంత్రాంగానికి వినతి పత్రాలు ఇచ్చి నప్పటికి ఎలాంటి స్పందన లేదు, ఇప్పటికీ సమగ్రమైన రిపోర్ట్ ఇవ్వలేదు. అనేకమార్లు పరిశీలన చేసిన లాభం లేకపోయింది. చింతగూడ గ్రామంలో ఇప్పటికీ ఇండ్లు లేని నిరుపేద కుటుంబాలు చాలీచాలని బ్రతుకుల్లో జీవిస్తావున్నారు. ఒకవైపు కూలి దొరక క పిల్లలను చదివించుకోలేక నాన్న ఇబ్బందులు పడుతున్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం హామీల వర్షం కురిపిస్తా ఉంది. 6 గ్యారంటీలు దానితోపాటు ఏడో వ గ్యారెంటీ ఇస్తానని హామీ ఇచ్చింది. కానీ అమలు చేయడంలోవిఫలమవుతోంది. ఇప్పటికైనా ఇందిరమ్మ ఇల్లు పగడ్బందీగా అమలు చేయాలి అమలులో భాగంగా మొదటి విడతగా చింతగూడ గ్రామ పరిధిలో ఉన్న ప్రభుత్వ స్థలాన్ని కేటాయించి ఇల్లు లేని నిరుపేదలకు ఇవ్వాలి లేనియెడల సిపిఐ ఎమ్మెల్యే డెమోక్రసీ ఆధ్వర్యంలో పెద్దఎత్తున ఇల్లు లేని నిరుపేదలను ఐక్యం చేసి ఉద్యమాన్నీ ఉదృతం చేస్తామని ప్రభుత్వాన్నిహెచ్చరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఎ.లాల్ కుమార్, న్యూ డెమోక్రసీ జిల్లా శ్రీనివాస్, బ్రహ్మానందం, మంగ,జ్యోతి, మల్లన్న, దొండ ప్రభాకర్, రత్నం తిరుపతి, శ్రీకాంత్, అరుణ, సత్యం, మల్లేష్, సుమన్, రాజన్న,రామన్న పాల్గొన్నారు.

# వైకల్యం శరీరానికే, మనస్సుకు కాదు





**దివ్యాంగులు ఆత్మస్థైర్యంతో ఎదగాలి మంత్రి ధనసరి అనసూయ సీతక్క**

**ములుగు ప్రతినిధి, డిసెంబర్ 23(జనంసాక్షి)**

వైకల్యం శరీరానికే, మనస్సుకు కాదనీ, దివ్యాంగులు ఆత్మస్థైర్యంతోపైకి ఎదగాలనీ, దివ్యాంగుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందనీ రాష్ట్ర పంచాయితి రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరం లో దివ్యాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకొని దివ్యాంగుల దినోత్సవ వేడుకలకు మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు కోరిక బలరాం నాయక్, కలెక్టర్ దివాకర టిఎస్, ఐటిడిఏ పిఓ చిత్రా మిశ్రా, గ్రంథాలయ చైర్మన్ బానోత్ రవిచందర్ లతో కలిసి రాష్ట్ర పంచాయితి రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క పాల్గొన్నారు.

ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ వైకల్యం అనేది శరీరానికే కాని మనస్సుకు కాదని, దివ్యాంగులు సాదారణ వ్యక్తులకంటే ఎంతో అసాధారణ ప్రతిభావంతులు అన్నారు. వారు దృష్టి పెడితే సాధించనిది ఏదీ లేదని కొనియాడారు. దివ్యాంగులు గొప్ప త్యాగ గుణం కలవారని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం వారి అభివృద్ధికోరకు ఎన్నో కార్యక్రమాలను అమలు చేస్తుందని, వారు ఆత్మస్థైర్యం తో పైకి ఎదగాలని, వాళ్ళ కాళ్లపై వారు నిలబడేలా వారికి ఉద్యోగ అవకాశాలను కల్పించడానికి ప్రభుత్వం ఒక ఆన్లైన్ జాబ్ పోర్టల్ ను కూడా ప్రారంభించడం జరిగిందని అన్నారు. అలాగే ప్రభుత్వం ద్వారా దివ్యాంగులకు ట్రై సైకిళ్ళు, బైక్ లు, లాప్ టాప్ లు, వినికిడి యంత్రాలు వంటి వివిధ ఉపకరణాలను అందించడం జరుగుతుందని, అందులో భాగంగా అలింకో సంస్థ ద్వారా దాదాపు 63 లక్షల రూపాయల విలువచేసే సహాయ పరికరాలను కూడా మంజూరు చేయడం జరిగిందని అన్నారు. ఈ సందర్భంగా మహబూబాబాద్ పార్లమెంటరీ సభ్యులు బలరాం నాయక్ మాట్లాడుతూ దివ్యాంగులు ప్రభుత్వం ద్వారా అందించే పథకాలను మరియు సహకారాన్ని అందిపుచ్చుకొని అందరికీ స్ఫూర్తిదాయకంగా ఎదగాలని సూచించారు. జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ దివ్యాంగులలో ఆత్మ స్థైర్యం నింపేలా, వారిలో ఉన్న ప్రతిభను వెలికి తీసేందుకు జిల్లా స్థాయిలో దివ్యాంగులకు క్రీడలను నిర్వహించడం జరిగిందని అన్నారు. ఈ సందర్భంగా విజేతలకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మంత్రి సీతక్క దివ్యాంగుల క్రీడల్లో జిల్లా, రాష్ట్ర స్థాయిలో రాణించిన విజేతలను సన్మానించి వారికి బహుమతులు అందజేశారు. అదేవిధంగా దివ్యాంగుల సంక్షేమం కోసం కృషి చేస్తున్న ఆయా సంఘాల జిల్లా, రాష్ట్ర స్థాయి భాద్యులను శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమం లో జిల్లా అదనపు కలెక్టర్లు మహేందర్ జీ (రెవెన్యూ), సంపత్ రావు (స్థానిక సంస్థలు), ఆర్డీఓ వెంకటేష్, డి డ బ్లు ఓ శిరీష, దివ్యాంగుల
సంఘం జిల్లా అధ్యక్షులు పెద్దబోయిన శ్రీనివాస్, సంఘం రాష్ట్ర, జిల్లా భాద్యులు పూజారి మాణిక్యం, విహెచ్పిఎస్ జిల్లా అధ్యక్షులు చంద్రమౌళి, జిల్లా స్థాయి అధికారులు, సూపర్వైజర్లు, డీసీపీవో ఓంకార్, డీసీపీయూ సిబ్బంది, మహిళా సాధికారత కేంద్రం డిఎంసి రమాదేవి, సిబ్బంది, సిహెచ్ఎల్ కోఆర్డినేటర్ నరేష్, సిహెచ్ఎల్ సిబ్బంది, సఖి కేంద్రం సిఏ లావణ్య, సిబ్బంది, దివ్యాంగుల సంఘం ప్రతినిధులు, జిల్లాలోని దివ్యాంగులు తదితరులు పాల్గొన్నారు.

# జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో భారీగా గంజాయి పట్టివేత



**రవాణా చేస్తున్న నలుగురు అంతర్ రాష్ట్ర ముఠా సభ్యుల అరెస్ట్**

**రూ.40లక్షల విలువైన గంజాయి, కారు సీజ్**

**వివరాలు వెల్లడించిన ఎస్పీ కిరణ్ ఖరే**

**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):**

జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో సోమవారం పోలీసులు భారీగా గంజాయి పట్టుకున్నారు. రూ.40లక్షల విలువైన గంజాయి, కారు సీజ్ చేసి, రవాణా చేస్తున్న నలుగురు అంతర్ రాష్ట్ర ముఠా సభ్యులను అరెస్ట్ చేశారు. జిల్లాకేంద్రంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎస్పీ కిరణ్ ఖరే వివరాలను వెల్లడించారు. ఎస్పీ మాట్లాడుతూ గంజాయి అక్రమంగా రవాణా అవుతుందనే విశ్వాసనీయ సమాచారం మేరకు గణపురం ఎస్సై అశోక్ తన సిబ్బందితో కలిసి రవి నగర్ వద్ద వాహనాలనూ తనిఖీ చేస్తుండగా ములుగు నుంచి భూపాలపల్లి వైపు వెళ్తున్న ఎపి29 ఎసి 6115 అను నంబరు గల స్విఫ్ట్ కారును ఆపి తనిఖీ చేయగా 75 సంచుల్లో సుమారు 160 కిలోల గంజాయి కనిపించింది. వెంటనే వారిని అదుపులోకి తీసుకొని విచారణ చేయడం జరిగిందని తెలిపారు. విచారణలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ఈస్ట్ గోదావరి జిల్లా మండపేట మండలం, ద్వారపూడికి చెందిన తోట మాధవరావు(55), ఒరిస్సా రాష్ట్రంలోని చిత్రకొండకు చెందిన బీమ్ ప్రసాద్ కారి(45), సోమరుటాక్రి(50), ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం విశాఖపట్నంలోని ద్వారకా నగర్ కు చెందిన మక్కువ మోసిన్(49)లు కలిసి ఒక ముఠాగా ఏర్పడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం మండలం దారకొండకు చెందిన బాబురావు వద్ద 160 కిలోల గంజాయి తక్కువ ధరకు కొనుగోలు చేసి భూపాలపల్లి పరిసర ప్రాంతాల్లో విక్రయించేందుకు స్విఫ్ట్ కారులో గంజాయి వేసుకుని వస్తుండగా గణపురం మండలం రవినగర్ వద్ద వాహనాల తనిఖీలో పట్టుబడ్డారని, పట్టుబడిన నలుగురు నిందితులను అరెస్టు చేసి, స్విఫ్ట్ కారు,160 కిలోల గంజాయి స్వాధీన పర్చుకుని, కేసు నమోదు చేసి నిందితులను కోర్టులో హాజరు పర్చినట్లు తెలిపారు. పట్టుకున్న గంజాయి విలువ సుమారు రూ.40లక్షలు ఉంటుందని చెప్పారు. జిల్లా వ్యాప్తంగా గంజాయి అక్రమ రవాణా చేస్తున్న, సేవిస్తున్న వారి మీద పోలీసులు, పటిష్ట నిఘా పెట్టి పూర్తిస్థాయిలో గంజాయిని నియంత్రించేందుకు, జిల్లాను గంజాయి రహిత జిల్లాగా మార్చే లక్ష్యంతో జిల్లా పోలీసు యంత్రాంగం పనిచేస్తుందని ఈ సందర్భంగా ఎస్పీ అన్నారు. గంజాయి

నియంత్రణలో ప్రజలు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. గంజాయి, మత్తు పదార్థాలకు సంబంధించిన ఏ సమాచారమయినా, జిల్లా యాంటీ నార్కోటిక్ టీం ఫోన్ నెంబర్ 8712658111, లేదా డయల్ 100 కు సమాచారం అందించాలని, ఇన్ఫర్మేషన్ ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని ఆయన తెలిపారు. గంజాయి అక్రమ రవాణా నిందితులను పట్టుకోవడంలో సమర్థవంతంగా విధులు నిర్వహించిన భూపాలపల్లి డీఎస్పీ సంపత్ రావు, సిసిఎస్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్లు, చిట్యాల సీఐ మల్లేష్, సీసీస్ ఎస్ఐలు సాంబమూర్తి, రమేష్, గణపురం ఎస్సై అశోక్, సిసిఎస్ సిబ్బంది, గణపురం పోలీస్ స్టేషన్ సిబ్బందిని ఈ సందర్భంగా ఎస్పీ అభినందించారు.

# ఏసుక్రీస్తు బోధనలు సర్వమానవాళికి మార్గదర్శకం





**రాష్ట్ర అటవీ పర్యావరణ దేవదాయ శాఖ మాత్యులు కొండా సురేఖ వరంగల్ ఓ సిటీలో ముందస్తు క్రిస్మస్ వేడుకలు**

**హాజరైన మేయర్ సుధారాణి, కలెక్టర్ డాక్టర్ సత్య శారద**

**వరంగల్ బ్యూరో, డిసెంబర్ 23 (జనం సాక్షి)**

ఏసుక్రీస్తు బోధనలు సర్వమానవాళికి మార్గదర్శకమని రాష్ట్ర అటవీ పర్యావరణ దేవదాయ శాఖ మాత్యులు శ్రీమతి కొండా సురేఖ అన్నారుసోమవారం జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో వరంగల్ ఓ సీటీలోని మంత్రి క్యాంప్ కార్యాలయం ఆవరణలో నిర్వహించిన క్రిస్మస్ వేడుకలకు మంత్రి ముఖ్య అతిథిగా హాజరై నగర మేయర్ గుండు సుధారాణి, వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా,
పాస్టర్లలతో కలిసి క్రిస్మస్ వేడుకల కేక్ కట్ చేసి, నియోజకవర్గంలోని వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని పాస్టర్ లందరికీ మంత్రి తన సొంత ఖర్చుతో దుస్తులను పంపిణీ చేసి అనంతరం ఏర్పాటు చేసిన ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ ఏసు బోధనలు ఒక మతానికి సంబంధించినవి కావని యావత్తు మానవాళికి మార్గదర్శకత్వం చేసేవి అని తెలిపారు. ఏసుక్రీస్తు మనుషులను
అందరిని ప్రేమించాలి, మార్గంలో నడవాలి, సేవా భావంతో మెలగాలని అన్న క్రీస్తు బోధనలు సర్వ మానవాళికి ఆచరణీయ మన్నారు. అన్ని మతాల సారాంశం మానవ త్వమేనని ప్రపంచానికి బోధించిన శాంతి దూత యేసు అని అన్నారు. ఈ సందర్భంగా లేబర్ కాలనీ సిబిస్సి చర్చి అభివృద్ధికి ప్రభుత్వం మంజూరు చేసిన కోటి రూపాయల నిధుల జీవో ప్రతిని మంత్రి పాస్టర్లకు అందజేశారు.క్రిస్టియన్ మైనార్టీల సర్వతోముఖాభివృద్ధికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ ప్రజా ప్రభుత్వం కృషి చేస్తున్నదని మంత్రి తెలిపారు.
దేశంలో సర్వ మతాలకు రక్షణ కల్పించడమే తెలంగాణ ప్రభుత్వ ముఖ్య ఉద్దేశమని అన్నారు. ఈ క్రమంలోనే రాష్ట్రంలో తెలంగాణ ప్రజా ప్రభుత్వం ఆధ్వర్యంలో అన్ని జిల్లాల్లో క్రిస్మస్ వేడుకలు అధికారికంగా నిర్వహిస్తున్నామని చెప్పారు.గతంలో ఎన్నడు లేని విధంగా చర్చిల నిర్మాణానికి మరమ్మత్తులు ఆధురనీకరణకు, మౌలిక వసతుల ఏర్పాటుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నదని అన్నారు.
క్రైస్తవుల సంక్షేమం కోసం తన వంతు పూర్తి సహకారం ఉంటుందని ఏ ఆపద వచ్చిన అండగా ఉంటానని చెప్పారు. క్రైస్తవ సోదరులు వెల్ఫేర్ సొసైటీ ఏర్పాటు చేసుకున్నట్లయితే వారికి మెడికల్, గ్రూప్ ఇన్సూరెన్స్ కొరకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ను సూచించారు. ఈ సందర్భంగా పాస్టర్లు నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనల్లో మంత్రి కొండ సురేఖతోపాటు మేయర్ గుండు సుధారాణి, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా పాల్గొని ప్రజలకు ముందస్తుగా క్రిస్మస్ శుభాకాంక్షలు. తెలియజేశారు.నగర మేయర్ గుండు సుధారాణి మాట్లాడుతూ అన్ని మతాల సారాంశం మానవసేవయే మాధవసేవయని అన్నారు.
అనంతరం ఏర్పాటు చేసిన విందులో క్రైస్తవులకు మంత్రి స్వయంగా వడ్డించారు.
ఈ కార్యక్రమం లో కార్పొరేటర్లు గుండు చందన పూర్ణ చందర్, పల్లం పద్మ, భోగి సువర్ణ, బైరబోయిన ఉమ, సురేష్ జోషి, చింతాకుల అనిల్ కుమార్, పోశాల పద్మ, కావేటి కవిత, రవి, బాల్నే సురేష్, సోమిశెట్టి ప్రవీణ్ కుమార్, పురా?న్, జిల్లా మైనార్టీ, బీసీ సంక్షేమ అధికారులు పుష్పలత, రమేష్ తహసిల్దార్లు ఇక్బాల్, నాగేశ్వరరావు,వివిధ క్రీస్తవ సంఘాల పాస్టర్లు జగ్జీవన్ బాబ్జి, పి ఆర్ సల్మాన్, దీన్ దయాల్, ప్రేమ అరుణ్, ఫాస్టర్లు, క్రైస్తవ సోదర సోదరిమణులు తదితరులు పాల్గొన్నారు.

# పండుగలు ప్రజల్లో సమైక్యతను పెంపొందిస్తాయి

## ఎమ్మెల్యే డాక్టర్ హరీష్ బాబు

**కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా బ్యూరో డిసెంబర్ 23 ( జనం సాక్షి)**



పండగలు ,ఉత్సవాలు ప్రజల మధ్య ప్రేమానురాగాలు, ఐక్యతను పెంపొందిస్తాయని సిర్పూర్ ఎమ్మెల్యే డాక్టర్ పాల్వాయి హరీష్ బాబు అన్నారు.. సోమవారం కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కాగజ్ నగర్ పట్టణంలోని ఫాతిమా కాన్వెంట్ ఉన్నత పాఠశాలలో జరిగిన ప్రీ క్రిస్టమస్ వేడుకల్లో ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విద్యార్థులతో, పాఠశాల సిబ్బంది, అధ్యాపకులతో, క్రిస్టియన్ ప్రజలతో కలిసి పండగ ఉత్సవాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలకు ఏసుక్రీస్తు సూచించిన దిశ మార్గంలో నడుచుకుంటే మంచి ప్రవర్తన అలవాటుతో పాటు, అభివృద్ధి సాధ్యపడుతుందని పేర్కొన్నారు. క్రిస్టియన్ల సమస్యల పరిష్కారానికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు. అవసరమైతే వారి సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఫాతిమా చర్చ్, సి ఎస్ సి సెర్చ్, తదితర చర్చల పాదరులు తదితరులు పాల్గొన్నారు.

జనంసాక్షి www.janamsakshi.org
మంగళవారం 24 డిసెంబర్ 2024

# పీవీ తెలంగాణలో పుట్టడం మన అదృష్టం

- భారత్ ను ప్రపంచంతో పోటీపడేలా తీర్చిదిద్దారు
- పివి వర్ధంతి సందర్భంగా నివాళులు అర్పించిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు



**హైదరాబాద్, డిసెంబర్ 23 (జనంసాక్షి) :** పీవీ నరసింహారావుతెలంగాణలో పుట్టడం మనందరి అదృష్టమని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. ఆయన 20 వర్ధంతి సందర్భంగా పివి ఘాట్లో వాళ్ళు అర్పించిన అనంతరం మీడియాతో మాట్లాడారు. పివి వర్ధంతి సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ, రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో కార్యక్రమాలు చేపట్టినట్టు తెలిపారు. ముఖ్యమంత్రిగా పీవీ తెచ్చిన భూసంస్కరణలు భారతదేశ చరిత్రలోనే గొప్ప మలుపుకు పునాది వేశాయి అన్నారు. దేశంలో మొట్టమొదటి మానవ వనరుల శాఖ మంత్రిగా ప్రణాళికబద్ధంగా తెచ్చిన ఆశ్రమ పాఠశాలలు మార్గదర్శకంగా నిలిచాయి అన్నారు. చిన్న భిన్నమైన దేశ ఆర్థిక వ్యవస్థను ప్రధానిగా వ్యవస్థను గాడిలో పెట్టేందుకు లిబర్లైజేషన్, గ్లోబలైజేషన్ విధానాలతో భారతదేశం ప్రపంచంతో పోటీపడేలా బాటలు వేశారని తెలిపారు. పివి పరిపాలన దక్షుడే కాదు గొప్ప సాహితీవేత్త, సంఘసంస్కర్త అని అన్నారు. కాంగ్రెస్ వర్కింగ్ కమిటీలో అనేక నిర్ణయాలు, విధానాలు ఆయన హయాంలో జరిగాయన్నారు. కాంగ్రెస్ పార్టీ అఖిలభారత అధ్యక్షుడిగా గొప్ప సేవలు అందించారని తెలిపారు. ఆయన బాటలో నడవడం మనం పివికి అర్పించే ఘన నివాళి అన్నారు.

# అటవీ అధికారుల సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శిగా మొజం అలీఖాన్

**న్యూఢిల్లీ (జనంసాక్షి) :** అఖిల భారత అటవీ అధికారుల సమాఖ్య జాతీయ సమావేశం ఆదివారం రాత్రి దేశ రాజధాని ఢిల్లీలో జరిగింది. న్యూఢిల్లీ విజ్ఞాన్ భవన్ లో జరిగిన ఈ సమావేశంలో అఖిల భారత ప్రధాన కార్యదర్శిగా తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ రేంజ్ అధికారి ఎం.డీ. మోజామ్ అలీ ఖాన్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. తెలంగాణ రాష్ట్రానికి చెందిన పవన్ కుమార్ ( ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ గజ్వేల్) దక్షిణాది రాష్ట్రాల అధ్యక్షులుగా ఎన్నికయ్యారు. ఆజం హుస్సేన్ (మెదక్ ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్) ఆలిండియా జాయింట్ సెక్రటరీగా, జాకీర్ ( డిప్యూటీ రేంజి ఆఫీసర్ మహబూబ్ నగర్) ఆలిండియా ఎగ్జిక్యూటివ్ మెంబర్ గా ఎన్నికయ్యారు.



# భూభారతి చట్టంపై రైతులతో ముఖాముఖి

- జాతీయ రైతు దినోత్సవం సందర్భంగా సదస్సు
- నల్గొండ జిల్లా కంబాలపల్లి గ్రామంలో నిర్వహించిన రైతు సేవా ఫౌండేషన్




**నల్గొండ, డిసెంబర్ 23 (జనంసాక్షి) :** నల్గొండ జిల్లా దేవరకొండ రెవెన్యూ డివిజన్ చందంపేట మండలంలోని కంబాలపల్లిలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తీసుకువస్తున్న భూభారతి హక్కుల రికార్డుల చట్టం – 2024పై రైతు సేవా ఫౌండేషన్ ముఖాముఖి కార్యక్రమాన్ని నిర్వహించింది. రైతు సేవా ఫౌండేషన్ బాధ్యులు భూమి సునీల్, వి.లచ్చిరెడ్డి సారథ్యంలో కంబాలపల్లిలో నిర్వహించిన సదస్సుకు స్థానిక ఆర్డీఓ రమణారెడ్డి అధ్యక్షత వహించారు. శాసనసభ్యులు బాలూనాయక్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. మండల తహశీల్దార్, రెవెన్యూ సిబ్బంది, స్థానిక ప్రజా ప్రతినిధులు, గ్రామానికి చెందిన రైతులు ఈ సదస్సులో పాల్గొన్నారు. ఈ సదస్సులో రైతు సేవా ఫౌండేషన్ చైర్మన్, తెలంగాణ వ్యవసాయం, రైతు సంక్షేమ కమిషన్ సభ్యులు భూమి సునీల్ మాట్లాడుతూ కొత్త చట్టం ఆవశ్యకతను, చట్టంలో ఉన్న కీలక అంశాలను, ప్రస్తుతం రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యలను ఈ చట్టం ఎలా పరిష్కరించబోతోందో వివరించారు. ఇక నుంచి భూసమస్యల పరిష్కారం గ్రామ లేదా మండల స్థాయిలో జరుగుతుందని, భూతగాదాల పరిష్కారానికి కోర్టు మెట్లు ఎక్కాల్సిన అవసరం లేదని, రైతాంగం ఎదుర్కొంటున్న అన్ని రకాల సమస్యలకు ఈ చట్టం పరిష్కారం చూపుతుందని తెలిపారు. చట్టం అమలులోకి రాగానే రైతుల సమస్యల పరిష్కారానికి గ్రామానికి ఒక రెవెన్యూ అధికారి రాబోతున్నారని, ఇకపై ఏ సమస్య ఉన్నా రైతులు వారి గ్రామంలో ఉన్న అధికారి ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని, సమస్య పరిష్కారం ఏ స్థాయిలో ఉందో కూడా ఎప్పటికప్పుడు సమాచారం పొందవచ్చని తెలిపారు. దాదాపు 11 వేల మంది గ్రామ భూపరిపాలన అధికారులు రానున్నారని చెప్పారు.

రైతు సేవా ఫౌండేషన్ అధ్యక్షులు, తెలంగాణ ఉద్యోగుల జేఏసీ చైర్మన్ వి.లచ్చిరెడ్డి మాట్లాడుతూ రైతులకు అన్ని విధాలుగా అండగా ఉండాలని రైతు సేవా ఫౌండేషన్ ఏర్పాటు చేసినట్టు తెలిపారు. మార్కెట్ సమస్యలు కావొచ్చు, ఆధునిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవడం కావచ్చు, రైతులను ఆర్థికంగా పరిపుష్టం చేయడం కావచ్చు.. ఇలా అన్ని అంశాలపై రైతు సేవా ఫౌండేషన్ రైతన్నకు అండగా నిలుస్తుందని చెప్పారు.

ముఖ్య అతిథిగా పాల్గొన్న దేవరకొండ ఎమ్మెల్యే బాలూనాయక్ మాట్లాడుతూ ఈ గ్రామంలో రైతులు ఎదుర్కొంటున్న భూసమస్యలను వివరించారు. వాస్తవంగా సాగులో ఉన్న వందల మంది రైతులకు కొత్త పాస్ పుస్తకాలు రాలేదని, ఈ గ్రామంలో ఉన్న వాస్తవ విస్తీర్ణం కంటే వందల ఎకరాల ఎక్కువ భూమికి పాస్ పుస్తకాలు జారీ అయ్యాయని చెప్పారు. దీని వల్ల నిజమైన సాగుదారుడు రైతుబంధు, రైతుబీమా లాంటి లబ్ధి పొందలేకపోతున్నారని పేర్కొన్నారు. అటవీ భూములకు హక్కు పత్రాలు వచ్చినా ఆ భూములను సాగు చేసుకోవడంలో అటవీ శాఖ నుంచి రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్టు చెప్పారు. పట్టా భూములు నిషేధిత జాబితాలో చేరడం వల్ల అత్యవసర కుటుంబ పరిస్థితులకు అమ్ముకోలేని పరిస్థితులు తలెత్తాయని చెప్పారు. గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి సారథ్యంలో తీసుకొచ్చిన కొత్త భూభారతి చట్టం భూసమస్యలకు సత్వర పరిష్కారం చూపుతుందని చెప్పారు. రైతు సేవా ఫౌండేషన్ చేస్తున్న కృషిని అభినందించారు. కంబాలపల్లి గ్రామంలో భూసమస్యల పరిష్కారానికి రైతు సేవా ఫౌండేషన్ సాయం అందించాలని కోరారు.

సమావేశానికి అధ్యక్షత వహించిన ఆర్డీవో రమణారెడ్డి మాట్లాడుతూ... భూమి సాగులో ఉండి కూడా పట్టాలు లేని రైతులు ఈ ప్రాంతంలో చాలామంది ఉన్నారని, ఈ సమస్యలపై అధ్యయనం చేస్తున్నామని, కొత్త చట్టం అమలులోకి వచ్చాక సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని పేర్కొన్నారు.

# రైతులకు రుణమాఫీ అయినట్లు నిరూపిస్తే..

# ముక్కు నేలకు రాస్తా..

- రాష్ట్రంలో శాంతి భద్రతలు క్షీణించాయి
- ధాన్యం కొనడంలో ప్రభుత్వం విఫలం
- కాంగ్రెస్ ఏడాది పాలనలో 500 మంది రైతుల ఆత్మహత్యలు
- కాంగ్రెస్ నాయకులను గ్రామగ్రామాన నిలదీయండి
- సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు



**మెదక్ జిల్లా బ్యూరో, డిసెంబర్ 23 (జనం సాక్షి) :** రైతులకు రుణమాఫీ అయినట్లు నిరూపిస్తే ముక్కు నేలకు రాస్తా... అబద్దాలకు కూడా హద్దులు ఉంటాయి... మెదక్ జిల్లాలో నీ ఇష్టం వచ్చిన ఊరు ఎంచుకో... బందోబస్తు లేకుండా వెళ్దాం... ఒకవేళ రైతులతో చెప్పించకుంటే అక్కడే సీఎం ముక్కు నేలకు రాసి తప్పు ఒప్పుకోవాలని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు సవాల్ విసిరారు. మెదక్ పట్టణంలోని టిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో సోమవారం ఆయన మాజీ ఎమ్మెల్యే, టిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు పద్మా దేవేందర్ రెడ్డి, ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే శశిధర్ రెడ్డి, బి ఆర్ఎస్ పార్టీ నాయకులు కంటారెడ్డి తిరుపతిరెడ్డి, ఎర్రోళ్ల శ్రీనివాస్ తో కలిసి మీడియాతో మాట్లాడారు. రేవంత్ రెడ్డి కాంగ్రెస్ సర్కార్ ఆనేకే బాద్ బతుకమ్మ కా తోఫా బంద్ హోగయా, రంజాన్ కా తోఫా బంద్ హోగయా, క్రిస్మస్ కాబీ తోఫా బంద్ హోగయా అన్నారు. మెతుకు సీమ గడ్డపై ఎన్నికల ప్రచారంలో రేవంత్ రెడ్డి దుర్గామాత, చర్చిలపై ఒట్టేసి ఆగస్టు 15 వరకు రూ. 2లక్షల రుణమాఫీ చేస్తామని హామీ ఇచ్చారని, డిసెంబర్ వచ్చినా ఇంకా రైతులకు రుణ మాఫీ కాలేదని విమర్శించారు. కానీ సీఎం రేవంత్ అసెంబ్లీలో రుణమాఫీ పూర్తి చేసినట్టు పచ్చి అబద్ధాలు చెప్పారని మండిపడ్డారు. రాష్ట్రంలో ఇవాళ ఎవరికీ శాంతి లేదు, భద్రత లేదని, ఏడాది పాలనలో రాష్ట్రంలో 41 శాతం క్రైమ్ రేటు పెరగడమే ఇందుకు నిదర్శన మన్నారు. 'సర్వశిక్ష అభియాన్ వాళ్లు రోడ్డు మీద ధర్నా చేస్తున్నరు. మీకు మాటిచ్చిన, యాడాదికో, ఆర్నెళ్లకో, మూడు నెల్లకో చేస్తా అని చెప్పి వారిని ఓదార్చడం లేదు. అడిగిన వాళ్లను అదరగొట్టుడు, ప్రశ్నించిన వాళ్లమీద పగబట్టుడు.. ఇదీ ఈ రాష్ట్రంలో ఇవాళ జరుగుతున్నది. అసెంబ్లీలో అడిగిన దానికి సమాధానం లేదు. రేవంత్ అడ్డగోలుగా అదరగొట్టే మాటలు మాట్లాడుతడు. మాకు మైక్ ఇవ్వండి అని అడిగితే, మైక్ ఇవ్వద్దని స్పీకర్ కు చెబుతడు. అసెంబ్లీలో కూడా రేవంత్ రెడ్డి హద్దులు దాటి ప్రవర్తించిండు, అబద్ధాలు మాట్లాడిండు. ఏదిపడితే అది అడ్డగోలుగా నోటికొచ్చినట్లు అబద్ధాలు చెప్పి సభను అపవిత్రంగా మార్చిండు. మీ ప్రభుత్వం పాలసీలు ఏవి అని అడిగితే, పోలీసు వాళ్లను ఇంటికి పంపుతారు. చివరికి ఎందాక వచ్చిందటే.. పోలీసులు తమ పని తాము చేయలేక రాష్ట్రంలో క్రైమ్ రేట్ పెరిగింది, రికవరీ రేటు తగ్గింది. ఎంతసేపూ ప్రతిపక్షాల మీద, వారిని అణచివేయడం మీద, అక్రమ కేసులు పెట్టడం మీద, మా మీద నిఘా పెట్టడం మీద నీ పాలన నడుస్తున్నది. ఏం జరిగింది నీ పాలనలో అంటే.. నిన్న హైదరాబాద్ పోలీస్ కమిషనర్ ఏడాది శాంతిభద్రతల మీద రిపోర్టు ఇచ్చిండు. కేసీఆర్ పాలనకంటే, రేవంత్ పాలనలో ఏడాదిలో 41శాతం క్రైమ్ రేటు పెరిగిందని, నువ్వు మంచిగ పనిచేసినవా, లేదా అనడానికి ఈ ఒక్క ఉదాహరణ చాలదా?' అని ప్రశ్నించారు. 'ఏడాది కాలంలో 1 లక్షా 27 వేల కోట్ల అప్పులు చేసిండు రేవంత్ రెడ్డి, బడా కాంట్రాక్టర్ల దగ్గర పర్సంటేజీలు తీసుకొని బిల్లులిచ్చిండు. బీఆర్ఎస్ పదేండ్లలో 4 లక్షల 17 వేల కోట్లు చేస్తే, నువ్వు ఒక్క ఏడాదిలోనే 1 లక్షా 27 వేల కోట్ల అప్పు చేసినవు... ఒక్క గ్యారెంటీని అమలు చేయలేదు. రైతుబంద్ బందు చేసినవు, కేసీఆర్ కిట్ బంద్ చేసినవు, న్యూట్రిషన్ కిట్ బంద్ చేసినవు, బతుకమ్మ చీరెలు బంద్ చేసినవు. చెరువులల్లో చేప పిల్లలేసుడు బంద్ చేసినవు. దళితబంధు, బీసీ బంద్ బందు పెట్టినవు. పిల్లలకు ఫీజు రీయింబర్సుమెంట్ బందు పెట్టినవు. రైతు భరోసా ఎంత ఇస్తవో, ఎన్ని ఎకరాలకు ఇస్తవో, ఎప్పుడిస్తవో ఏమీ చెప్పలేదు.మొన్న వానాకాలం రైతుబంధుకు ఎగనామం పెట్టిండు, యాసంగిలో కూడా ఎగనామం పెట్టినట్లే కనబడ్డది చర్చలో, రైతుబంధు ఎప్పుడిస్తవో ఇప్పటికైనా చెప్పాలె. చెప్పిన మాట ప్రకారంగా రైతులందరికీ ఎకరాకు వానాకాలం రూ. 7500 యాసంగి 7500 కలిపి 15 వేల చొప్పున ఇవ్వాలి' అని డిమాండ్ చేశారు.

# ఆముదం కాయలు తిని విద్యార్థులకు అస్వస్థత

- హుటాహుటిన జిల్లాఆసుపత్రికి తరలింపు
- పోలంపల్లి ప్రభుత్వ పాఠశాలలో ఘటన



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):** ఆముదం కాయలు తిని విద్యార్థులు అస్వస్థతకు గురైన సంఘటన సోమవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో చోటుచేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాముత్తారం మండలం పోలంపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు చెందిన ఎనిమిది మంది విద్యార్థులు పాఠశాల ఫెన్సింగ్ పరిధిలో ఉన్న అడవి ఆముదం కాయలు తిన్నారు. కొద్దిసేపటి తరువాత ఒక్కసారిగా వాంతులు, విరోచనాలు కావడంతో స్థానికులు గమనించి జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని వంద పడకల ఆసుపత్రికి తరలించారు. విద్యార్థుల పరిస్థితి గమనించిన వైద్యులు పరీక్షలు నిర్వహించి తగు చికిత్స అందిస్తున్నారు. ప్రస్తుతం విద్యార్థుల ఆరోగ్య పరిస్థితి నిలకడగానే ఉందని, 24 గంటలు పర్యవేక్షణ అనంతరం పరిస్థితి బట్టి చికిత్స అందిస్తామని స్థానిక వైద్యులు తెలిపారు. విద్యార్థులు ఆసుపత్రిలో చేరిన విషయం తెలుసుకున్న స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి వెంటనే హాస్పిటల్ కి వెళ్లి విద్యార్థుల పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. పిల్లలకు మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు సూచించారు. ఇదిలా ఉండగా పాఠశాల ఆవరణలో ఇలాంటి విషపూరితమైన మొక్కలను ఎందుకు తొలగించడం లేదని విద్యార్థుల తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. పిల్లలకు ఏమైనా జరిగితే పరిస్థితి ఏంటని ప్రశ్నిస్తున్నారు.

# రాష్ట్రాన్ని ప్రపంచ బ్యాంకుకు తాకట్టు!

- కమ్యునిస్టులు ఎందుకు మౌనంగా ఉంటున్నారు?
- కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లడానికి కార్యాచరణ
- మీడియాతో చిట్ చాట్ లో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత



**హైదరాబాద్, డిసెంబర్ 23 (జనంసాక్షి) :** సీఎం రేవంత్ రెడ్డి తెలంగాణను ప్రపంచ బ్యాంకుకు తాకట్టుపెడుతున్నారని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రపంచ బ్యాంకుకు తాకట్టుపెడుతున్నా కమ్యునిస్టులు ఎందుకు మౌనంగా ఉంటున్నారని ప్రశ్నించారు. సోమవారం నాడు ఎమ్మెల్సీ కవిత తెలంగాణ భవన్ లో మీడియాతో చిట్ చాట్ చేశారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్, బీజేపీ పార్టీలు కలిసే పనిచేస్తున్నాయని, ప్రస్తుతం రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వమే ఉన్నప్పటికీ దాన్ని బీజేపీ పార్టీ నడిపిస్తున్నదని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఆరోపించారు. తమ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పై కేసు నమోదు చేయడంతో బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు ఒక్కటేనని మరోసారి రుజువయ్యిందని స్పష్టం చేశారు. ఢిల్లీలో సీఎం రేవంత్ రెడ్డి బీజేపీ పెద్దలను కలిసిన తర్వాతే కేటీఆర్ పై ఏసీబీ కేసు నమోదు చేసిందని తెలిపారు. 'తొలుత సీఎం రేవంత్ రెడ్డి ఢిల్లీలో బీజేపీ పెద్దలను కలిశారు. ఆ తర్వాత గవర్నర్ కేసు నమోదుకు అనుమతి ఇచ్చారు. తదనంతరం ఏసీబీ కేసు నమోదు చేసిన మరునాడే ఈడీ కేసు నమోదు చేసింది. దీన్ని బట్టి చూస్తే ఆ రెండు పార్టీలు కలిసే పనిచేస్తున్నట్లు స్పష్టమవుతోంది" అని అన్నారు. కక్షసాధింపులో భాగంగానే కేటీఆర్ పై ఏసీబీ, ఈడీ కేసు నమోదు చేశాయని, ప్రజల పక్షాన పోరాటం చేస్తున్నందునే కేటీఆర్ ను టార్గెట్ చేశారని చెప్పారు. రాష్ట్రంలో ప్రతీకార పాలన సాగుతోందని ధ్వజమెత్తారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రతీకార పాలనకు తెరలేపారని, ప్రతిపక్షాలపై అటాక్ చేయటమే పనిగా సీఎం లక్ష్యంగా పెట్టుకున్నారని విమర్శించారు. ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు కార్యాచరణ రూపొందిస్తామని ప్రకటించారు. భూభారతితో భూభద్రత ఉండదని ఎమ్మెల్సీ కవిత స్పష్టం చేశారు. ధరణిపై విషప్రచారం చేశారని, ప్రజలు తిరిగి ధరణి వ్యవస్థనే కావాలని ఉద్యమించే పరిస్థితి వస్తుందని తెలిపారు.

# యాసంగికి సాగునీళ్లు లేవనడం చేతగానితనమే..

- నదీ జలాలను ఒడిసి పట్టడంలో వైఫల్యం
- పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు పట్ల వివక్ష
- మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ధ్వజం



**వనపర్తిడి,సెంబర్23 (జనంసాక్షి) :** ప్రాజెక్టుల కింది ఆయకట్టు భూముల యాసంగి పంటలకు సాగునీరు ఇవ్వలేకపోవడం పాలకుల చేతగాని తనమేనని మాజీ వ్యవసాయ శాఖా మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ప్రభుత్వంపై ధ్వజమెత్తారు. సోమవారం వనపర్తి జిల్లా కేంద్రంలోని తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నిరంజన్ రెడ్డి మాట్లాడారు. వర్షాకాలంలో పోటెత్తిన నదీ జలాలలను ఒడిసిపట్టలేక నీటిని సముద్రం పాల్జేశారని, జూరాలలో నీరు లేనందుకే రబీ పంటకు నీరివ్వలేమని చేతులెత్తేసిన అసమర్థ పాలకులని ఎద్దేవా చేశారు. పాలమూరు-రంగారెడ్డి పూర్తి చేయలేని రేవంత్ రెడ్డి పొడుగు పొడుగు మాటలు మాట్లాడడం అవివేకం అన్నారు జిల్లా మంత్రిగా ఉన్న జూపల్లి కృష్ణారావు ఉత్తర ప్రగల్భాలు మాట్లాడడమే తప్పా జూరాల నీటిని కేఎల్ఐ ప్రాజెక్టుకు విడుదల చేయకుండా కొడంగల్ కు తరలిస్తుంటే గుడ్లప్పగించి చూస్తున్నాడని దుయ్యబట్టారు.పదవుల కోసం పార్టీ మారిన జూపల్లి బీఆర్ఎస్ హయాంలో జరిగిన అభివృద్ధిని కాదనడం ఆయన స్వార్థ చింతనకు నిదర్శనం అన్నారు. ఉమ్మడి పాలమూరు జిల్లాలో సాగునీటి ప్రాజెక్టులు పూర్తి చేసి లక్షల ఎకరాలకు సాగునీరు ఇచ్చిన ఘనత కె.సి.ఆర్ దని అన్నారు. 90శాతం పాలమూరు రంగారెడ్డి పూర్తి చేసినప్పటికీ, 10శాతం పూర్తి చేయలేని అసమర్థత ప్రభుత్వం రేవంత్ రెడ్డిదని దుయ్యబట్టారు. సాగునీరు ,రైతు రుణమాఫీ ,రైతు భరోసా కోసం రైతులు పడుతున్న కష్టాలు కళ్ళకు కట్టినట్లు మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి వివరించారు. యాసంగి సీజన్ లో ఉమ్మడి పాలమూర్ ప్రాజెక్టుల ద్వారా సాగు నీరు ఎలా ఇవ్వాలన్న బాధ్యత తీసుకుని నీళ్లు ఎన్ని ఉన్నాయి, ఎంత స్టోరేజ్ ఉందనే వివరాలను నీటి పారుదల శాఖ మంత్రి రైతులకు ముందే తెలపాలని హితవు పలికారు. ఇరిగేషన్ బోర్డ్ సమావేశం పెట్టకుండా జూరాల లో నీళ్లు లేవు కాబట్టి యాసంగికి నీళ్ళు ఇవ్వలేమని, రామన్ పాడు వరకు మాత్రమే నీళ్లు ఇస్తామనీ జూరాల లో నీళ్లు లేవు కాబట్టి యాసంగికి నీళ్ళు ఇవ్వలేమని, రామన్ పాడు వరకు మాత్రమే నీళ్లు ఇస్తామనీ ఒక డిప్యూటీ ఈఈ తో చెప్పించడం బాధ్యతారాహిత్యం అన్నారు. ప్రజలకు మంచి ఆలోచన చేయాలన్న ఆలోచన జూపల్లికి లేదని అన్నారు. ఉత్తమ్ కుమార్ ఉత్తిత్తి మాటలని గతంలో జూపల్లియే చెప్పాడని, 1984 నుండి 2004 వరకు కల్వకుర్తి పథకం మీద కేవలం రూ.12 కోట్లు ఖర్చు పెట్టారని బిఆర్ ఎస్ లో ఉన్నప్పుడు 100 సార్లు మాట్లాడారని తెలిపారు. ఈ సమావేశములో బీఆర్ఎస్ నాయకులు వివిధ శ్రేణుల బి.లక్ష్మయ్య, వాకిటి శ్రీధర్, కురుమూర్తి యాదవ్, కృష్ణా నాయక్, ఎద్దుల కరుణశ్రీ,వనం రాములు, తదితరులు పాల్గొన్నారు.

# మూడు పెళ్లిళ్లు...రూ.1.25 కోట్ల మేర లూటీ

- మహిళ అరెస్టు

**జైపూర్, డిసెంబర్ 23 (జనంసాక్షి) :** ఒక మహిళ పలువురిని పెళ్లాడింది. ఆ తర్వాత వారి నుంచి విడిపోయి డబ్బులు డిమాండ్ చేసింది. ఇలా ఇప్పటి వరకు ముగ్గురిని వివాహం చేసుకున్నది. వారి నుంచి రూ.1.25 కోట్ల మేర లూటీ చేసింది. మూడో భర్త ఫిర్యాదుతో పోలీసులు దర్యాప్తు చేశారు. 'లూటీ వధువు'గా పేర్కొన్న ఆ మహిళను అరెస్ట్ చేశారు. ఉత్తరాఖండ్‌కు చెందిన నిక్కి అలియాస్ సీమ 2013లో ఆగ్రాకు చెందిన వ్యాపారవేత్తను తొలిసారి పెళ్లాడింది. కొంత కాలం తర్వాత ఆ వ్యక్తి కుటుంబంపై కేసు పెట్టింది. కేసు రాజీలో భాగంగా రూ.75 లక్షలు అందుకున్నది. కాగా, 2017లో గురుగ్రామ్‌కు చెందిన సాఫ్ట్‌వేర్ ఇంజనీర్‌ను సీమా వివాహం చేసుకున్నది. అతడి నుంచి విడిపోయిన ఆమె సెటిల్‌మెంట్‌గా రూ.10 లక్షలు తీసుకున్నది. ఆ తర్వాత 2023లో జైపూర్ కు చెందిన వ్యాపారవేత్తతో సీమా పెళ్లి జరిగింది. అయితే ఆ వెంటనే రూ.36 లక్షల విలువైన బంగారు నగలు, నగదుతో అతడి ఇంటి నుంచి పారిపోయింది.

# అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయండి

- రాష్ట్ర అటవీ పర్యావరణ దేవదాయ శాఖ మంత్రి కొండ సురేఖ

**వరంగల్ బ్యూరో, డిసెంబర్ 23 (జనం సాక్షి) :** అభివృద్ధి పనులలో వేగం పెంచి నిర్దేశిత గడువులోగా పూర్తిచేయాలని రాష్ట్ర అటవీ పర్యావరణ దేవదాయ శాఖ మాత్యులు శ్రీమతి కొండ సురేఖ అధికారులను ఆదేశించారు.సోమవారం హనుమకొండ లోని ఆర్ అండ్ బి అతిథి గృహంలో వరంగల్ తూర్పు నియోజకవర్గ పరిధిలోజిడబ్ల్యూఎంసి, కుడా, ఇరిగేషన్, రెవెన్యూ శాఖల ద్వారా చేపట్టిన, కొనసాగుతున్న, చేపట్టబోయే పనులు, ముఖ్యమంత్రి జిల్లా పర్యటన సందర్భంగా ఇచ్చిన హామీల అభివృద్ధి పనుల పురోగతిని వరంగల్, హనుమకొండ జిల్లా కలెక్టర్లు డాక్టర్ సత్య శారద, పి. ప్రావీణ్య, బల్దియా కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడేలతో కలిసి సంబంధిత అధికారులతో మంత్రి సమీక్షించి సమర్థవంతంగా నిర్వహించుటకు దిశా నిర్దేశం చేశారు. ఈ సమావేశంలో డి ఎఫ్ ఓలు అనూజ్ అగర్వాల్ లావణ్య, బల్దియా ఎస్ ఈ ప్రవీణ్ చంద్ర, కుడా పిఓ అజిత్ రెడ్డి, ఈ ఈలు శ్రీనివాస్, భీమ్రావు, దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ సునీత, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు



Printed, Published and Owned by M.M.RAHMAN Printed at M/s. Manair Enterprises, Plot No. 16E/4, IDA, Kattedan, Ranga Reddy Dist, Telangana - 500077, Published at #119&120, 1st Floor, Down Town Mall, Lakdikapul, Hyderabad, Telangana-500004. Editor : M.M.RAHMAN RNINo. APTEL/2013/50370